ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం
వార్త
ఆదివారం 01, మార్చి 2026 | 16 పేజీలు



# ఆక్రమణదారుల్లో.. పేదలు ఎందరు?

యుద్ధ ప్రాతిపదికన సర్వే నిర్వహిస్తున్న అధికార యంత్రాంగం.....!

ఆర్థిక సామాజిక స్థితిగతులను వెలికితీస్తున్న అధికారులు..!

కోట్ల విలువైన భూములను కాపాడితే ప్రభుత్వంపై నిందలా....?

ఖమ్మానికి బారులు తీస్తున్న పలు పార్టీల నాయకులు, ప్రజాసంఘాల ప్రతినిధులు...

ఖమ్మం అర్బన్ మండలంలోని, వెలుగుమట్ల రెవెన్యూ పరిధిలోగల 147, 148, 149 సర్వే నెంబర్లలో భూములు ఆక్రమించుకొని ఇండ్లు నిర్మించుకున్న బాధితుల్లో అసలు పేదలు ఎంతమంది? ఇల్లు నిర్మించుకున్న వారందరూ నిరు పేదలేనా? అనే విషయం కొద్ది రోజుల్లో తేటతెల్లమవుతుంది. ఇదే విషయం జిల్లాలో తీవ్ర చర్చ ని అంశంగా మారింది. అధికార యంత్రాంగం చేపట్టిన సర్వే ఆధారంగా ఆక్రమణదారులంతా పేద ప్రజలు కారనే విషయం సూత్రప్రాయంగా తెలుస్తున్నప్పటికీ ఏది నిజం అనేది అధికార యంత్రాంగం రెండు మూడు రోజుల్లో ప్రకటించే అవకాశం ఉన్నది. ఇప్పటికే ఆయా వ్యక్తులకు సంబంధించిన వివరాలను, వారి ఆర్థిక స్థితిగతులను అధికారులు బాధితుల సొంత గ్రామాలకు వెళ్లి పరిశీలిస్తున్నారు. వారికి ఉన్న ఆస్తులు వివరాలను సేకరిస్తున్నారు. నిజంగా ఇల్లు ఉందా? లేదా? అనే విషయం కూడా స్పష్టమైన సమాచారాన్ని తీసుకుంటున్నారు.


ప్రభాతవార్త ప్రతినిధి,ఖమ్మం :



ప్రతిపక్ష పార్టీల నాయకులు ఆరోపిస్తున్న ఆరోపణల్లో నిజం ఎంత అనేది కొద్ది రోజుల్లోనే స్పష్టం అవుతుంది. అదేవిధంగా వందల కోట్ల రూపాయల విలువ చేసే భూములను ప్రభుత్వం ఆక్రమణదారుల నుండి కాపాడితే అది నేరం ఎలా అవుతుందని, అది కూడా ప్రజల ఆస్తి కాదా అనే చర్చ ప్రస్తుతం జిల్లాలో విస్తృతంగా జరుగుతుంది. ప్రభుత్వ భూములను కాపాడుతున్న మంత్రులపై నిందలు వేయడం సరైనది కాదని వారి ఆస్తులను పెంచుకోవడం కోసమే ఆక్రమణలు తొలగించారని ప్రతిపక్ష పార్టీల నాయకులు చేస్తున్న ప్రచారంలో వాస్తవం లేదని జిల్లా ప్రజలు భావిస్తున్నారు. ఒకవేళ అదే నిజమైతే గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో కూడా ఈ ఆక్రమణల తొలగింపుకు ప్రయత్నాలు జరిగాయి కదా మరి అప్పుడు కూడా ఆ ప్రభుత్వంలోని పెద్దల ఆస్తుల కోసమే చేశారా అనేది కూడా ప్రస్తుతం జరుగుతున్న చర్చ.

మద్దతు ఇలా.......

2వ పేజీలో...



# వెలుగుమట్లలో కన్నీటి ఘోష

బడాబాబుల ఆక్రమణలు వదిలేసి, పేదల గుడిసెలు కూలుస్తారా?

బిజెపి జాతీయ నాయకులు, మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్

## పాలకుల పతనానికి నాంది..





ఖమ్మం ఫిబ్రవరి 28, ప్రభాతవార్త:

ఖమ్మం జిల్లా నడిబొడ్డున ఉన్న వెలుగుమట్ల ప్రాంతంలో నిరుపేదల ఆవాసాలను అత్యంత కిరాతకంగా నేలమట్టం చేసిన రాష్ట్ర ప్రభుత్వ తీరుపై భారతీయ జనతా పార్టీ జాతీయ నాయకుడు, మల్కాజిగిరి పార్లమెంటు సభ్యుడు ఈటల రాజేందర్ తీవ్ర స్థాయిలో మంది పట్టారు. శనివారం ఆయన స్థానిక నాయకులతో కలిసి వెలుగుమట్లలోని భూదాన్ బాధితులను పరామర్శించి వారికి కొండంత అండగా నిలిచారు. ఈ సందర్భంగా బాధితుల ఆక్రందనలు చూసి చలించిపోయిన

2వ పేజీలో...



2వ పేజీలో...

## అడవి బిడ్డల ఆత్మగౌరవ ప్రతీక శ్రీశ్రీసంత్ సేవాలాల్ మహారాజ్

బంజారా సంస్కృతి విశ్వవ్యాప్తం కావాలి

ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య

సన్మార్గంలో నడవడమే మహారాజ్‌కు ఇచ్చే నిజమైన నివాళి

అధికారుల పిలుపు

ఇల్లందు, ప్రభాతవార్త:



## యువతకు సాటి కూరపాటి వైద్యంలో మేటి

తల సేమియా పిల్లలకు పునర్జన్మ ఇచ్చిన ఆత్మ బంధువు

సమాజ సేవకు ఆద్యుడు

యువతలో చైతన్యం నింపిన యోధుడు

కూరపాటి ప్రదీప్ డాక్టరే కాదు,క్రీడాకారుడు

ఖమ్మం వైద్య విభాగం,(ప్రభాతవార్త)

2వ పేజీలో...



8వ పేజీలో...



## హోరెత్తిన ప్రకాశం స్టేడియం

అట్ట హాసంగా వార్త వీఐపీ మెగా క్రికెట్

వార్త క్రికెట్ మోగా టోర్నమెంట్ ప్రారంభించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు...

హాజరైన వార్త ఆర్ఎం జేవీ రత్నం, ఏఎస్పీ విక్రాంత్...

# ఆక్రమణదారుల్లో పేదలు ఎందరు....?

(మొదటి పేజీ తరువాయి..)

వెలుగుమట్ల భూ బాధితులకు రోజురోజుకు మద్దతు పెరుగుతుంది. రాష్ట్రంలో ఈ విషయం హాట్ టాపిక్ గా మారడంతో అన్ని రాజకీయ పార్టీలు చూపు ఖమ్మం వైపు మళ్ళింది. గత నాలుగు రోజుల నుండి బాధితుల పక్షాన నిలిచేందుకు, వారికి మద్దతు పలికేందుకు పలు పార్టీల నాయకులు, ప్రజాప్రతినిధులు, వివిధ ప్రజా సంఘాల నాయ కులు ముందుకు వస్తున్నారు . ఇప్పటికే ఆయా పార్టీల నాయ కులు, ప్రజాప్రతినిధులు భూ బాధితులను పరామర్శించడం, వారికి ధైర్యాన్ని కల్పించడం జరుగుతుంది. ఇది సహజమైన ప్రక్రియ అయినప్పటికీ వెలుగుమట్ల భూబాధితుల విషయంలో అనేక అనుమానాలు, పలు ప్రచారాలు వెలుగులోకి వస్తున్నాయి. 10 సంవత్సరాల నుండి ఆ ప్రాంతంలో గుడిసెలు వేసుకున్న వారి పక్షాన నిలబడని పార్టీల నాయకులు ఈరోజు తాము అండగా ఉంటామని ముందుకు రావడం శుభ పరిణామమే అయినప్పటికీ అందులోను బాధితు లందరూ పేదలు కారని, వారి పేరుతో లక్షల రూపాయలు దండుకున్న విషయాలను కూడా అధికారులు, ప్రభుత్వం వెలికి తీయాలని బాధితుల పక్షాన నిలబడే పార్టీల నాయకులే ఈ విషయాన్ని కూడా చెప్పడం గమనహర్రం. అయితే అధికారిక లెక్కల ప్రకారం, జిల్లా కలెక్టర్ వెల్లడించిన వివరాల ప్రకారం రెవెన్యూ అధికారులు నిర్వహించిన సర్వేలో వెల్లడైన అంశాల ఆధారంగా ఖమ్మం జిల్లాకు చెందినవారు తక్కువ సంఖ్యలో ఉండడం గమనారం. ఇక్కడ గుడిసెలు వేసుకున్న వారిలో ఇతర జిల్లాలకు తో పాటు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన వారు ముగ్గురు కూడా ఉండటం విశేషం. ప్రతిపక్ష పార్టీల నాయకులు ప్రభుత్వంపై చేస్తున్న ఆరోపణల్లో, వాస్తవాలు లేవని అదంతా బూటకపు ప్రచారమని అధికారపక్షం తరఫున కాంగ్రెస్ నాయకులు పేర్కొంటున్నారు. రెండు రోజుల క్రితం అధికారులు నిర్వహించిన సర్వేలో వెల్లడైన వివరాలు కూడా ప్రతిపక్ష పార్టీల నాయకులకు చంపపెట్టుగా ఉన్నాయి. ఎక్కడో ఇతర జిల్లాలకు చెందిన వారు ఇక్కడికి వచ్చి విలువైన భూములను ఆక్రమించి దర్జాగా నిర్మాణాలు చేపట్టడం ఏమిటి అని ఖమ్మం నగర ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఇతర రాష్ట్రాలకు చెందిన వారు కూడా రావడం ఏమిటని, ఏ రాజకీయ పార్టీ అయితే వీరిని ప్రేరేపించి నిర్మాణాలు చేపట్టే విధంగా ప్రోత్సహించిందో ఆయా పార్టీకి చెందిన వ్యక్తులపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని, ప్రజలను అందులోనూ నిరుపేదలను మోసం చేసి లక్షల్లో దండుకున్న వారిని వదిలిపెట్టవద్దని బాధితుల పక్షాన మాట్లాడుతున్న వివిధ పార్టీల నాయకులే అధికారులకు సూచిస్తున్నారు.

### చారిత్రాత్మక పోరాటాలకు నిలయం ఖమ్మం....

ఖమ్మం జిల్లా అంటేనే కమ్యూనిస్టుల కోట. ఈ జిల్లాలో అనేక పోరాటాలు నిర్వహించిన చరిత్ర కమ్యూనిస్టు, విప్లవ పార్టీలది. అలాంటి చోట నిరుపేదలు నిర్మించుకున్న ఇండ్లను అధికార యంత్రాంగం కూల్చివేయడం అంటే సాధారణమైన విషయం కాదనేది రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న చర్చ..జిల్లాలో బలంగా ఉన్న సిపిఐ, సిపిఎం, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీలతో పాటు కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీ ల ఆధ్వర్యంలో అనేక చారిత్రాత్మక పోరాటాలు నిర్వహించిన సందర్భాలు అనేకం ఉన్నాయి. రైతాంగ పోరాటాలు గానీ, కూలి రేట్ల విషయంలో గాని, పాలకుల అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటాలు నిర్వహించడంలో ఖమ్మం జిల్లా ప్రజలు ఆయా పార్టీలు వెనుక నిలబడిన సందర్భాలు అనేక ఉన్నాయి. కానీ వెలుగుమట్ల విషయం మాత్రం ఈ జిల్లాకు చెందిన అన్ని పార్టీలకు భిన్నంగా జరిగిందనేది ప్రజలు భావిస్తున్నారు. ఈ జిల్లాకు చెందిన రాజకీయ పార్టీల తో సంబంధం లేకుండా, ఇక్కడ నాయకత్వం ప్రమేయం లేకుండా,, ఈ జిల్లాలో వేళ్ళ మీద లెక్కపెట్టే కొన్ని గ్రామాలలో పిడికెడు అంత మంది బలం ఉన్న యు సి సి ఆర్ ఎం ఎల్ అనే సంస్థ ఆధ్వర్యంలో భూదాన్ భూముల బాగోతం వెలుగులోకి వచ్చింది. సరిగ్గా 10 సంవత్సరాల క్రితం భూదాన్ భూములు ఇక్కడ ఉన్న విషయం ఆ సంస్థకు చెందిన ప్రతినిధులు తెలుసుకొని వివిధ ప్రాంతాల నుండి కొంత మందిని తీసుకువచ్చి గుడిసెలు వేయించారని, ఆనాటి నుండి ఈనాటి వారికి వారి సంఖ్య పెరుగుతూ వచ్చిందని బాధితులు పేర్కొంటున్నారు. మరికొందరైతే తొలుత భూదాన్ బోర్డు ఇచ్చినట్లు చూపుతున్న పట్టాలను ఇతరుల వ్యక్తులకు విక్రయించి లక్షల రూపాయలు దండుకున్నారని ఆ పట్టాలు నలుగురు నుండి ఆరుగురు పేర్లతో పేర్లు మారాయని అంటున్నారు.

### అధికారుల సర్వేతో వెలుగులోకి వాస్తవ విషయాలు

ఖమ్మం జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో రెవిన్యూ అధికార యంత్రాంగం రెండు రోజులుగా వెలుగుమట్ల బాధితుల సామాజిక, ఆర్థిక సర్వేను ముమ్మరంగా నిర్వహిస్తున్నారు. జిల్లాలో 21 మంది తహసిల్దార్లు యుద్ధ ప్రాతిపదికన సర్వేను చేపట్టారు. బాధితులు ఇస్తున్న వివరాల ప్రకారం వారి సొంత గ్రామంలో వారి యొక్క ఆర్థిక, సామాజిక స్థితిగతులను కూడా తెలుసుకొని నివేదికను సిద్ధం చేస్తున్నారు. శనివారం వెల్లడించిన వివరాల ప్రకారం ఖమ్మం అర్బన్ మండలానికి చెందిన 182 మంది ఉండగా జిల్లాలోని ఇతర మండలాలకు చెందిన వారు 340 మంది ఉన్నారని అదేవిధంగా తెలంగాణలోని ఇతర జిల్లాలకు చెందిన వారు 107 మంది, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందినవారు ముగ్గురు ఉన్నారని కలెక్టర్ వెల్లడించిన ప్రకటనలో పేర్కొన్నారు. అదేవిధంగా సర్వే ప్రక్రియ యుద్ధ ప్రాతిపదికన జరుగుతుందని సర్వే పూర్తయిన వెంటనే అర్హులైన నిరుపేదలకు రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాను ప్రకారం ఇంటి స్థల పట్టాలు, ఇందిరమ్మ ఇండ్లు కేటాయిస్తామని కలెక్టర్ పేర్కొన్నారు. సంబంధిత బాధితులు వారి వారి గ్రామాలలో అందుబాటులో ఉండాలని కలెక్టర్ తెలిపారు.

### మంత్రులకు ఏం సంబంధం...

రాష్ట్ర హైకోర్టు, భూదాన్ యజ్ఞ బోర్డు ఆదేశాను ప్రకారం జిల్లా అధికార యంత్రాంగం కోట్ల విలువైన ప్రభుత్వ భూములను కాపాడటానికి ఆక్రమణలను తొలగిస్తే ప్రతిపక్ష పార్టీల నాయకులు జిల్లాకు చెందిన ముగ్గురు మంత్రులను నిందించడం సరైనది కాదనే చర్చ జిల్లా వ్యాప్తంగా జరుగుతుంది. ఒకవేళ మంత్రులే ఇది చేపిస్తే గత ప్రభుత్వ హయాంలో రెండు సార్లు ఆక్రమణల తొలగింపుకు బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన ప్రయత్నం నిజం కాదా అనేది సర్వత్ర చర్చనీయాంశమైన విషయం. ఒకవేళ ఈరోజు ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఆక్రమణలు తొలగింపు సరైంది కాదని అనుకుంటే గత ప్రభుత్వం చేసింది ఇదే కదా ఆరోజు చేయలేని పనిని ఈరోజు ఈ ప్రభుత్వం చేయడం మంచిదే కదా,

కోట్ల విలువైన భూములను ప్రభుత్వం కాపాడటం అంటే అది ప్రజల ఆస్తి కదా అని ఖమ్మం కు చెందిన అనేకమంది విద్యావేత్తలు, రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. అయితే ఆక్రమణదారుల్లో నిజమైన పేదలను గుర్తించడం మాత్రం అధికారులు చేయాలని వారికి నిజంగా ఇంటి స్థలం లేకపోతే తప్పనిసరిగా స్థలం ఇచ్చి ఇల్లు నిర్మించాల్సిన బాధ్యత ప్రభుత్వం పై ఉందని, ఆ వైపుగా మంత్రులు కృషి చేయాలని కూడా ప్రజలు కోరుకుంటున్నారు. అంతేకానీ జిల్లాకు చెందిన మంత్రులకు చెందిన వ్యక్తుల భూములు ఉన్నాయని, వాటి రక్షణకే ఈ ఆక్రమణలు తొలగించారని, కోట్ల రూపాయల విలువైన భూములను మంత్రులు కాజేసేందుకు ఈ కుట్రకు తెరదీశారని అబద్ధపు ప్రచారాలు చేయడం మానుకోవాలని కాంగ్రెస్ నాయకులు పేర్కొంటున్నారు.

# వెలుగుమట్లలో కన్నీటి ఘోష

(మొదటి పేజీ తరువాయి..)

ఆయన రాష్ట్ర ప్రభుత్వ రాక్షస క్రీడను ఎండగట్టారు. పదికి తొమ్మిది స్థానాలు కట్టబెట్టిన ఖమ్మం జిల్లా ప్రజల పట్ల అధికార పక్షం అత్యంత దారుణంగా కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతోందని ఆయన విమర్శించారు. రాష్ట్రానికి ఉప ముఖ్యమంత్రి, ఆదాయ శాఖ మంత్రి, వ్యవసాయ శాఖ మంత్రి లాంటి ముగ్గురు కీలక మంత్రులు ప్రాతినిధ్యం వహిస్తున్న ఈ జిల్లాలో నిరుపేదలకు కనీస రక్షణ లేకుండా పోవడం అత్యంత శోచనీయం అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. సురక్షితమైన పాలన అందిస్తారని ప్రజలు ఆశపడితే అధికారంలోకి వచ్చిన రెండేళ్లలోనే రాష్ట్ర ప్రభుత్వం తన అసలు నైజాన్ని, అహంకారాన్ని బయటపెట్టుకుందని దుయ్యబట్టారు. రాష్ట్ర రాజధాని మహానగరంలో నదీ ప్రక్షాళన సుందరీకరణ పేరుతో ఓ ప్రత్యేక యంత్రాంగాన్ని తీసుకొచ్చి వేలాది మంది నిరుపేదల ఇళ్లను ఏ విధంగా నేలమట్టం చేశారో సరిగ్గా అదే తరహా విధ్వంసాన్ని ఇప్పుడు ఖమ్మం జిల్లాలో కూడా అమలు చేస్తున్నారని ఈటల రాజేందర్ అన్నారు. సొంత ఊళ్లలో బతుకుదెరువు లేక కన్నవారిని వదిలేసి నగరానికి వలస వచ్చిన ఈ అభాగ్యులు పండ్లు అమ్ముకుంటూ ఇళ్లలో పాచిపనులు చేసుకుంటూ ప్రయాణ సాధనాలు నడుపుకుంటూ పొట్టపోసుకుంటున్న అత్యంత నిరుపేదలని ఆయన వివరించారు. ఏ న్యాయస్థానం ఆదేశాలు లేకుండానే తెల్లవారుజామున నాలుగు గంటలకే సుమారు నాలుగు వేల మంది రక్షక భటులతో వెళ్లి నిరుపేదల గుడిసెలను భారీ యంత్రాలతో నేలమట్టం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పసిపిల్లలు, వృద్ధులు అని కూడా చూడకుండా కనీసం కట్టుబట్టలతో బయటకు వచ్చే అవకాశం కూడా ఇవ్వకుండా దౌర్జన్యానికి పాల్పడ్డారని ఆయన తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. ఈ అమానుష కూల్చివేతలకు కారణమైన అధికారులపై తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని ఈటల రాజేందర్ డిమాండ్ చేశారు. ఇళ్లు కోల్పోయిన ప్రతి కుటుంబానికి అదే స్థలంలో రెండు పడక గదుల ఇళ్లు నిర్మించి ఇవ్వాలని అప్పటివరకు ప్రతి కుటుంబానికి యాభై వేల నుంచి లక్ష రూపాయల వరకు నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ ఖమ్మం జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు ,భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కోశాధికారి దేవకి వాసుదేవరావు, గల్లా సత్యనారాయణ ,నాయకులు శీలం పాపారావు, దొంగల సత్యనారాయణ, మందడపు సుబ్బారావు, గుత్తా వెంకటేశ్వర్లు, బండారు నరేష్, నున్న రవికుమార్, విజయరాజు, వీరవల్లి రాజేష్, కుమిలి శ్రీనివాస్, ఏలూరి నాగేశ్వరరావు, రవి రాథోడ్, శ్యామ్ రాథోడ్, కందుల శ్రీకృష్ణ, మందా సరస్వతి, మనీ, నకిరేకంటి వీరభద్రం, పాల్గొన్నారు.

# యువతకు సాటి కూరపాటి వైద్యంలో మేటి

(మొదటి పేజీ తరువాయి..)

కూరపాటి అంటే ఖమ్మం జిల్లా వాసులకు పరిచయం చేయనక్కర్లేని పేరు. డాక్టర్ కూరపాటి ప్రదీప్ కుమార్ తండ్రికి తగ్గ తనయుడు అంటే అతిషయోక్తి కాదు. తండ్రి సమాజ సేవ చేస్తుంటే కూరపాటి ప్రదీప్ కుమార్ వైద్య రంగాన్ని ఎంచుకొని చిన్నపిల్లల వైద్యునిగా సేవలు అందిస్తూ ఎంతో మంది చిన్నారుల జీవితాలలో ఆయుష్ నింపుతూ వారి బోసి నవ్వుల మోములను చూస్తూ ఆనందం పొందు తూ వారి పాలిట ఆత్మ బంధవు అయ్యారు డాక్టర్ కూరపాటి ప్రదీప్ కుమార్. కూరపాటి అంటే సమాజసేవ, క్రీడా స్ఫూర్తి, యువతకు చైతన్యం కలిగించే యువం ఫౌండేషన్ స్థాపకుడు, తలసేమియా పిల్లల జీవితాన్ని పునర్జన్మ కలిగించి వారి జీవితాల్లో ఆనందాన్ని చూడాలని పరితపించే మనస్సు. తన జీవితం లో ఎన్నో అవార్డులు, సన్మానాలు అందుకున్న ఏమాత్రం గర్వంగానీ, హుందాతనం గానీ లేకుం డా అందరితో మమేకమై స్నేహపూర్వకంగా మెలిగే డాక్టర్ కూరపాటి ప్రదీప్ కుమార్ గురించే వార్త పత్రిక అందిస్తున్న చిన్న కథనం.

**ఖమ్మం వైద్య విభాగం, ఫిబ్రవరి 26(ప్రభాతవార్త)**

కొడుకు పుట్టగానే సంబరం కాదు అతను ప్రయోజక్కుడై పది మందికి సహాయ పడినప్పుడే ఆ తల్లిదండ్రులకు నిజమైన ఆనందం అంటారు పెద్దలు. ఆ కోవకు చెందిన వారే డాక్టర్ కూరపాటి ప్రదీప్ కుమార్. చిన్ననాటి నుండి పది మందికి సహాయం చేయాలనే అయన తపనా తల్లిదం డ్రులను ఆనంద పరిచింది. ఈ తరహా లోనే వైద్య రంగంలో ప్రవేశం పొంది చిన్న పిల్లల వైద్య విభాగంలో ఎండి పూర్తి చేశారు ఈ యువ డాక్టర్ .అనంతరం ఖమ్మం నగరంలోనే గత రెండు దశబ్దాలుగా చిన్నపిల్లలకు వైద్యం అందిస్తూ న్నారు. ఇంకా అన్ని సౌకర్యాలను అందుబాటులో తేవాలానే ఉద్దేశం తో కూరపాటి చిల్డ్రన్స్ మల్టీ స్పెషలిటీ హాస్పిటల్ ఏర్పాటు చేశారు.

### తలసేమియా పిల్లలకు పునర్జన్మ ఇచ్చిన ఆత్మభంధవు..

తను వైద్య రంగంలో ఎండి గా చదువు తున్న సమయంలో ఒక చిన్నారి తలసేమియా వ్యాది తో వచ్చింది. ఆ వ్యాది కి రక్త మార్పిడి చేయవలసిన పరిస్థితి కానీ రక్తం దొరకక పోవడంతో ఆ చిన్నారి మృతి చెందడంతో కూరపాటి ప్రదీప్ మనస్థాపం చెందారు. ఆ నాటి నుండి డాక్టర్ కూరపాటి ప్రదీప్ ది ఒకే ఒక సంకల్పం ఏ ఒక్క చిన్నారి తలసేమియా వ్యాది తో ప్రాణాలు కోల్పోవద్దని విజయ బ్లడ్ బ్యాంక్ స్థాపించి ఎంతో మనిషి చిన్నారులకు దాతలు అందించిన రక్తాన్ని అందిస్తూ పునర్జన్మ ప్రసాధించి ఆత్మ బంధవు అయ్యారని చిన్నారుల తల్లిదండ్రులు అంటున్నారు.

### సమాజ సేవకు ఆద్యుడు, యువతలో చైతన్యం నింపిన యువం ఫౌండేషన్...

ఒక డాక్టర్ గా కాకుండా సమాజంలో హెచ్చుతగ్గులు లేకుండా అందరు అన్ని రంగాల్లో సమానంగా రాణించాలని ఆయన తపనకు నిదర్శనమే శ్రీకర సొసైటీ ఫర్ గర్ల్స్ ఎడ్యుకేషన్ సంస్థ. దీని ద్వారా ఎంతమంది పేద విద్యార్థి, విద్యార్థినిలు చదువులలో రాణిస్తూ గౌరవంగా జీవించాలని ఆయన ఆలోచన. ఈ తరుణంలో కొంతమంది స్నేహితులు తోడై ఆర్థికంగా సహాయంగా నిలచి మరింత మందికి విద్యను అందించేందుకు తోడ్పడు అందించినందుకు అభినందనీయం.

### డాక్టరే కాదు, క్రీడ కారుడు కూడ...

డాక్టర్ ప్రదీప్ కుమార్ వైద్య రంగమే కాకుండా క్రీడారంగంలో మరియు నృత్యా రంగంలో కూడా ప్రాణీయత సంపాదించుకున్నాడు. డాక్టర్ ప్రదీప్ కుమార్ కు మెగాస్టార్ చిరంజీవి డాన్సర్ అంటే ఏనలేని ప్రీతి. ఒక స్టేజి పైన వారు వేసిన చిరంజీవి స్టెప్పులకు అందరు మంత్రముగ్దులై ఆశ్చ ర్యానికి గురిచేసింది. ఆట ఏదైనా గాని క్రీడాకారులను ప్రోత్సాహం కలిగించేందుకు ప్రదీప్ కుమార్ ముందు వరుస లో ఉంటారు. ఇక క్రికెట్ అంటే ఎంతో ఇష్టం తోనే ఖమ్మం నగరంలో ఐ పి ఎల్ తరహాలో కే పి ఎల్ (ఖమ్మం ప్రీమియం లీగ్ )ఏర్పాటు చేసి వివిధ రాష్ట్రాల నుండి క్రీడాకారులను రప్పించిన ఘనత డాక్టర్ ప్రదీప్ కుమార్ దె అనడం లో సందే హమే లేదు. అందుకే తెలంగాణ రాష్ట్ర క్రికెట్ అసోసియేషన్ అక్టోబర్ 2025న ప్రెసిడెంట్ గా నియమించారు.

### కూరపాటి సేవకు ఎన్నో పురస్కారాలు ..

డాక్టర్ కూరపాటి ప్రదీప్ కుమార్ కేవలం వైద్యరంగనే కాక సామాజిక సేవలో కూడా ఎన్నో ప్రశంసలు పురస్కారాలు పొందారు. తాను చదువుతున్న రోజులలోనే బాలబంధు అవార్డు తో సత్కరించారు. బలోత్సవ్ కమిటీ సేవరత్న, రాష్ట్ర ప్రభుత్వం ద్వారా బెస్ట్ డాక్టర్ అవార్డు అప్పటి రాష్ట్ర గవర్నర్ తమిళ్ సై చేతుల మీదుగా రెడ్ క్రాస్ సొసైటీ సేవ అవార్డుఐఎంఏ సెక్యూరిటీగా ఎన్నో సంవత్సరాలుగా సేవలు అందించినందుకు గాను యంగ్ డాక్టర్ లీడర్ గా పేరు పొందారు. ఇలా లెక్కలు వేసుకుంటే పోతే డాక్టర్ కొరపాటి ప్రదీప్ కుమార్ అందుకున్న అవార్డులు ఎన్నో.

# అడవి బిడ్డల ఆత్మగౌరవ ప్రతీక శ్రీశ్రీసంత్ సేవాలాల్ మహారాజ్

**ఇల్లందు, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త:**

బంజారా జాతి గర్వించదగ్గ మహోన్నత ఆధ్యాత్మిక శక్తి, అహింసా మూర్తి సద్గురు శ్రీ సంతు సేవాలాల్ మహారాజ్ 257వ జయంతి ముగింపు వేడుకలు ఇల్లందులో చారిత్రాత్మకంగా జరిగాయి. ఈ వేడుకల్లో ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, ఐటీడీఏ పీవో రాహుల్, జిల్లా ఎస్పీ రోహిత్ రాజు, అడిషనల్ కలెక్టర్ వేణు గోపాల్ పాల్గొని సేవాలాల్ మహారాజ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

### పకృతిని ప్రేమించడమే అసలైన భక్తి : ఎమ్మెల్యే కోరం కనకయ్య

సేవాలాల్ మహారాజ్ కేవలం ఒక కులానికో, మతానికో పరిమితం కాదు. ఆయన ప్రపంచానికి అహింసను, శాంతిని బోధించిన మహనీయుడు. గిరిజన తండాల్లోని సంస్కృతిని, భాషను కాపాడుకోవాల్సిన బాధ్యత నేటి యువతపై ఉంది. బంజారాల అభ్యున్నతికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు.

### అడవికి, మనిషికి మధ్య వారధి సేవాలాల్ : ఐటీడీఏ పీవో రాహుల్

పర్యావరణ పరిరక్షణ గురించి ప్రపంచం ఇప్పుడు మాట్లాడుతుందని , కానీ 250 ఏళ్ల క్రితమే చెట్లను, జంతువులను కాపాడాలని సేవాలాల్ మహారాజ్ బోధించారు. గిరిజన విద్యార్థులు ఆయనను స్ఫూర్తిగా తీసుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలి. ఐటీడీఏ ద్వారా బంజారాల సంస్కృతికి పూర్తి మద్దతు ఉంటుంది.

### "క్రమశిక్షణతో కూడిన సమాజం ముఖ్యం : జిల్లా ఎస్పీ రోహిత్ రాజు

సంత్ సేవాలాల్ గారు వ్యసనాలకు దూరంగా ఉండాలని, దొంగతనం చేయవద్దని, సత్యమే పలకాలని బోధించారు. యువత చెడు మార్గాల వైపు వెళ్లకుండా, ఆయన చూపిన క్రమశిక్షణతో కూడిన మార్గంలో నడిచినప్పుడే నేరాలు లేని సమాజం సాధ్యమవుతుంది.

### "సామాజిక ఐక్యతకు దిక్సూచి : అడిషనల్ కలెక్టర్ వేణు గోపాల్

సబ్బండ వర్గాల సంక్షేమాన్ని కాంక్షి ంచిన సంస్కర్త సేవాలాల్. ఆయన జయంతి వేడుకలు ఒక పండుగలా నిర్వహించడం ద్వారా సమాజంలో ఐక్యత పెరుగుతుంది. బంజారా సంప్రదాయాలు అపురూపమైనవి. ఆకట్టుకున్న సద్భావన యాత్రసేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకల్లో భాగంగా నిర్వహించిన సద్భావన యాత్రలో బంజారా యువకులు ఖిజై సేవాలాల్ఖి నినాదాలతో హోరెత్తించారు. మహిళలు తమ సాంప్రదాయ దుస్తుల్లో చేసిన నృత్యాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. సింగరేణి గ్రౌండ్ పరిసరాలన్నీ ఆధ్యాత్మిక శోభతో నిండిపోయాయి. అహింస, శాంతి, పర్యావరణ స్పృహ కలగలిసిన ఆయన సిద్ధాంతాలు ప్రపంచవ్యాప్తం కావాలని, ఆధునిక సమాజానికి సేవాలాల్ బోధనలే శరణ్యమని వక్తలు అభివర్ణించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బానోత్ రాంబాబు, మున్సిపల్ చైర్ పర్సన్ దొడ్డ కిరణ్ మిత్ర డానియల్, వైస్ చైర్మన్ పెండేల రాజు, అధికారులు, ప్రజా ప్రతినిధులు, సర్పంచులు, మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, బంజారా కులస్తులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాల నివారిద్దామని ప్రతిజ్ఞ

తల్లాడ, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త



రోడ్డు ప్రమాదాల నివారణపై ప్రతి ఒక్కరు అవగాహన పెంపొందించుకోవాలని వైరా సీఐ వై. వెంకట ప్రసాద్ కోరారు. శనివారం రోడ్డు ప్రమాదాల నివారణపై డ్రైవర్లకు అవగాహన కల్పించారు. ముందుగా పోస్టర్‌ను సిబ్బందితో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని, మద్యం సేవించి వాహనాలు నడపవద్దని కోరారు. ఎస్సై ఎన్. వెంకట కృష్ణతో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

## అన్నారుగూడెంలో బోర్‌కు శంకుస్థాపన చేసిన సర్పంచ్

తల్లాడ, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త



మండల పరిధిలోని అన్నారుగూడెం గ్రామంలో పల్లె ప్రకృతి వనంలో ఏర్పాటు చేయనున్న బోరుకు అన్నారుగూడెం సర్పంచ్ గొడ్డ ప్రభాకరరావు కొబ్బరికాయ కొట్టి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నర్సరీలో పెంచే మొక్కలకు ఇబ్బంది లేకుండా బోరు నీళ్ళు ఉపయోగపడేలా చొరవ చూపాలని నర్సరీలో ప్రతి మొక్క బ్రతికే విధంగా కృషిచేయాలని కోరారు. సర్పంచ్ కొమ్మినేని వెంకటేశ్వర్లు, మాజీ ఎంపిపి దొడ్డా శ్రీనివాసరావు, బొమ్మగాని రామనాథం, పులి వెంకట నర్సయ్య, గోవిందు శ్రీను, పొన్నం కృష్ణయ్య, మారెళ్ళ దేవేందర్, కార్యదర్శి వెంకటేశ్వర్లు, సూదా హనుమంతరావు, రమేష్ పాల్గొన్నారు.

## మంత్రిపై చేసిన వ్యాఖ్యల పట్ల స్టేషన్‌లో ఫిర్యాదు

తల్లాడ, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త



రాష్ట్ర వ్యవసాయశాఖా మంత్రి తుమ్మల నాగేశ్వరరావుపై ఓ యూట్ ట్యూబర్ చేసిన వ్యాఖ్యలకు నిరసనగా తల్లాడ మండల కాంగ్రెస్ నాయకులు పోలీస్‌స్టేషన్‌లో ఎస్సై వెంకట కృష్ణకు ఫిర్యాదు చేశారు. రాజకీయాల్లో సుదీర్ఘ కాలం పాటు ప్రజల కోసం సమాజాభివృద్ధిలో కీలక పాత్ర పోషించే తుమ్మల నాగేశ్వరరావుపై వ్యాఖ్యలు చేయడాన్ని తాము తీవ్రంగా ఖండిస్తున్నామని మంత్రిగా సుదీర్ఘ కాలం పాటు పనిచేసిన తుమ్మలపై వ్యాఖ్యలు చేయడం సరైంది కాదని, అతనిపై చర్యలు తీసుకోవాలని నాయకులు దిరిశాల నర్సింహారావు, దగ్గుల రఘుపతిరెడ్డి, కొమ్మినేని వెంకటేశ్వర్లు, తూము వీరభద్రరావు, దీవెల కృష్ణయ్య, పోట్రు శరత్‌బాబు, అన్నెం కోటిరెడ్డి, సరికొండ అప్పలరాజు, పొన్నం కృష్ణయ్య, భుక్యా అంజయ్య, నారికొండ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## హమితి యూనివర్శిటిలో గవర్నర్ నుండి గోల్డ్‌మెడల్ అందుకున్న ఆయేషా

తల్లాడ, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త



మండల పరిధిలోని మల్లవరంకు చెందిన షేక్ ఆయేషా పేదరికాన్ని జయించడంతో పాటు హమితి యూనివర్శిటీలో టాపర్‌గా ఎంపిక కావడంతో ఆ రాష్ట్ర గవర్నర్ రామదేకా నుండి గోల్డ్‌మెడల్ సాధించి గ్రామానికి వన్నె తెచ్చారు. ఆయేషా తండ్రి షేక్ మహబూబ్ అలీ వైరా డివిజన్ బివిలెసిగా పోలీస్ డిపార్ట్‌మెంట్‌లో విధులు నిర్వర్తిస్తున్నాడు. ఆయేషా మొదటి నుంచి చదువులో అగ్రభాగాన ఉండటంతో పదవ తరగతిలో పదికి పది, ఇంటర్‌లో 9.8 లతో తన ప్రతిభను కనబరచి ఛత్తీస్‌ఘడ్‌లోని రాయ్‌పూర్‌లో బీటెక్ పూర్తిచేసి, యూనివర్శిటీ టాపర్‌గా నిలవడంతో ఈ అవార్డు దక్కింది. దీంతో ఆయేషాను పలువురు అభినందించారు.

## తల్లాడలో ఘనంగా సైన్స్ దినోత్సవ సంబరాలు

తల్లాడ, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త



తల్లాడలోని బాలభారతి, యూనివర్సల్ విద్యాలయంతోపాటు అంబేద్కర్ నగర్‌లోని డాన్‌బాస్కో పాఠశాలలో ఘనంగా సైన్స్ దినోత్సవ సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా సివి రామన్ చిత్రపటానికి ఎంఈఓ ఎన్. దామోదర ప్రసాద్ నివాళులర్పించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. యూనివర్సల్ పాఠశాలలో పాఠశాల కరస్పాండెంట్ టికె. ప్రసన్నన్, మేరిసోఫియాలు కార్యక్రమంలో సివి రామన్ విశిష్ఠతను వివరించగా డాన్‌బాస్కో పాఠశాలలో డైరెక్టర్ ప్రదీప్‌రెడ్డి అన్ని తానై విద్యార్థులకు వివరించారు. బాలభారతిలో 64 రకాల ప్రొటీన్స్‌తో తయారుచేసిన ఫుడ్ ఐటెంలను తయారుచేసి ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ కోటగిరి ప్రవీణ్, డైరెక్టర్ శ్రావణి, ప్రిన్సిపాల్ తాళ్ళూరి రామారావు పాల్గొన్నారు.

## భద్రాచలంలో భారీగా నిషేధిత గంజాయి పట్టివేత

భద్రాచలం క్రైమ్, ప్రభాత వార్త :



భద్రాచలం పట్టణంలోని ఆర్టిఏ చెక్ పోస్ట్ వద్ద ఎక్సైజ్ సీఐ రహీమున్నీసా బేగం ఆధ్వర్యంలో శుక్రవారం వాహన తనిఖీలు చేపట్టగా భారీగా గంజాయి పట్టుబడింది. ఈ సందర్భంగా సీఐ రహీమున్నీసా బేగం మాట్లాడుతూ... వాహన తనిఖీలలో అనుమానంగా వస్తున్న ఒక కారు,రెండు మోటారు సైకిల్ లను ఆపి అందులో ఉన్న నలుగురు వ్యక్తులను, వాహనాలను తనిఖీ చేయగా నిషేధిత ఎండు గంజాయి లభ్యమైంది. వెంటనే కారును, వాహనాలను, రవాణా చేస్తున్న వారిని అదుపులోకి తీసుకొని ఎక్సైజ్ కార్యాలయం కు తరలించి విచారించగా.. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని సీలేరు, మోతుగూడెం వద్ద గంజాయికొనుగోలు చేసి భద్రాచలం మీదుగా హైదరాబాదుకు రవాణా చేస్తున్నట్లు తేలిందని అన్నారు. పట్టుబడిన గంజాయి 20 కేజీలు ఉండగా, దీని విలువ రూ.5 లక్షలు ఉంటుందని అంచనా వేశారు. గంజాయి రవాణా చేస్తున్న నలుగురు, రెండు ద్విచక్ర వాహనాలు, ఒక కారు పై కేసు నమోదు చేసి రిమాండ్ నిమిత్తం కోర్టులో హాజరుపరచడం జరిగిందని తెలియజేశారు. ఎక్సైజ్ శాఖ ఎస్సై అల్లూరి సీతారామరాజు, సిబ్బంది ఎస్ డి అలీమ్, హెడ్ కానిస్టేబుల్ లు కే. బాబు, వి. వీరబాబు, టీ. లలిత, ఎం. నీలవేణి, ఆర్. రాజేష్, కిరణ్, సుజాత, మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

## పరిశుభ్రతను పాటిద్దాం... ప్రగతి పథంలో పయనిద్దాం

### మద్దులపల్లి సర్పంచ్ పడిగ నాగమణి ఉప సర్పంచ్ గద్దం వెంకటేశ్వర్లు

కామేపల్లి, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త:



పరిసరాల పరిశుభ్రతను ప్రతి ఒక్కరు పా టించి ఆరోగ్యంగా ఉండి ప్రగతి పథం లో పయనించాలని సర్పంచ్ పడిగ నాగమ ణి, ఉప సర్పంచ్ గద్దం వెంకటేశ్వర్లు కోరా రు.కామేపల్లి మండలం మద్దులపల్లి గ్రామంలో శనివారం చెత్త సేకరణ చేప ట్టారు.రహదారులకు ఇరువైపులా ఉన్న చెత్తను, ముళ్ళ పొదలను తొలగించి శుభ్రపరిచారు.ఉపాధి హామీ నర్సరీని పరిశీలించారు.ఈ సందర్భంగా సర్పంచ్ నాగమణి, ఉప సర్పంచ్ వెంకటేశ్వర్లు మాట్లాడారు.పంచాయతీలో పారిశుధ్యాని కి ప్రాధాన్యతనిస్తున్నట్లు తెలిపారు.గ్రా మంలో పచ్చదనం పెంపొందించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమం లో పంచాయతీ సిబ్బంది, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.




## అక్రమంగా నిల్వ ఉంచిన ఇసుక సీజ్ చేసిన అధికారులు

మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 28:

మణుగూరుమండలంలోని కొండాయిగూడెం ప్రాంతంలో అక్రమంగా నిల్వ ఉంచిన సుమారు 60 ట్రాక్టర్ల ఇసుకను తహసీల్దార్ అద్దంకి నరేష్ ఆదేశాల మేరకు సీజ్ చేసినట్లు ఆర్ ఐ గోపి శనివారం తెలిపారు. మండలంలోని కొండాయిగూడెం గ్రామ సమీపంలో అక్రమంగా నిల్వ ఉంచిన ఇసుకను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిపిఓ శివకుమార్, మండల సర్వేయర్ నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ ఇసుక తరలిస్తున్న రెండు లారీలను పట్టుకున్న పోలీసులు

మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 28:

మణుగూరు మండలంలో శనివారం అక్రమంగా ఇసుక తరలిస్తున్న రెండు లారీలను మణుగూరు పోలీసులు పట్టుకుని స్థానిక పోలీస్ స్టేషన్ కు తరలించారు. మణుగూరు సీ ఐ పాటి నాగ బాబు తెలిపిన వివరాల ప్రకారం మండలం లోని రామానుజవరం గ్రామ శివారులో ఎటువంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుకను తరలిస్తున్న అటువంటి రెండు లారీలను స్వాధీనం చేసుకుని రెండు జేసీబీల ఓనర్లు తో సహా ఐదుగురు వ్యక్తులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## గోదావరి బ్రిడ్జిపై నుంచి దూకి యువకుడు మృతి

భద్రాచలం క్రైమ్,ప్రభాతవార్త :



భద్రాచలం గోదావరి నది పై ఉన్న బ్రిడ్జి పై నుంచి యువకుడు దూకి మరణించిన ఘటన శనివారం తెల్లవారుజామున వెలుగు చూసింది. వివరాలలోకి వెళితే... భద్రాచలం పట్టణానికి చెందిన కంభంపాటి జశ్వంత్ అనే యువకుడు ప్రభుత్వ ఉద్యోగం రాలేదనే మనస్థాపంతో ఆత్మహత్య చేసుకుంటున్నానని వాట్సాప్ లో తల్లిదండ్రులకు మెసేజ్ చేయగా.. ఒకసారిగా ఆందోళనకు గురైన తల్లిదండ్రులు పోలీస్ స్టేషన్లో ఆశ్రయించారు. ఎంత ప్రయత్నించిన ఆచూకీ లభించకపోగా.. తమకుమారుడి ఫోన్‌ఫోన్ సైతం స్విచ్ ఆఫ్ కావడంతో పోలీసులు చివరి సిగ్నల్ ద్వారా శోధించి అన్వేషించగా నది వద్ద గల ఇసుకపై విగత జీవిగా పడి ఉన్నాడు. మృతదేహాన్ని పోలీసులు పోస్టుమార్టం నిమిత్తం ఏరియా ఆసుపత్రికి తరలించి పోస్టుమార్టం అనంతరం కుటుంబ సభ్యులకు మృతదేహాన్ని అప్పగించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## చెక్‌పోస్ట్ వద్ద ఇసుక ట్రాక్టర్ సీజ్

### - అక్రమ రవాణాపై కేసు నమోదు

ముదిగొండ ప్రభాతవార్త, ఫిబ్రవరి 28:

శనివారం ఉదయం ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర లోని మల్కాపురం నుండి తెలంగాణలోకి అక్రమంగా ఇసుక తరలిస్తున్న ఒక ట్రాక్టర్‌ను అధికారులు పట్టుకున్నా రు. మల్లారం గ్రామం చెక్‌పోస్ట్ వద్ద విధులు నిర్వహిస్తున్న ఏఎస్ఐ శ్రీనివాసరావు తనిఖీల సందర్భంగా అనుమానాస్పదంగా వచ్చిన ఇసుక ట్రాక్టర్‌ను ఆపి పరిశీలించారు. సరైన అనుమతులు లేకుండా ఇసుక రవాణా చేస్తున్నట్లు గుర్తించడంతో వెంటనే ట్రాక్టర్‌ను సీజ్ చేసి కేసు నమోదు చేశారు.సీజ్ చేసిన ట్రాక్టర్ యజమాని లింగబోయిన రమేష్‌గా పోలీసులు తెలిపారు. అక్రమ ఇసుక రవాణాపై కఠిన చర్యలు తీసుకుంటామని సీఐ మురళి హెచ్చరించారు.

# గిరి మార్ట్ పనులు వేగవంతం చేయాలి

**- ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి.రాహుల్**



**భద్రాచలం, ప్రభాతవార్త :** భద్రాచలం పట్టణ ప్రజలకు మరియు ఆదివాసి గిరిజనులకు సౌకర్యవంతంగా ఉండేలా నిర్మాణం చేపడుతున్న గిరి మాల్ట్ పనులు వేగవంతం చేయాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి.రాహుల్ సంబంధిత ఇంజనీర్లకు ఆదేశించారు. శనివారం భద్రాచలం పట్టణంలోని జిసిసి గిరి బజార్ ను గిరి మాల్టుగా ముస్తాబు చేయుటకు జరుగుతున్న పనులను ఆయన పరిశీలించారు. శ్రీరామనవమి నాటికి గిరి మాల్ట్ ప్రారంభించడానికి ప్రణాళికలు రూపొందించినందున సంబంధిత ఇంజనీర్లు ప్రజలకు మరియు చూపరులకు ఆకట్టుకునేలా గిరి మాల్ట్ ముందు భాగం మంచి డిజైన్ గా రూపొందించాలని అన్నారు. గిరిజన మహిళలకు జీవనోపాధి కల్పించడానికి మరియు ఆదివాసి గిరిజన కుటుంబాలకు మరియు పట్టణ ప్రజలకు కల్తీ లేని వివిధ రకాల నిత్యవసర వస్తువులు అమ్మకాలు చేయడానికి ఏర్పాటు చేస్తున్న గిరి మాల్ట్ పనులు నాసిరకంగా కాకుండా నాణ్యతగా ఉండేలా పనులు చేసి త్వరగా పూర్తి అయ్యేలా చూడాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఈఈ ట్రైబల్ వెల్ఫేర్ మధుకర్, డి ఈ హరీష్, టి ఏ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# నాగమణికి మహిళా కీర్తిరత్న జాతీయ పురస్కారం

భద్రాచలం కల్చరల్, ప్రభాతవార్త :



భద్రాచలం పట్టణానికి శివారు ప్రాంతమైన ఎటపాకకు చెందిన సామాజికకార్యకర్త గుమ్మడి నాగమణికు మహిళా కీర్తి రత్న జాతీయ పురస్కారం వరించింది .అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా శ్రీశ్రీ కళావేదిక ,సవ్యసాచి గ్రూప్ ఆఫ్ ఇండియా సంయక్తంగా ఈ నెల 3న విజయవాడలో నిర్వహించే కార్యక్రమం లో నాగమణి మహిళా కీర్తి రత్న (ఉమెన్ ఎక్సలెన్సు అవార్డ్ 2026 ) అందుకోనున్నారు .ఈ మేరకు శ్రీ శ్రీ కళావేదిక జాతీయ ఆధ్యక్షురాలు జి .ఈశ్వరీ భూషణం ఆహ్వానాన్ని నాగమణికి పంపారు .నాగమణి చంద్రోదయ స్వచ్ఛంధ సంస్థలో ట్రెజరర్ గా పనిచేస్తూ ఆరోగ్య అవగాహన కార్యక్రమలు నిర్వహిస్తూ బడి మానేసి డ్రాప్ అవుట్ ఉన్న బడి ఈడు పిల్లలకు చదువు నేర్పిస్తున్నారు .ఈ సందర్భం గా నాగమణి మాట్లాడుతూ ఈ అవార్డు రావటం సంతోషం గా ఉందని ,బాధ్యతను మరింత పెంచిందని తనను అవార్డ్ కి ఎంపిక చేసిన ఈశ్వరీ భూషణం కి కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు పేర్కొన్నారు.

# బ్రిలియంట్‌లో ఘనంగా సైన్స్ దినోత్సవ వేడుకలు



**సారపాక, ప్రభాతవార్త:** సారపాక బ్రిలియంట్ విద్యాసంస్థల నందు జాతీయ సైన్స్ డే ను శనివారం విద్యార్థులు ఘనంగా నిర్వహించారు. ఈ సైన్స్ డే ను బ్రిలియంట్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ బి.ఎన్.ఆర్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. విద్యార్థులు తయారుచేసిన ప్రాజెక్ట్ నమూనాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 28న జాతీయ సైన్స్ దినోత్సవాన్ని సర్ సి.వి. రామన్ తన ప్రసిద్ధ ఖీరామన్ఫ ఎఫెక్ట్ ఖీఆవిష్కరణను ధ్రువీకరించిన జ్ఞాపకార్థం విద్యార్థుల్లో శాస్త్ర సాంకేతిక దృక్పథాన్ని పెంపొందించడానికి సహాయపడుతుందని అన్నారు.విద్యార్థులు శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానం వైపు దృష్టిని సారించాలని సూచించారు. నేడు ఈ చిన్న చిన్న ప్రయోగాలే రేపు అద్భుతాలని సృష్టించే స్థాయికి దిశా నిర్దేశం అవుతాయన్నారు. సమాజంలో వస్తున్న ఆధునిక సాంకేతిక మార్పులకు అనుగుణంగా ఎప్పటికప్పుడు విద్యార్థులు సైన్స్ పట్ల అవగాహన పెంచుకోవాలన్నారు. చదువు వేరు సామార్థ్యలు వేరు మనదేశంలో గొప్ప గొప్ప శాస్త్రవేత్తలు పరిశోధనలు చేసి భారత దేశ ప్రఖ్యాతిని ప్రపంచ నలుమూలలా నిలిపిన మహోన్నత వ్యక్తులను ఆదర్శంగా తీసుకొని మీరు కూడా రాబోయే కాలంలో గొప్ప శాస్త్రజ్ఞులుగా ఎదగి అత్యున్నత స్థాయికి వెళ్లాలని ఆకాంక్షి ంచారు అనంతరం ఉపాధ్యాయులు విద్యార్థుల నమూనాలను పరిశీలన చేసి ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను ప్రధానం చేశారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూములకు రక్షణ కల్పించాలి

**- జిఎస్పీ వర్కింగ్ ప్రెసిడెంట్ పూనెం వర ప్రసాద్**



**చర్ల,ఫిబ్రవరి 28, (ప్రభాతవార్త):** ఏజన్సీ చట్టాలైన 1/59.1/70 యాక్టులను రెవెన్యూ అధికారులు అమలు చెయ్యడంలేదని గోండ్వాన సంక్షేమ పరిషత్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పూనెం వరప్రసాద్ ఆరోపించారు. శనివారం మండల పరిధిలోని కొయ్యూరు గ్రామంలో గోండ్వానా సంక్షేమ పరిషత్ ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏజెన్సీ చట్టాలని గిరిజనేతర్లు అతిక్రమిస్తున్నా రెవిన్యూ యంత్రాంగం మోనం పాటిస్తుందని భారత రాజ్యాంగంలో ఉన్న ఐదవ షెడ్యూల్ ప్రకారం ఏజన్సీ చట్టం1/59 1/70 ఎల్ టీ ఆర్ పేసా చట్టం ఉన్నప్పటికీ కూడా గిరిజనేతరులు ఇష్టాను సారంగా ప్రభుత్వ భూములను కబ్జా చేస్తున్నారని సర్వే నెంబర్ 126 లో ఉన్న ప్రభుత్వ భూమి అలాగే సర్వే నెంబర్ 27.28 లో గల భూములు కబ్జాకు గురైనప్పటికీ కూడా రెవెన్యూ యంత్రాంగం మోనం పాటిస్తుందని ఆరోపించారు. చర్ల బస్ స్టాండ్ వెనక వైపు లో ఉన్న సర్వే నెంబర్ 124 లో గిరిజనేతర్లు వెంచర్లు వేస్తున్న రెవిన్యూ అధికారులు వారిపై చర్యలు తీసుకోకపోవడం హాస్యస్పదంగా ఉందన్నారు. చర్ల( జి) మరియు చర్ల (జెడ్ )లో ఉన్న అన్ని ప్రభుత్వ భూముల్లో ప్రభుత్వ బోర్డులు పెట్టలని తెలిపారు.గిరిజన చట్టాలను ఉల్లంగించి గిరిజనేతరులు బహుళ అంతస్తులు నిర్మిస్తున్న వాటిపై ఎల్టీఆర్ కేసులు పెట్టకపోవడం హాస్యస్పదం అని ఏజెన్సీ చట్టాలంటే పట్టింపు లేకుండా రెవిన్యూ యంత్రాంగం వ్యవహరిస్తుందని ఆన్నారు. గిరిజన చట్టాల అమలుకై ఐటిడిఏ పిఓ సబ్ కలెక్టర్ ఇతర ఉన్నతాధికారులు దృష్టి సారించాలని లేదంటే గోండ్వానా సంక్షేమ పరిషత్ ఉద్యమ బాట పడుతుందని అన్నారు.ఈ కార్యక్రమం లో కలం శ్రీనివాస్ ఇర్ప చంటిబాబు సప్కా సాగర్ తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛందంగా రహదారిపై మట్టి తొలగింపు

దుమ్ముగూడెం. ప్రభాతవార్త :



దుమ్ముగూడెం మండలంలోని ప్రధాన రహదారి ములకపాడు గ్రామం వద్ద రహదారిపై ఉన్న దుమ్మి దూళితో ఆ ప్రాంత వాసులతో పాటు ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు అనేకమంది శ్వాస కోస వ్యాధులతో ఆసుపత్రి పాలవుతున్నారు ప్రధాన రహదారి మరమ్మత్తులు చేపడతామని హామీ ఇచ్చిన ప్రజాప్రతినిధులు అధికారులు హామీని వదిలేశారు చేసేదేమీ లేక కొంతమంది ములకపాడు ప్రజలు ప్రధాన రహదారిపై ఉన్న దుమ్మును ధూళి మట్టిని స్వచ్ఛందంగా తొలగించి రహదారిని శుభ్రపరిచారు ఇటీవల ఇసుక లారీలు అధికంగా తిరగడంతో రహదారి మొత్తం దుమ్ము ధూళితో తయారై ఎదురు వస్తున్న వాహనాలు కనిపించకుండా ఉండడంతో ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి ప్రధాన రహదారి మరమ్మత్తులు త్వరగా చేపట్టాలని నూతన రహదారిని నిర్మించి ప్రజల ప్రాణాలను కాపాడాలని ఈ ప్రాంత వాసులు కోరుతున్నారు.






# ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు నిర్వహణ

**- డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ జాన్ మిల్టన్**



**భద్రాచలం టౌన్, ప్రభాతవార్త :** భద్రాచలం ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు జాతీయ సైన్స్ దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగిందని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జాన్ మిల్టన్ అన్నారు. శనివారం భద్రాచలం పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా నోబెల్ బహుమతి గ్రహీత అయిన సి.వి రామన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన అనంతరం ప్రిన్సిపాల్ మాట్లాడుతూ సి.వి రామన్ కాంతి పైన చేసిన పరిశోధనకు గాను 1930 సంవత్సరంలో నోబెల్ బహుమతి వచ్చిందని విద్యార్థులకు తెలియజేశారు. విద్యార్థులందరూ సి.వి రామన్ ను ఆదర్శంగా తీసుకొని ఉన్నతమైన స్థానానికి ఎదగాలని ఆకాంక్షి ంచారు. జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా విద్యార్థినీ విద్యార్థులు రంగోలి , వకృత్వ పోటీ, వ్యాసరచన పోటీ మరియు పోస్టర్ ప్రజెంటేషన్ పోటీలలో గెలుపొందిన విద్యార్థినీ విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సైన్స్ విభాగ వివిధ అధిపతులు ,కళాశాల ఉపాధ్యాయ బృందం మరియు విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ధ్యానం చేయండి ఆరోగ్యాన్ని కాపాడుకోండి

**- జోనల్ కోఆర్డినేటర్ ఆదిశేషు**

భద్రాచలం టౌన్, ప్రభాతవార్త :

భద్రాచలం పట్టణం మెడికల్ కాలనీ లో.హార్ట్ ఫుల్ నెస్ ధ్యాన కేంద్రం జోనల్ కోఆర్డినేటర్ అది శేషు ఆధ్వర్యంలో ఘనంగా శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయ మాట్లాడుతూ మనం మన హృదయాన్ని వింటూ లోపల నుండి కలిగే స్ఫూర్తిని అందుకునే విధంగా హృదయాన్ని మనసును. హృదయం పై ధ్యానం. ద్వారా పని చేసే పక్రియే. హార్ట్ ఫుల్ నెస్. మనం ఏ విధంగా ఆలోచిస్తే ఆ విధంగా తయారవుతాము. యద్భావం. తద్భ వతి. భగవంతుని గురించి నిరంతరం ఆలోచిస్తే ఆయనలాగే తయారవుతాము అని అన్నారు. హార్ట్ ఫుల్ నెస్ ధ్యాన ప్రయోజనాలు. మానసిక ఒత్తిడి. ఆందోళను దూరం చేస్తుంది. మానసిక శాంతి. ప్రశాంతతలను పొందుతారు. మనలో ఉండే షుగర్. బిపి కోపం సాధారణ స్థితిలోకి వస్తాయి మానసిక ఒత్తిడి తగ్గి ఆరోగ్యం చక్క పడుతుంది విద్యార్థులకు ముఖ్యంగా గ్రహ్య శక్తి. అండర్ స్టాండింగ్ కెపాసిటీ. జ్ఞాపకశక్తి అభివృద్ధి చెందుతాయి వారి నడవడికలోనూ జీవన శైలిలో ను అనుకూలమైన మార్పులు కలుగుతాయి ఇది సరళమైనది. సులభమైనది సమర్థవంత మైనది ఇంట్లోనే కూర్చొని ప్రతినిత్యం చేసుకోగలిగినది డబ్బు ఖర్చు లేదు అని ఆయన తెలిపారు. ఈ ధ్యాన కార్యక్రమంలో పాల్గొనేందుకు ఎక్కువ మంది స్త్రీలు పురుషులు తరలివచ్చారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాసరావు. బాలకృష్ణ, వాలంటీర్స్ వెంకటరమణ బాబు,వీరయ్య, రామరాజు,యు రామరాజు, సువర్ణలత,శారదా, నోడల్ కోఆర్డినేటర్. సీతామహాలక్ష్మి త్రి తదితరులు పాల్గొన్నారు.




# భద్రాద్రి అభివృద్ధిలో కలెక్టర్ పాటిల్ సేవలు అభినందనీయం

**- సమగ్ర దృష్టితో ముందుకు నడిపిన దృఢ నాయకత్వం**

**- ప్రజామమేక పరిపాలనకు కొత్త నిర్వచనం**

**- ఘనంగా వీడ్కోలు పలికిని జిల్లా యంత్రాంగం...**

**కొత్తగూడెం, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అభివృద్ధి గాథలో ఒక ప్రత్యేక అధ్యాయంగా నిలిచిన పరిపాలన అంటే జితేష్ వి. పాటిల్ నాయకత్వమే అని చెప్పాలి. 2024 జూలై 16న జిల్లా కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన ఆయన రాముని దర్శనానికి వెళ్తున్న సమయంలో బూర్గంపాడు సమీపంలో ప్రమాదం జరిగి గాయపడిన క్షతగాత్రులను ఆయన స్వయంగా తన వాహనంలో ఆసుపత్రికి తరలించి మానవత్వాన్ని చాటుకున్నారు. 26 ఫిబ్రవరి 2026 వరకు తన పదవీకాలంలో జిల్లా సమగ్రాభివృద్ధి దిశగా స్పష్టమైన విజన్‌తో ముందుకు నడిపించారు.



వ్యవసాయం, గిరిజన సంక్షేమం, యువత సాధికారత, విద్యా–ఆరోగ్య రంగాలు, పర్యావరణ పరిరక్షణ, పర్యాటకం, రహదారి మౌలిక వసతులు వంటి ప్రతి విభాగంలో సమన్వయంతో, ప్రణాళికాబద్ధంగా చర్యలు చేపట్టి అభివృద్ధిని ప్రజల దైనందిన జీవితాలకు చేరువ చేశారు. తన పరిపాలనలో పారదర్శకత, ఫలితాల ఆధారిత అమలు, ప్రజలతో మమేకం, శాఖల సమన్వయం, 24 గంటల అందుబాటు, క్షేత్రస్థాయి పర్యటనల ద్వారా ప్రత్యక్ష పర్యవేక్షణ వంటి అంశాలు ప్రత్యేక గుర్తింపును తెచ్చిపెట్టాయి. యాస్పిరేషన్ జిల్లా పురోగతిలో మూడు జాతీయ అవార్డులు గవర్నర్ చేతుల మీదుగా రాష్ట్రస్థాయి సంపూర్ణ అభి యాన్ అవార్డు, నేషనల్ జియోస్పేషియల్ ప్రాక్టీ షనర్ అవార్డు, జల సంచయ్ జల్ భాగీదారీ అవార్డులు సాధించడం ఆయన సమర్థ నాయకత్వానికి నిదర్శనంగా నిలిచింది.

**- వ్యవసాయ రంగంలో వినూత్న మార్పులు...**

రైతు కుటుంబంలో జన్మించిన పరిపాలకుడిగా రైతుల సంక్షేమాన్ని ప్రధాన లక్ష ్యంగా పెట్టుకున్నారు. మునగ సాగు, అంతర పంటలు, పెరటి కోళ్ల పెంపకం, తేనెటీగల పెంపకం, పుట్టగొడుగుల సాగు వంటి అనుబంధ వ్యవసాయ విధానాలను విస్తృతంగా ప్రోత్సహించి రైతుల ఆదాయ వనరులను విస్తరించారు. ఫామ్ పౌండ్లలో చేపల పెంపకాన్ని ప్రవేశపెట్టి సమీకృత వ్యవసాయ విధానాన్ని అమలు చేశారు. సేంద్రియ వ్యవసాయానికి ప్రాధాన్యతనిస్తూ బయోచార్ తయారీని స్వయంగా ప్రదర్శించి తక్కువ ఖర్చుతో అధిక దిగుబడులు సాధ్యమని రైతుల్లో అవగాహన కల్పించారు. వ్యవసాయాన్ని నష్టరహిత రంగంగా కాకుండా లాభదాయక రంగంగా మలచాలనే దృఢ సంకల్పంతో రైతుల్లో నూతనోత్సాహాన్ని నింపారు.

**- యువత , మహిళల సాధికారత...**

నిరుద్యోగ యువతకు వృత్తి విద్యా శిక్షణలు, ఫర్నిచర్ తయారీ యూనిట్లు,"గురు–శిష్య హస్తశిల్పి" కార్యక్రమాల ద్వారా ఉపాధి అవకాశాలు కల్పించారు. పలు ప్రైవేట్ మరియు కార్పొరేట్ సంస్థలతో భాగస్వామ్యాలు ఏర్పాటు చేసి నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించారు. మహిళా సంఘాలకు సమీకృత వ్యవసాయం, కౌజు పిట్టల పెంపకం, కూరగాయల సాగు, మేకల పెంపకం వంటి రంగాల్లో శిక్షణలు అందించి ఆర్థిక స్వావలంబన దిశగా నడిపించారు. స్వయం సహాయక సంఘాల ఉత్పత్తులకు మార్కెట్ అవకాశాలు కల్పించేందుకు ఎగ్జిబిషన్లు, మేళాలు నిర్వహించారు. మహిళా సాధికారతను కుటుంబ స్థాయి నుంచి గ్రామ స్థాయికి విస్తరించే విధంగా ప్రత్యేక కార్యాచరణ అమలు చేశారు.

**- సమీకృత వ్యవసాయ ఫార్మ్ హౌస్‌లు - రైతు కుటుంబానికి స్థిరమైన ఆర్థిక భరోసా...**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో రైతు ఆదాయం పెంపు దిశగా సమీకృత వ్యవసాయ ఫార్మ్ హౌస్‌లను ఆదర్శ నమూనాగా అభివృద్ధి చేశారు. ఒకే ప్రాంగణంలో పంటలు, పశుపోషణ, చేపల పెంపకం, కోళ్ల పెంపకం, తేనెటీగల పెంపకం వంటి విభిన్న కార్యకలాపాలను సమన్వయంతో నిర్వహించే విధానాన్ని ప్రోత్సహించి "ఒకే భూమి – అనేక ఆదాయ వనరులు" అనే భావనను ప్రజల్లో నాటారు. ఫామ్ పౌండ్లు, సేంద్రియ ఎరువుల తయారీ, కూరగాయలు వంటి సమీకరణతో ఖర్చులు తగ్గించి, సంవత్సరం పొడవునా ఆదాయం వచ్చేలా చక్రాకార వ్యవస్థను అమలు చేశారు. చిన్న, సన్నకారు రైతులకూ లాభదాయకమైన, పర్యావరణహితమైన వ్యవసాయ నమూనాగా ఈ ఫార్మ్ హౌస్‌లు జిల్లాలో స్ఫూర్తిదాయక మార్గదర్శకంగా నిలిచాయి.

**- విద్యా-ఆరోగ్య రంగాల్లో సంస్కరణలు...**

ప్రభుత్వ పాఠశాలలు, వసతి గృహాల్లో రాత్రి బస చేసి విద్యార్థుల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుని మౌలిక వసతుల మెరుగుదలకు చర్యలు చేపట్టారు. పాఠశాలల్లో కిచెన్ షెడ్, విద్యార్థుల్లో క్రీడా ప్రోత్సాహం అందించేదా అవసరమైన క్రీడా సామాగ్రి అందించారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న అంగన్వాడీ కేంద్రాల్లో విద్యుదీకరణ పనులను పూర్తి చేయించారు. మారుమూల గిరిజన ప్రాంతాల్లో వైద్య సేవల విస్తరణకు ప్రాధాన్యతనిస్తూ ఆధునిక పరికరాల సమకూర్పు, అత్యవసర వాహనాల ఏర్పాటు, వైద్య సిబ్బంది నియామకం వంటి చర్యలతో ఆరోగ్య వ్యవస్థను బలోపేతం చేశారు. ఆరోగ్య రంగంపై ప్రజల్లో విశ్వాసం పెంపొందించాలనే సంకల్పంతో జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఆదర్శప్రాయ నిర్ణయం తీసుకొని ఆయన సతీమణి ప్రభుత్వ ఆసుపత్రిలోనే మగబిడ్డకు జన్మనిచ్చారు. ప్రజలకు సమయానుకూల వైద్య సేవలు అందేలా సమగ్ర పర్యవేక్షణ చేపట్టారు.

**- గిరిజనాభివృద్ధి - సిఎస్ఆర్ సమ్మిట్...**

గిరిజన ప్రాంతాల అభివృద్ధిలో కార్పొరేట్ సామాజిక బాధ్యత (సిఎస్సార్) నిధులను సమర్థంగా వినియోగిస్తూ జిల్లా స్థాయిలో భారీ సిఎస్ఆర్ సమ్మిట్ నిర్వహించారు. పలు సంస్థలను ఒకే వేదికపైకి తీసుకువచ్చి విద్య, ఆరోగ్యం, తాగునీరు, నైపుణ్యాభివృద్ధి రంగాల్లో దీర్ఘకాల ప్రణాళికలు రూపొందించారు. ఇది గిరిజనాభివృద్ధికి కొత్త దిశానిర్దేశంగా నిలిచింది. గిరిజన ఉత్పత్తులు నాయక పోడు మాస్క్ దేశవ్యాప్త గుర్తింపు ప్రత్యేక కృషి చేశారు.

**- ఖనిజ సంపదకు శాస్త్రీయ దిశ - భూవిజ్ఞాన కేంద్రంగా భద్రాద్రి...**

ఔజిల్లాలో సమృద్ధిగా ఉన్న ఖనిజ సంపద, భౌగోళిక వైవిధ్యంపై సమగ్ర అధ్యయనం జరిపించి, భూవిజ్ఞాన పరిశోధనలకు భద్రాద్రి అనుకూల కేంద్రంగా అభివృద్ధి చెందగలదని ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లారు. భూగర్భ వనరులు, ఖనిజ నిల్వలు, జలవనరులు, వాతావరణ మార్పులపై లోతైన పరిశోధనలకు అవసరమైన సహజ వాతావరణం జిల్లాలో ఉన్నదని స్పష్టమైన ప్రతిపాదనలు సమర్పించారు. ఈ దూరదృష్టి ఫలితంగా డాక్టర్ మన్మోహన్ సింగ్ ఎర్త్ సైన్సస్ యూనివర్సిటీ స్థాపనకు మార్గం సుగమమై, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాను భూ విజ్ఞాన విద్యా–పరిశోధనల జాతీయ స్థాయి కేంద్రంగా తీర్చిదిద్దే దిశగా కీలక ముందడుగు పడింది. ఇది జిల్లా అభివృద్ధికి దీర్ఘకాల శాస్త్రీయ పునాది ఏర్పరిచిన మైలురాయిగా నిలిచింది.

**- పర్యావరణ పరిరక్షణలో "భద్రాద్రి మోడల్"...**

ఇంకుడు గుంతల ఉద్యమం, ఔషధ మొక్కల నాటకం, సీడ్ బ్యాంకుల ఏర్పాటు వంటి కార్యక్రమాలతో "భద్రాద్రి మోడల్"ను రూపుదిద్దించారు. పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాల్లో పర్యావరణ చైతన్య కార్యక్రమాలు నిర్వహించి ప్రజల్లో బాధ్యతాభావం పెంపొందించారు. ఈ కార్యక్రమం దేశవ్యాప్తంగా ప్రశంసలు అందుకుంది.

**- పర్యాటకాభివృద్ధి - భద్రాద్రి ఖ్యాతి...**

దక్షి ణ అయోధ్యగా పేరుగాంచిన భద్రాచలంలో ప్రతి ఆదివారం నదీహారతి కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించడానికి శ్రీకారం చుట్టారు . శ్రీరామనవమి ముక్కోటి మహోత్సవాల సందర్భంగా పటిష్ట ప్రణాళికలు అమలు చేసి భక్తులకు సౌకర్యాలు కల్పించారు. ఏరు ది రివర్ ఫెస్టివల్, కిన్నెరసాని రివర్ వాక్ , శ్రీనివాస గుట్ట ట్రెక్కింగ్, బెండలపాడు ఫారెస్ట్ వాక్ వంటి పర్యాటక ప్రదేశాలను మీడియా ద్వారా బాహ్య ప్రపంచానికి తెలియజేసి జిల్లాను పర్యాటకపరంగా ముందుకు నడిపించారు.

**- క్రీడా ప్రోత్సాహంతో యువతలో స్ఫూర్తి...**



జిల్లాలోని క్రీడాకారుల అభివృద్ధికి విశేష ప్రాధాన్యతనిస్తూ ఆధునిక క్రీడా సౌకర్యాల ఏర్పాటు, మైదానాల అభివృద్ధి, అవసరమైన క్రీడా సామాగ్రి సమకూర్పులో ప్రత్యేక కృషి చేశారు. గ్రామీణ యువతలో క్రీడాస్ఫూర్తిని పెంపొందించేందుకు రాష్ట్ర స్థాయి, జాతీయ స్థాయి కబడ్డీ పోటీలను విజయవంతంగా నిర్వహించి ప్రతిభావంతులైన క్రీడాకారులకు వేదిక కల్పించారు. పాఠశాలలు, కళాశాలల స్థాయిలో క్రీడా ప్రోత్సాహక కార్యక్రమాలు చేపట్టి యువతలో శారీరక దారుఢ్యం, క్రమశిక్షణ, పోటీ భావనలను పెంపొందించే దిశగా సమగ్ర చర్యలు అమలు చేశారు.

**- రహదారి మౌలిక వసతుల బలోపేతం...**

రహదారులపై గుంతల సమస్యను శాశ్వత పరిష్కార దిశగా తీసుకెళ్లేందుకు కోల్డ్ మిక్స్ సాంకేతికతను ప్రవేశపెట్టారు. వర్షాకాలంలో కూడా తక్షణ మరమ్మతులు చేపట్టే విధంగా దశలవారీ ప్రణాళిక అమలు చేసి ప్రధాన, గ్రామీణ రహదారులను వేగంగా పునరుద్ధరించారు.

**- బ్రిక్స్ ఛాలెంజ్" - తక్కువ ఖర్చుతో నిర్మాణ విప్లవం...**

తక్కువ ఖర్చుతో ప్రహరీ గోడల నిర్మాణానికి ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషిస్తూ "బ్రిక్స్ ఛాలెంజ్" కార్యక్రమాన్ని ప్రవేశపెట్టారు. స్థానిక మట్టితో ఇటుకల తయారీని స్వయంగా ప్రదర్శించి యువతను భాగస్వాములుగా మార్చారు. భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానంలో జైశ్రీరామ్ నామంతో ఇటుకల తయారీకి శ్రీకారం చుట్టారు. పర్యావరణ హిత పద్ధతిలో మట్టి ఇటుకలతో నిర్మాణం సాధ్యమని నిరూపించి ఖర్చు తగ్గింపుతో పాటు స్వయం ఉపాధి అవకాశాలను సృష్టించారు.

**- ప్రతిష్టాత్మక కార్యక్రమాల విజయవంతమైన నిర్వహణ...**

జిల్లాలో ఇందిరమ్మ ఇండ్ల పథకం ప్రారంభోత్సవం, సీతారామ బహుళార్థక ప్రాజెక్ట్ జాతికి అంకితం, ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశాలు, డాక్టర్ మన్మోహన్ సింగ్ ఎర్త్ సైన్సెస్ యూనివర్సిటీ ప్రారంభోత్సవం వంటి కార్యక్రమాలను సమర్థంగా నిర్వహించారు. అలాగే శ్రీరామనవమి, ముక్కోటి మహోత్సవాలు, మున్సిపల్, పంచాయితీ ఎన్నికలు సమన్వయంతో విజయవంతంగా నిర్వహించి జిల్లా పరిపాలన సామర్థ్యాన్ని చాటిచెప్పారు.

**- డ్రోన్ సాంకేతికతతో వేగవంతమైన వరద సహాయం**

వర్షాకాలంలో గోదావరి రివర్ ఉప్పొంగి లోతట్టు ప్రాంతాలు ముంపుకు గురైన సందర్భాల్లో డ్రోన్ సాంకేతికతను వినియోగించి చిక్కుకుపోయిన బాధితులకు ఆహార పొట్లాలు, తాగునీటి సాచెట్లు మరియు అత్యవసర సరఫరాలను నేరుగా గాల్లో నుంచి దించి అందించి, వరదల సమయంలో సమయానుకూల సహాయక చర్యలు చేపట్టడం విశేషంగా నిలిచింది. ఉపాధి హామీ పథకం పనులు ల్లో పాల్గొని తాను కూడా కూలీగా పనులు చేసి ఆదర్శంగా నిలిచారు. జిల్లా అభివృద్ధికి అంకితభావంతో సేవలందించిన జితేష్ వి . పాటిల్ ప్రస్తుతం తెలంగాణ సౌతేర్న్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ లిమిటెడ్ సీఎండీగా బాధ్యతలు స్వీకరించారు. విద్యుత్ రంగంలో సాంకేతిక ఆధునీకరణ, వినియోగదారులకు మెరుగైన సేవలు, పారదర్శక నిర్వహణ వంటి అంశాల్లో కూడా ఆయన కొత్త ప్రమాణాలు నెలకొల్పుతారనే విశ్వాసం వ్యక్తమవుతోంది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అభివృద్ధి చరిత్రలో జితేష్ వి. పాటిల్ పరిపాలన ఒక స్ఫూర్తిదాయక అధ్యాయంగా చిరస్థాయిగా నిలిచిపోతుంది. ప్రజల హృదయాల్లో నిలిచే పరిపాలకుడిగా ఆయన సేవలు ఎల్లప్పుడూ గుర్తుండిపోతాయి.

## యుటిఎఫ్ మండల కమిటీ ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నికైన మున్సిపల్ ఛైర్మన్‌కు సన్మానం

**కల్లూరు, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త:** నూతనంగా ఎన్నికైన మున్సిపల్ ఛైర్మన్ ధరావత్ మోహన్ నాయక్ ని టిఎస్ యుటిఎఫ్ మండల కమిటీ అభినందిస్తూ చిరు సన్మానం చేయడం జరిగింది. కల్లూరు మున్సిపాలిటీ పరిధిలో పాఠశాల అభివృద్ధికి సహాయ సహకారాలు అందించాలని కోరడం జరిగింది. వారు కూడా పాఠశాలల అభివృద్ధిలో నా సహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటాయని తెలియజేస్తూ ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి అందరు కృషి చేయాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కే.విజయ్ కుమార్, మండల అధ్యక్షులు రాయల నాగేశ్వరరావు , జి సుధీర్ మండల ఉపాధ్యక్షులు జి సుజాత , మహిళా ఉపాధ్యాయులు వి నాగమణి , సిహెచ్ సరస్వతి , ఎం జ్యోతి , ఎం కళ్యాణి , జి తిరుపతమ్మ , కే నవ్య . కమిటీ సభ్యులు బి రాంబాబు , బి లక్ష్మణ్ , ఏ రాజు, సీనియర్ కార్యకర్తలు చావా నవీన్ , టి రాంబాబు , జి వెంకయ్య , వై అప్పారావు , ఏ చక్రవర్తి , పి శ్రీనివాస్ రెడ్డి , కే రాధాకృష్ణ , బి శ్రీను , వై నాగరాజు , ఎస్ అప్పారావు , ఎస్ ఆంజనేయులు పాల్గొన్నారు. అందరికీ టీఎస్ యుటిఎఫ్ తరఫున హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.



## పంచాయతి అభివృద్ధికి ప్రత్యేక కృషి...

**- అన్ని వార్డుల్లో పర్యటించిన సర్పంచ్ అజ్మీర లైలా**

లక్ష్మీదేవిపల్లి, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త: లక్ష్మీదేవిపల్లి మండలం ప్రశాంతినగర్ గ్రామ పంచాయతీలో సర్పంచ్ అజ్మీర లైలా గ్రామంలోని వీధి వీధి తిరుగుతూ ప్రజల సమస్యలను స్వయంగా తెలుసుకుంటున్నారు. తాగునీరు, డ్రైనేజీ, విద్యుత్, రహదారుల వంటి సమస్యలపై స్థానికులతో మాట్లాడి వెంటనే పరిష్కార చర్యలు చేపట్టాలని చరవాణి ద్వారా సంబంధిత అధికారులకు సూచించారు. గ్రామ అభివృద్ధే లక్ష్యంగా ప్రజలతో నేరుగా మమేకమై సమస్యల పరిష్కారానికి కృషి చేయడం అభినందనీయమని పలువురు పేర్కొన్నారు.








## హామీలు ఏవని అడిగితే చితకబాదిన కాంగ్రెస్ గుండాలు...

**- రేగళ్ల పెద్ద తండా పంచాయతీలో కాంగ్రెస్ పార్టీ హల్చల్**

**- పోలీసులను ఆశ్రయించిన బాధితుడు**

లక్ష్మీదేవిపల్లి, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త: పంచాయతీ అభివృద్ధితో ప్రజలకు ఇచ్చిన హామీలు ఏవని అడిగినందుకు వ్యక్తిని చితకబాదిన సంఘటన మండలంలోని రేగళ్ల పెద్ద తండా పంచాయతీలో జరిగింది. సర్పంచ్ ఎన్నికల సందర్భంగా మండలంలోని రేగళ్ల పెద్దతండ పంచాయతీ ప్రజలకు ప్రస్తుతం గెలిచిన సర్పంచ్ ఇచ్చిన హామీలను నెరవేర్చాలని... ఇప్పటి వరకు ఒక హామీ కూడా నెరవేర్చకుండా ఎందుకు మేనిఫెస్టో విడుదల చేయాలని ప్రశ్నించినందుకు సర్పంచ్ అనుచరులు, కాంగ్రెస్ గుండాలు దాడికి పాల్పడి బానోత్ శ్రీను అనే వ్యక్తిపై దాడికి పాల్పడ్డారు. ఇప్పుడు ఈ విషయం మండల వ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. పెద్దతండ సర్పంచ్ లావణ్య పూర్ణ చందూలాల్ ఎన్నికల ముందు చెప్పినట్లు ఏవి చేయడం లేదంటూ అదే పంచాయతీకి చెందిన బానోత్ శ్రీను అనే వ్యక్తి నిలదీశాడు. ఖిఖిపంచాయతీ భవనం స్థలం ఇస్తానని చెప్పారు... ఇప్పటివరకు స్థలం లేదు స్టేట్మెంట్ మాత్రమూ లేదు... అదే విధంగా డ్వాక్రా మహిళలకు ఆఫీస్ కడతానని చెప్పారు..



ఇంకా చెట్టు నీడని వాళ్ళ ఆఫీసు కొనసాగిస్తున్నారు... పెళ్లి అయితే కానుకలని నమ్మబలికారు... ప్రజలకు కానుకలే కాదు కనీసం గౌరవం కూడా ఇవ్వడం లేదు.? ఎవరి ఇంట్లో అయిన మరణం జరిగితే 5000 సహాయం చేస్తానని అన్నారు... బాధలో ఉన్న కుటుంబాలకు ఓదార్పు మాట కూడా లేదు.. ప్రతి రైతుకి ప్రతి ఎకరానికి హక్కు పత్రం తెప్పిస్తా... గల్లి నుంచి ఢిల్లీ దాకా పోరాటం చేస్తా అని చెప్పిన సదర సర్పంచ్ గల్లీ దాటలేదు కానీ... ఢిల్లీ మాటే దూరం... పోరాటం చేయలేదు ప్రజలే పోరాడే పరిస్థితి వచ్చింది... హక్కు పత్రం ఇవ్వలేదు రైతుల్ని హక్కు లేకుండా వదిలేశాడుఖిఖి అనే మాటలు మాత్రం వీరుడు పనిలో మాత్రం జీరో హామీలో పులి పాలనలో పిల్లి అంటూ... ప్రస్తుత సర్పంచ్ పనితీరును నిలదీశాడు. దీంతో సర్పంచ్ అనుసరులు అతనిపై దాడికి పాల్పడ్డారు. దీనిపై బాధితుడు లక్ష్మీదేవిపల్లి పోలీసులను ఆశ్రయించి ఫిర్యాదు చేసాడు.

## ఫస్ట్ ఎయిడ్, ఫైర్ ఫైటింగ్‌పై పూర్తి స్థాయి అవగాహన అవసరం...

**- ముగిసిన ఫస్ట్ ఎయిడ్, ఫైర్ ఫైటింగ్ శిక్షణా తరగతులు**

కొత్తగూడెం, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త:



ఈనెల 23 నుండి 38 మంది సెక్యూరిటీ సిబ్బందికి వారం రోజులపాటు జరిగిన 39వ బ్యాచ్ ఫస్ట్ ఎయిడ్ ఫైర్ ఫైటింగ్ శిక్షణా తరగతుల ముగింపు కార్యక్రమానికి ఏరియా సెక్యూరిటీ అధికారి/ ట్రైనింగ్ అధికారి యం. డి జాకీర్ హుస్సేన్ పాల్గొన్నారు. యస్ పి.సి. ట్రైనింగ్ సెంటర్, కొత్తగూడెం లో జరిగిన ముగింపు సభలో ఆయన మాట్లాడుతూ... ప్రతి యూనిఫాం సిబ్బందికి ఫస్ట్ ఎయిడ్, ఫైర్ ఫైటింగ్‌పై పూర్తి స్థాయి అవగాహన అవసరమని, అందులో భాగంగా యస్ పి.సి. విభాగములో ప్రతి సెక్యూరిటీ సిబ్బందికి ఫస్ట్ ఎయిడ్, ఫైర్ ఫైటింగ్‌పై శిక్షణనివ్వడం జరుగుతుందని, తద్వారా సెక్యూరిటీ సిబ్బంది పనితీరు గణనీయంగా మెరుగు పడిందని, వారం రోజుల శిక్షణా కాలంలో ఫస్ట్ ఎయిడ్ మరియు ఫైర్ ఫైటింగ్‌లోని అన్ని అంశాలపై బోధించడం జరిగినదని, అందుకోసం మెయిన్ హాస్పిటల్, మైన్స్ రెస్క్యూ స్టేషన్, మరియు భద్రాద్రి కొత్తగూడెం ఫైర్ స్టేషన్ నుండి ఫ్యాకల్టీని తీసుకోవడం జరిగినదని, మనకు ఫస్ట్ ఎయిడ్ పై అవగాహన ఉంటే మన తోటి వారు ఆపదలో ఉన్నప్పుడు డాక్టర్ వద్దకు తీసుకు వెళ్ళే లోపు వారి ప్రాణాలను కాపాడవచ్చునని, మరియు మనం పని చేయు ప్రదేశాలలో అగ్ని ప్రమాదం సంభవించినపుడు వాటిని నివారించి సింగరేణి ఆస్తులను పరిరక్షించగలమని, మెరుగైన వృత్తి నైపుణ్యంతో, క్రమశిక్షణతో, నీతినిజాయితీతో, అంకితభావంతో విధులు నిర్వహిస్తూ సమాజాభివృద్ధికై సెక్యూరిటీ సిబ్బంది అందరూ పాటుపడాలని తెలిపారు. శ్రీ జ్యోతి అనాథ వృద్ధుల శరణాలయ నిర్వాహకులకు సెక్యూరిటీ సిబ్బందిచే నిత్యావసర సరుకులను వితరణ గావించారు. కోర్స్ లో ఉత్తమ ప్రతిభ కనబరచిన కె.కుమార్, యం.శివనారాయణ కు బహుమతి ప్రదానం గావించారు. ట్రైనింగ్ ఇన్‌స్పెక్టర్ నారాయణ రెడ్డి వందనసమర్పణ చేసారు.



## త్రివేణి సరస్వతి క్యాంపస్లో ఘనంగా జ్ఞాన్ టు గెలాక్సీ

**- ఆకట్టుకున్న ప్రదర్శనలు...**

లక్ష్మీదేవిపల్లి, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త:



స్థానిక త్రివేణి సరస్వతి క్యాంపస్లో జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా విద్యార్థుల మేధస్సుకు పదును పెట్టే విధంగా నిర్వహించిన జ్ఞాన్ టు గెలాక్సీ సైన్స్ ఎక్స్ పో శనివారం అత్యంత వైభవంగా జరిగింది. విద్యార్థులలో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీసేందుకు ఏర్పాటు చేసిన ఈ ప్రదర్శన సందర్శకులను విశేషంగా ఆకట్టుకుంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మాజీ సైన్స్ అధికారి (రిటైర్డ్) సరస్వతి చలపతి రాజు విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన సర్.సి.వి.రామన్ చిత్రపటానికి పూలమాలను అర్పించి అంజలి ఘటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఇలాంటి సైన్స్ ఎక్స్పో లు విద్యార్థులలో శాస్త్రీయ దృక్పథాన్ని, పరిశోధనా శక్తిని,



పెంపొందిస్తాయి అని కొనియాడారు. నేటి విద్యార్థులే రేపటి శాస్త్రవేత్తలని చిన్నతనం నుంచే ప్రయోగాలు చేయడం వలన సైన్స్ పై పట్టువస్తుందని ఆయన సూచించారు. ఈ సందర్భంగా డైరెక్టర్లు గొల్లపూడి వీరేంద్ర చౌదరి, జగదీష్ మాట్లాడుతూ... నాణ్యమైన విద్యతో పాటు, ప్రాక్టికల్ నాలెడ్జ్ను అందించడమే తమ సంస్థ లక్ష్యమని తెలిపారు. ప్రతి విద్యార్థి సర్.సి.వి. రామన్ ని ఆదర్శంగా తీసుకొని పరిశీలన, ప్రయోగ దృక్పథాన్ని పెంపొందించుకోవాలని తెలిపారు.

**- ఆకట్టుకున్న ప్రదర్శనలు...**

ఖగోళశాస్త్రం, పర్యావరణ పరిరక్షణ, రోబోటిక్స్ మరియు ఆధునిక సాంకేతికతపై విద్యార్థులు అద్భుతమైన ప్రాజెక్టను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో సి.ఆర్.ఓ. కాట్రగడ్డ మురళీ కృష్ణ, ప్రిన్సిపాల్ శ్రీనివాస్ సింగ్, నేతాజీ, వైస్ ప్రిన్సిపాల్ సౌజన్య, వి.సూర్యనారాయణ మూర్తి, ఉపాధ్యాయ బృందం మరియు పెద్ద సంఖ్యలో విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొని విద్యార్థుల ప్రతిభను స్వయంగా వీక్షించారు. తమ పిల్లలోని సృజనాత్మకతను ప్రోత్సహిస్తున్న పాఠశాల యాజమాన్యాన్ని తల్లిదండ్రులను అభినందించారు.

## అంకుటిత దీక్షతో చదువుకుని పై స్థాయికి ఎదగాలి...

**- మండల విద్యాశాఖ అధికారి ఏ శ్రీరామ్మూర్తి**

పాల్వంచ టౌన్, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త: ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే పేద విద్యార్థులు అందరూ కూడా అంకుటిత దీక్షతో చదువుకుని పై స్థాయికి ఎదగాలని ఆ స్కూల్స్ కి ఆ పాఠశాలలకు మంచి పేరు ప్రతిష్టలు తీసుకొని రావాలని పాల్వంచ మండల విద్యాశాఖ అధికారి ఏ శ్రీరామ్మూర్తి కోరారు. పాల్వంచ మండలంలోని జగన్నాధపురం ప్రాథమిక పాఠశాలలో శనివారం జరిగిన కాంప్లెక్స్ స్థాయి బాలమేళా 2026 కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు.. పాఠశాలల్లోనే ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య అందుతున్నదని దీన్ని పేద విద్యార్థులు సద్వినియోగం చేసుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అన్నారు.. ఈ సందర్భంగా కాంప్లెక్స్ పరిధిలోని 18 పాఠశాలలకు నుంచి 1వ తరగతి నుంచి 5 వ తరగతి వరకు130 మంది



విద్యార్థులు పాల్గొన్నారు. విద్యార్థులకు తరగతి వారీగా సామర్థ్యాలపై పరీక్షలు నిర్వహించారు. అత్యంత నైపుణ్యత కనబరిచిన విద్యార్థులకు మొదటి, రెండు, మూడు బహుమతులను అందించారు. బాలమేళా సందర్భంగా ఆయా పాఠశాల నుంచి వచ్చిన విద్యార్థులు ఆటపాటలతో అలరింపజేశారు.ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ అసిస్టెంట్ సెక్రెటరీ బి శ్రీనివాసరావు ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు లత, సీఆర్పి శ్రీనివాస్ రావు, పిఆర్పీలు రమేష్, గీత తదితరులు పాల్గొన్నారు.

## హమాలీ కాలనీలో వీధి దీపాలు ఏర్పాటు

లక్ష్మీదేవిపల్లి, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త:



లక్ష్మీదేవిపల్లి మండలం హమాలికాలనీ గ్రామపంచాయతీలో సర్పంచ్ గుగులోత్ ప్రేమిందర్ నాయక్ ఆధ్వర్యంలో శనివారం వీధి దీపాలు ఏర్పాటు చేసారు. పంచాయతీ సమస్యల పరిష్కారం కోసం సర్పంచ్ చర్యలు తీసుకుంటున్నారు. నూతనంగా ఏర్పాటు చేసిన కరెంటు పోల్స్ పై వీధి దీపాలు ఏర్పాటు చేయించారు. గ్రామంలో పూర్తిగా వెలుగును నింపేలా వీధిలైట్లు వేయడం జరుగుతుందని తెలిపారు. హమాలికాలనీ గ్రామపంచాయతీ ఉప సర్పంచ్ తాళ్లపల్లి రాజు, వార్డు సభ్యులు, పంచాయతీ సెక్రెటరీ పాల్గొన్నారు.

# స్టెమ్‌స్పార్క్ రెజొనెన్స్‌లో నేషనల్ సైన్స్ డే వేడుకలు



**ఖమ్మం విద్యా విభాగం ఫిబ్రవరి 28, ప్రభాతవార్త:**
స్థానిక శ్రీనగర్‌కాలనీలోని స్టెమ్‌స్పార్క్ రెజొనెన్స్ స్కూల్‌లో జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా ఇంజీనియస్2026 వేడుకలు అట్టహాసంగా జరిగాయి. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన డా. సునీల్‌కుమార్ జంగాల, స్కూల్ డైరెక్టర్ కొండా శ్రీధర్ రావు పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. విద్యార్థి దశనుండే సైన్స్ పట్ల అవగాహన కలిగి నూతన ఆవిష్కరణలకు సిద్ధం కావాలని 1928 ఫిబ్రవరి 28న రామన్ ఎఫెక్ట్ కనుగొన్న సందర్భంగా నేషనల్ సైన్స్ డే గా జరుపుకుంటున్నామని 1930లో సర్.సి.వి.రామన్ భౌతికశాస్త్రంలో రామన్ ఎఫెక్ట్ ఆవిష్కరణకు నోబెల్ బహుమతి పొందినారని తెలియజేశారు. స్కూల్ డైరెక్టర్ కొండా శ్రీధర్‌రావు మాట్లాడుతూ .. ఈ సంవత్సరంగా "వికసిత భారత్ నిర్మాణంలో మహిళా శాస్త్రవేత్తలు" అనే థీమ్‌ను విద్యార్థులకు వివరించడం జరిగినది విజ్ఞాన శాస్త్రం సాంకేతికత ఆవిష్కరణలో విద్యార్థులు కీలకం కావాలని ఆకాంక్షి ంచారు. .

# విద్యార్థి కేంద్రీకృత దార్శనిక విద్యను అందించడం హార్వెస్ట్ అభిమతం

**- కరస్పాండెంట్ రవిమారుత్**

**- అట్టహాసంగా హార్వెస్ట్ స్ప్రింగ్ లీఫ్ వార్షికోత్సవ వేడుకలు**



**ఖమ్మం విద్యా విభాగం ఫిబ్రవరి 28, ప్రభాతవార్త:**
హార్వెస్ట్ స్ప్రింగ్ఫ్ పాఠశాలలో 4వ వార్షికోత్సవ వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ప్రత్యేక అతిధులుగా ఏదులాపురం చైర్పర్సన్ పోకబత్తిని అనిత, వైస్ చైర్మన్ తమ్మినేని నవీన్ , ఎం.సీ. క్యాన్ టెక్నాలజీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ కె. శ్రీనివాసరావు, హార్వెస్ట్ విద్యాసంస్థల కరస్పాండెంట్ పి.రవిమారుతో , డైరెక్టర్ ఆర్. పార్వతీ రెడ్డి , పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంపు కార్యాలయ అధికారి దయాకర్ రెడ్డి విచ్చేసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.విద్యాసంస్థల కరస్పాండెంట్ పి. రవి మారుత్ మాట్లాడుతూ... తరగతి గది విద్యార్థి జీవితంలో మొదటి ప్రయోగశాల. ఇక్కడే అతను ప్రశ్నించడం నేర్చుకుంటాడు. తప్పులు చేయడం నేర్చుకుంటాడు, వాటినుంచి మళ్లీ నిలబడటం నేర్చుకుంటాడు అని అన్నారు.ఏదులాపురం చైర్పర్సన్ పోకబత్తిని అనిత మాట్లాడుతూ.. సుదూర ప్రాంతాలకు విద్యార్థులు వెళ్ళకుండా తమ గ్రామీణ ప్రాంతానికి చేరువలోనే విద్యార్థులకు పూర్తిస్థాయి క్రీడా వసతులతో పాటు, సి.బి.ఎస్.ఇ. విద్యను అందించడం ఎంతో అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో స్ప్రింగ్ఫ్ ప్రిన్సిపల్ బి.రవిశంకర్ , (ప్రైమరీ హెచ్, ఎం. మల్లెం ప్రీతి, ప్రీ ప్రైమరీ ఇంచార్జ్ వి. చందన , జె. యాకయ్య,. అడ్మిన్ వి.సరస్వతి , ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# అగ్రస్థానంలోకి చేరిన ఏకైక విద్యా సంస్థ ప్రియదర్శిని

**- కాకతీయ యూనివర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య రామచందర్ రావు**

**- ఉత్సాహంగా ప్రియదర్శిని రజతోత్సవ వేడుకలు**



**ఖమ్మం విద్యా విభాగం ఫిబ్రవరి 28 ప్రభాతవార్త:**
సంకల్ప బలం ఉంటేనే రెండున్నర దశాబ్దాలు సంస్థ నడపగలరని అటువంటి అరుదైన ఘనత సాధించిన ప్రియదర్శిని విద్యా సంస్థలకు అభినందనలని కార్యక్రమానికి విచ్చేసిన అతిధులు అన్నారు.వేలాది మంది విద్యార్థులకు జీవితాన్ని, భవిష్యత్ ఇచ్చిన ప్రియదర్శిని స్వర్ణోత్సవం జరుపుకోవాలని ఆకాంక్షించారు.. విద్యారంగంలో మార్పులకు అనుగుణంగా తనను తాను మార్చుకుంటూ తెలంగాణ రాష్ట్రంలో గల డిగ్రీ, ఇంజనీరింగ్ విద్యారంగంలో అత్యున్నత స్థాయికి చేరుకోగలిగిందని కాకతీయ యూనివర్సిటీ చరిత్రలో 64 ర్యాంకులు సాధించిన ఏకైక ప్రైవేట్ డిగ్రీ కళాశాల ప్రియదర్శిని అని కాకతీయ యూనివర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య వి.రామచందర్ రావు అన్నారు. కాలంతో వచ్చిన మార్పులను త్వరితగతిన అర్థం చేసుకుని తనను తాను అగ్ర స్థానంలో ఉంచుకుంటూ ప్రకాశిస్తున్న ప్రియదర్శినికి రజతోత్సవ శుభాకాంక్షలు అన్నారు. ప్రముఖ విద్యావేత్త మధు విద్యాలయం చైర్మన్ మల్లెంపాటి వీరభద్రం మాట్లాడుతూ తన శిష్యుడైన నవీన్ ను చూస్తే ఎప్పటికీ గర్వపడతానని ప్రియదర్శిని ఎదుగుదలను మొక్క నుండి చూస్తున్నానని ఈ రోజు మహా వృక్షంగా నిలబెడి తెలుగు రాష్ట్రాల్లో మేరునగ శిఖరంగా నిలబడిందని అన్నారు.దేశ విదేశాలలో స్థిరపడి అత్యున్నత శిఖరాలకు చేరుకోవటం అత్యంత ఆనందించే విషయమని మరో మైలురాయిని చేరుకోవటానికి అందరి ఆశీస్సులు కావాలని ప్రియదర్శిని విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ కాటేపల్లి నవీన్ బాబు అన్నారు. ప్రత్యేక అతిథిగా విచ్చేసిన నీహారిక కొణిదెల మాట్లాడుతూ ఖమ్మం విద్యార్థుల జోష్ అద్భుతంగా ఉందని ఇదే విధంగా తన సినీ ప్రయాణాన్ని ఆశీర్వదించాలని అన్నారు సినీ గాయకులు ప్రవీణ్ కుమార్, గాయత్రీ దేవి ఆలపించిన పాటలతో ప్రాంగణం దద్దరిల్లింది.ఈ కార్యక్రమంలో ప్రముఖ కవి, విద్యావేత్త మువ్వా శ్రీనివాసరావు , కన్వీనర్ అట్లూరి వెంకటరమణ, ప్రెసిడెంట్ కె.అప్పారావు, ప్రిన్సిపాల్స్ డాక్టర్ బి.గోపాల్, రంగారావు,రామారావు,డా నయూం పాషా తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పథకంలో జరిగిన అవినీతిపై చర్యలు చేపట్టాలి

**- ఆదివాసి సంఘాల ఐక్యవేదిక డిమాండ్**

**దుమ్ముగూడెం . ప్రభాతవార్త :** గ్రామీణ ఉపాధి హామీ పథకంలో జరిగిన ఒక కోటి 35 లక్షల రూపాయల నిధులు గోల్ మాల్ పై శనివారం దుమ్ముగూడెం మండల పరిషత్తు సమావ్నేశ మందిరంలో జరిగిన 15వ సామాజిక తనిఖీ ప్రజా వేదికలో సామాజిక తనిఖీ అధికారులను దుమ్ముగూడెం మండల ఆదివాసి సంఘాల ఐక్య కార్యాచరణ కమిటీ నాయకులు నిలదీశారు ఈ మేరకు 13వ 14వ మండల సామాజిక తనిఖీలలో దుమ్ముగూడెం మండలంలో జరిగిన ఉపాధి హామీ పనులలో ఒక కోటి 35 లక్షల రూపాయలు లెక్కలు చూపలేదని నిధులు దుర్వినియోగం జరిగాయని అప్పటి సామాజిక తనిఖీ అధికారులు నిగ్గు తేల్చారని నేటి సామాజిక తనిఖీ సమావేశంలో నిధులు దుర్వినియోగంపై సమాధానం చెప్పాలని దీనికి సంబంధించిన అధికారులపై ఏ చర్యలు తీసుకున్నారో తెలపాలని దీనికి సంబంధించి ఆదివాసి మహిళ ఉపాది హామీ పథకం టెక్నికల్ అసిస్టెంట్ ని సస్పెండ్ చేయడానికి ఆ నెపం ఆమెపై నెట్టడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆ నిర్ణయాన్ని వెంటనే నిలిపివేయాలని డిమాండ్ చేశారు ఈ సందర్భంగా ఒక వినతి పత్రాన్ని సామాజిక తనిఖీ అధికారులకు అందించారు ఆదివాసి సంఘాల నాయకులు నిధులు అవినీతిపై నిగ్గు తేల్చాలని పట్టు పట్టడంతో 30 నిమిషాల పాటు సామాజిక తనిఖీ చర్చను నిలుపుదల చేశారు దీనికి సామాజిక తనిఖీ అధికారి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అడిషనల్ డ్వామా పిడి సమాధానం చెబుతూ దానికి సంబంధించిన ఫైల్స్ గత మూడు సంవత్సరాలుగా హైదరాబాద్ కమిషనరేట్ లో ఉన్నాయని ఇది కలెక్టర్ దృష్టిలో ఉందని దీని సంగతి వారు చూసుకుంటారని బాధ్యతారహితంగా సమాధానం చెప్పినట్లు ఆదివాసీ నాయకులు ఆరోపిస్తున్నారు ఒక కోటి 35 లక్షలు రూపాయల దుర్వినియోగంపై సమాధానం చెప్పాకే 15వ సామాజిక తనిఖీ గురించి చర్చించాలని నాయకులు పట్టుపట్టారు ఉపాది పథకం నిధులు కోటి 35 లక్షల రూపాయలను కాజేసిన అధికారులను సస్పెండ్ చేసి నిధులు రికవరీ చేయాలని డిమాండ్ చేశారు అధికారులు ఈ విషయంపై చర్యలు తీసుకోక పోతే మరో 10 రోజులలో మండల వ్యాప్తంగా ప్రజలను సమీకరించి మండల పరిషత్ కార్యాలయం ముందు మహాధర్నా కార్యాలయం ముట్టడి కార్యక్రమం చేపట్టనున్నట్లు హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ఆదివాసి సంఘాల ఐక్య కార్యాచరణ వేదిక నాయకులు కొమరం దామోదర్ రావు సరియం కోటేశ్వరరావు, సోంది మల్లు దొర, సిపిఐ ఎంఎల్ పార్టీ నాయకులు సాయన్న, సర్పంచులు వాగే ఖాదర్ బాబు, కురుసం రవి , శ్యామల రవి వర్మ, సరియం, రాజమ్మ, పాయం వెంకటేష్,తదితరులు పాల్గొన్నారు.




# ఎస్సీ సబ్ ప్లాన్ కింద 68 లక్షలతో సిసి రోడ్లు పనులకు శంకుస్థాపన్న

**- తూటికుంట్ల గ్రామ సర్పంచ్ లక్ష్మీ నరసయ్య**

**బోనకల్, ప్రభాతవార:** మండల పరిధిలోని తూటికుంట్ల గ్రామంలో ఎస్సీ



సప్లై నిధుల కింద 68 లక్షల రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసింది ఆ నిధుల కింద గ్రామంలో అంతర్గః రోడ్ల పనులను ప్రారంభించారు అనంతరం గ్రామ సర్పంచ్ తుళ్లూరు లక్షి ్మ నరసయ్య మాట్లాడుతూ నిధులను మంజూరు చేసిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి మరియు ఉప ముఖ్యమంత్రివర్యులు మల్లు భట్టి విక్రమార్కకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ కంచర్ అచ్చయ్య, వార్డ్ మెంబర్లు ఝాన్సీ, లక్షి ్మ,సుందరమ్మ ,లక్షి ్మ, ప్రవీణ్ చిన్నప్ప, సురేందర్ ,శ్రీను ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

# సిపిఎం కు అంకితభావంగా పనిచేసిన బండారు వెంకటేశ్వర్లు

**- బండారు ఆశయాలను ముందుకు తీసుకె ళ్లడమే నిజమైన నివాళి**

**- సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంబి నర్సా రెడ్డి**

**బూర్గంపహాడ్, ప్రభాతవార్త:**



సిపిఎం కు మాజీ మండల కార్యదర్శి, పార్టీ సీనియర్ నాయకులు,అమర జీవి బండారు వెంకటేశ్వర్లు అంకిత భావంతో పనిచేశారని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.బి. నర్సా రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని నకిరి పేట గ్రామంలో సిపిఎం సీనియర్ నాయ కులు బండారు వెంకటేశ్వర్లు ఐదవ వర్ధంతి స భ నిర్వహించారు.నకిరి పేట గ్రామంలో జరిగిన కార్యక్రమంలో జెండా ఆవిష్కరణ సిపిఎం జి ల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంబి నర్సా రెడ్డి జెండా ఆవిష్కరణ చేశారు.సిపిఎం మండల కా ర్యదర్శి బత్తుల వెంకటేశ్వర్లు విగ్రహానికి పూల మాల వేసి నివాళులు జోహార్లు అర్పించారు. ఈ కార్యక్రమానికి శాఖ కార్యదర్శి లింగస్వామి అధ్యక్షులుగా వహించారు. ఈసందర్భంగా నర్సా రెడ్డి మాట్లాడుతూ బండారు తన చేసిన ప్రజా ఉద్యమాలు ప్రజా పోరాటాలు సిపిఎం కి అంకితభావంతో పనిచేశారని ఆయన కొనియా డారు. బండారు వెంకటేశ్వర్లు ఆశయాలను ముందుకు తీసుకెళ్లడమే నిజమైన నివాళి అని ఆయన పేర్కొన్నారు. సిపిఎం ఇచ్చిన అనేక పిలుపులకు ప్రజా ఉద్యమాల్లో ప్రజా పోరాటా లలో చురుకుగా పాల్గొంటూ తనదైన ముద్రను బండారు వెంకటేశ్వర్లు లిఖించుకున్నారని ఆ యన అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఎం మం డల కమిటీ సభ్యులు పాండవుల రామనాథం, గుంటక కృష్ణ, సీనియర్ నాయకులు దామోద ర్ రెడ్డి, శ్యామల అజయ్ కుమార్,బుర్ర వెంక న్న, శాఖ కార్యదర్శి బోళ్ల శ్రీశైలం,కందుకూరు నాగేశ్వరావు, బండారు రాకేష్,పుల్లారెడ్డి, బిఆ ర్ఎస్ నాయకులు బండారు లక్ష్మీ ్మనారాయ సిపిఐ ఎంఎల్ పార్టీ జక్కుల రాంబాబు, పాం డవుల ఉపేందర్ ప్రభాకర్ తదితరులు పాల్గొ న్నారు

# హోరెత్తిన ప్రకాశం స్టేడియం...

- అట్టహాసంగా "వార్త" వీవీపీ మెగా క్రికెట్ టోర్నమెంట్
- సమాజ సేవలో "వార్త" ముందంజ...
- మెరుగైన సమాజ నిర్మాణానికి నిత్యం అక్షర సమరం
- సహృద్భావ వాతావరణంలో స్నేహపూరిత క్రీడలు
- మానసిక ఉల్లాసాన్ని పంచేందుకు "వార్త" క్రికెట్ మెగా టోర్నమెంట్
- ప్రారంభించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు...
- హాజరైన వార్తా ఆర్ఎం జేవీ రత్నం, ఏఎస్పీ విక్రాంత్...



వార్త ఆర్ఎంతో కరచరణ చేస్తున్న ఏఎస్పీ

**కొత్తగూడెం, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త:** జిల్లా కేంద్రమైన కొత్తగూడెం ప్రకాశం స్టేడియం గ్రౌండ్ హోరెత్తింది... క్రీడాకారులు క్రీడాభిమానుల రాకతో కళకళలాడింది. వార్త దినపత్రిక 30 వ వార్షికోత్సవ సందర్భంగా శనివారం జిల్లా కేంద్రమైన కొత్తగూడెంలోని ప్రకాశం స్టేడియం గ్రౌండ్లో కొత్తగూడెం స్టాఫ్ రిపోర్టర్ శంకర్ ఆధ్వర్యంలో వార్త విఐపి మెగా క్రికెట్ టోర్నమెంట్ను ప్రారంభించారు. జిల్లా ఎస్పీ రోహిత్ రాజు విశిష్ట అతిథిగా పాల్గొనగా, ముఖ్య అతిథులుగా వార్తాపత్రిక రీజినల్ మేనేజర్ జాగు వెంకటరత్నం, ఏ ఎస్ పి విక్రాంత్ కుమార్ సింగ్ లు పాల్గొని టాస్ వేసి పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భాంగా ఎస్పీ రోహిత్ రాజు మాట్లాడుతూ... మెరుగైన సమాజ నిర్మాణానికి నిత్యం అక్షర సమరం సాగిస్తూ ప్రజలను అప్రమత్తం చేస్తున్న వార్తా దిన పత్రిక సామాజిక బాధ్యతగా మానసిక ఉల్లాసాన్ని పంచేందుకు క్రికెట్ మెగా టోర్నమెంట్ నిర్వహించడం అభినందనీయని అన్నారు. ప్రభుత్వ శాఖల మధ్య మరింత స్నేహ పూర్వక,



వార్త కుటుంబ సభ్యులతో ఆర్ఎం



ఎస్పీ రోహిత్‌రాజుతో వార్త జిల్లా స్టాఫ్ రిపోర్టర్ శంకర్



బ్యాటింగ్ చేస్తున్న ఏస్పీ రోహిత్ రాజు

సహృద్భావ వాతావరణం నెలకొల్పేందుకు టోర్నమెంట్ దోహదపడుతుందని అన్నారు. క్రీడలతో పెరుగుతుందని, ఎంతగానో ఆటలు ఆత్మవిశ్వాసంతో పాటు ఏకాగ్రతను పెంపొందిస్తాయని, పట్టుదల, నాయకత్వ లక్షణాలను పెంచుతాయని, ఐకమత్యానికి క్రీడలు అవసరం అని అన్నారు. వార్తా దినపత్రిక రీజినల్ మేనేజర్ జాగు వెంకట రత్నం మాట్లాడుతూ... స్నేహపూర్వకర హృద్భావం పెంపొందించేందుకు తమ పత్రిక క్రికెట్ పోటీలు నిర్వహిస్తోందని చెప్పారు. ఆటలతో ఆయువు పెరుగుతుందని, ఆరోగ్యవంతమైన సమాజానికి ఆటలు అవసరమని అన్నారు. క్రీడల్లో పాల్గొనే టీములను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ మాట్లాడుతూ... పత్రిక సమాజానికి, అధికారులకు మధ్య వారది అని, దీంతో పాటు క్రీడా పోటీ లు నిర్వహించడం ఇదే తొలిసారి అని అన్నారు. ఆటలతో సంపూర్ణ ఆరోగ్యం, శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసానికి క్రీడలు ఎంతగానో ఉపయోగపడతాయని చెప్పారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో పని ఒత్తిడిలో శారీరక వ్యాయామం తగ్గి మానసిక ఒత్తిడి విపరీతంగా పెరిగి అనేక దీర్ఘకాలిక రుగ్మతలకు గురవుతున్నామన్నారు.

**- తొలిరోజు హోరా హోరీగా...**

వార్త విఐపి మెగా క్రికెట్ టోర్నమెంట్ తొలి రోజు హోరా హోరీగా పోటీలు జరిగాయి. పోలీస్ వర్సెస్ ఎక్సైజ్ జట్ల మధ్య తొలి మ్యాచ్ జరిగే ఓర్లలో టాస్ గెలిచిన పోలీస్ జట్టు 18.5 ఓవర్లకు 127 పరుగులతో ఆల్ అవుట్ అయింది. లక్ష్మీదేవి పల్లి ఎస్ఐ రమణారెడ్డి 35 పరుగులు కీపర్ గా ఉన్న మహేష్ 33 పరుగులు చేశారు. తర్వాత బరిలో దిగిన ఎక్సైజ్ జట్టు 20 ఓవర్లలో 122 పరుగులు చేసి 7 వికెట్ల నష్టంతో ఓటమిపాలైంది. జట్టులో అజిత్ సింగ్ 54 పరుగులు చేశారు. రెండో మ్యాచ్లో కలెక్టరేట్ వర్సెస్ ఫారెస్ట్ మధ్య పోటీ జరిగింది నిర్నిత 11 ఓవర్లలో బ్యాటింగ్ చేపట్టిన ఫారెస్ట్ జట్టు 9 వికెట్ల నష్టానికి 77 పరుగులు చేసింది. అనంతరం బ్యాటింగ్ చేపట్టిన కలెక్టరేట్ చెట్టు కేవలం 7.1 ఓవర్లలోనే లక్ష్యాన్ని చేదించి విజయాన్ని సాధించింది. తొలి మ్యాచ్లో పోలీస్ జట్టు రెండో మ్యాచ్లో కలెక్టరేట్ జట్లు తొలిరోజు విజేతలుగా నిలిచారు.

ఈ సందర్భంగా కొత్తగూడెం డీఎస్పీ ఆదినారాయణ బౌలింగ్ చేయగా ఎస్పీ రోహిత్ రాజు బ్యాటింగ్ చేసి క్రీడాకారులకు ఉత్సహం నింపారు. ఈ కార్యక్రమంలో సత్యం స్వచ్ఛంద సంస్థ పొన్నెకంటి సంజీవరాజు , సీఐలు, ఎస్ఐలు, ఎంఆర్ఓలు, వివిధ మిడియా యూనియన్ నాయకులు, మరియు ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మిడియా ప్రతినిధులు పాల్గొన్నారు.



బౌలింగ్ చేస్తున్న డీఎస్పీ




చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్

## పాల్వంచ పోలీసుల ఆధ్వర్యంలో కంటి వైద్య శిబిరం...

**- పాల్గొన్న పాల్వంచ డీఎస్పీ సతీష్ కుమార్**

**పాల్వంచ క్రైమ్, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త:**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ ఆదేశాల మేరకు, పాల్వంచ డీఎస్పీ సతీష్ కుమార్ ఆధ్వర్యంలో శనివారం పాల్వంచ పట్టణ పోలీస్ స్టేషన్ లో ఆటో డ్రైవర్లు, క్యాబ్ డ్రైవర్లు, లారీ డ్రైవర్లు, ప్రజా రవాణా చేసే డ్రైవర్లకు కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఖీఅరైవ్ అలైవ్‌ఖీ కార్యక్రమంలో భాగంగా కంటి పరీక్షలు నిర్వహించడం జరిగిందని చెప్పారు. ఈ కార్యక్రమంలో సుమారు 200కు పైగా పాల్గొన్న డ్రైవర్లుకు పాల్వంచ ఎల్వీ ప్రసాద్ హాస్పిటల్ సౌజన్యంతో కంటి పరీక్షలు నిర్వహించి వారికి తగు సూచనలు చేసి అవసరమైనటువంటి మందులు కూడా అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్వంచ సర్కిల్ ఇన్స్పెక్టర్ సతీష్, పాల్వంచ టౌన్ ఎస్సై లు జీవన్ రాజు, కళ్యాణి, పాల్వంచ రూరల్ ఎస్సై సురేష్ , బూర్గంపాడు ఎస్సై మెడ ప్రసాద్, సిబ్బంది పాల్గొన్నారు.



## ఈనెల 3న దేవాలయాల మూసివేత

**పాల్వంచ టౌన్, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త:** మర్చి 3వ తేదీన మంగళవారం రోజున "చంద్రగ్రహణం" ను పురస్కరించుకొని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండలం, కేశవాపురం జగన్నాధపురం గ్రామంలో వెలసియున్న శ్రీ కనకదుర్గ దేవస్థానము (పెద్దమ్మగుడి) మూసివేయడం జరుగుతోందని ఆలయం ఏవో రజని కుమారి తెలిపారు. ఉదయం 7.30 గంటలకు అమ్మవారికి, శ్రీ స్వామివార్లకు మహానివేదన అనంతరం ద్వార బంధనం చేసి తిరిగి మరుసటిరోజు 4వ తేదీ బుధవారం రోజున ఆలయ సంప్రోక్షణ, ప్రాత:కాలపూజలు నిర్వహించి ఉదయం 7.00 గంటల నుండి భక్తులకు అమ్మవారి, శ్రీ స్వామివారి దర్శనం కల్పించబడునని చెప్పారు. భక్తులు ఈ విషయాన్నీ గమనించాలని తెలిపారు.



## అక్షరాలు జీవిత రథచక్రాలు

**- 56వ డివిజన్ కార్పోరేటర్ శాంతి ప్రియ**

**- పిల్లలకు అక్షరాభ్యాసం**



**కొత్తగూడెం టౌన్, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త:** నేర్చుకునే అక్షరాలు జీవిత రథ చక్రాలు అని 56వ డివిజన్ కార్పోరేటర్ శాంతిప్రియ అన్నారు. జీఆర్ బస్తీ2 అంగన్ వాడీ కేంద్రంలో శనివారం పిల్లలకు అక్షరాభ్యాసాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యాతిధిగా హాజరైన శాంతిప్రియ పిల్లలతో అక్షరాభ్యాసం చేయించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ... చిన్న పిల్లలకు చదువులు నేర్పించే క్రమంలో అంగన్ వాడీ టీచర్లు ఓపికతో ముందుకు సాగాలని, వారికి అంగన్ వాడీ కేంద్రాల వద్ద చక్కటి వాతావరణాన్ని అందించాలని, పౌష్టికాహారం మెనూ ప్రకారం ఇవ్వాలని అన్నారు. అనంతరం చిన్నారులకు మిఠాయిలు పంపిణీ చేసి వారి ఆటపాటలు చూసి మురిసిపోయారు. ప్రతీ నెలా నాల్గవ శనివారం అంగన్ వాడీ కేంద్రంలో క్రమం తప్పకుండా ఇసిసి ప్రోగ్రాం నిర్వహించడం అభినందనీయం అని, ఈ కార్యక్రమంలో పిల్లల తల్లులను కూడా భాగస్వామ్యం చేయడం బాగుందన్నారు. నెల రోజుల పాటు అంగన్వాడీ కేంద్రం ద్వారా చిన్నారులు నేర్చుకున్న అంశాలను వారితోనే చెప్పించి పిల్లల్లో సృజనాత్మక శక్తిని పెంచేందుకు చేస్తున్న కృషి ప్రశంసనీయమని కార్పోరేటర్ శాంతిప్రియ పేర్కొన్నారు. ఇలాంటి కార్యక్రమాలు రాబోయే రోజుల్లో మరింత వినూత్నంగా చేసేందుకు కృషి చేయాలని ఈ సందర్భంగా సూచించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ శారద, సెంటర్ టీచర్ జుబేదా బేగంతో పాటు అంగన్వాడీ టీచర్లు గౌసియా బౌగం, రాజమణి, సూజత, పిల్లల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో ఘనంగా సైన్స్ దినోత్సవం..

**పాల్వంచ టౌన్, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త:**



స్థానిక కొమ్ముగుడెం జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా శనివారం పాఠశాలలో సైన్స్ ఎగ్జిబిషన్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు, పరీక్షల కమిషనర్ ఎస్. మాధవరావు ప్రారంభించారు. విద్యార్థులు తయారు చేసిన సైన్స్ ఎగ్జిబిట్స్, ప్రభుత్వం సరఫరా చేసిన సైన్స్ మెటీరియల్ ను తిలకించి ఆనందం వ్యక్తం చేస్తూ భారతీయ శాస్త్రవేత్త సర్ సి వీ రామన్ ఖి రామన్ ఎఫెక్ట్ ఖి ఆవిష్కరించిన సందర్భంగా ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 28 న జాతీయ సైన్స్ దినోత్సవం జరుపుకుంటాము. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సైన్స్ మానవాళికి ఎంతో ఉపయోగపడుతుందని, సైన్స్ ను చెడుకు ఉపయోగిస్తే మానవ వినాశనానికి దారితీస్తుందన్నారు. స్వాతంత్రం వచ్చాక మన దేశం సైన్స్ పరంగా అనేక రంగాలలో అభివృద్ధి చెందిందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



# మోడీ పాలనలో దేశానికి ప్రమాదం..

**- కార్పొరేట్ల ప్రయోజనాల కోసమే కేంద్ర ప్రభుత్వం పని చేస్తోంది..**
**- దేశానికి అమెరికా అధ్యక్షుడు ట్రంప్ తోనూ ప్రమాదం..**
**- ఖమ్మం బోసు బొమ్మ సెంటర్లో యర్రా శ్రీకాంత్ విగ్రహావిష్కరణ...**
**- బహిరంగ సభలో సీపీఐ (ఎం) పొలిట్ బ్యూరో సభ్యులు బీవీ రాఘవులు**




**గాంధీచౌక్, ప్రభాతవార్త:** మోడీ పాలనలో దేశానికి ప్రమాదం ఏర్పడిందని సీపీఐ (ఎం) పొలిట్ బ్యూరో సభ్యులు బీవీ రాఘవులు అన్నారు. ప్రజాస్వామ్యం, లౌకికవాదం ప్రమాదంలో పడ్డాయన్నారు. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ నుంచి ప్రమాదం ఏర్పడింది అని తెలిపారు. మహిళలు, దళితులు, మైనార్టీల పరిస్థితి ప్రమాదకర స్థితికి చేరిందన్నారు. దేశం ఇన్ని ప్రమాదాల మధ్య నలుగుతున్న నేపథ్యంలో కమ్యూనిస్టులు ప్రజల మధ్యన పనిచేస్తూ... ప్రజలను మేల్కొల్పాలని పిలుపునిచ్చారు. నిరంతరం ప్రజలను అంటిపెట్టుకొని పని చేసే వారే నిజమైన కమ్యూనిస్టులని పేర్కొన్నారు. అటువంటి వారిలో ఒకరు యర్రా శ్రీకాంత్ అని చెప్పారు. శ్రీకాంత్ స్ఫూర్తితో ప్రజాతంత్ర ఉద్యమాలను నిర్మించాలన్నారు. ఖమ్మం నియోజకవర్గ కార్యదర్శి వై.విక్రమ్ అధ్యక్షతన స్థానిక బోసుబొమ్మ సెంటర్లో శనివారం ఏర్పాటు చేసిన యర్రా శ్రీకాంత్ విగ్రహావిష్కరణ బహిరంగ సభకు రాఘవులు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కార్పొరేట్ల ప్రయోజనాల కోసం రైతాంగాన్ని కేంద్ర ప్రభుత్వం దివాళా తీయిస్తోందని అన్నారు. రైతుల ప్రయోజనాలను పణంగా పెట్టి... దిగుమతి సుంకం లేకుండా అమెరికా నుంచి వివిధ పంట ఉత్పత్తులను దిగుమతి చేసుకుంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. విద్యుత్ ప్రైవేటీకరణలో భాగంగా స్మార్ట్ మీటర్లు బిగిస్తున్నారని తెలిపారు. ఇటువంటి చర్యలను వ్యతిరేకించకపోతే భవిష్యత్తులో రీచార్జ్ చేయకపోతే కరెంటు కట్ అవుతుందని హెచ్చరించారు.

**- ప్రజా జీవనంలో అన్ని పార్శ్వాలను కమ్యూనిస్టులు స్పృశించాలి..**

కమ్యూనిస్టులపై నమ్మకం కుదరాలంటే ప్రజా జీవనంలోని అన్ని పార్శ్వాలను స్పృశించాలని రాఘవులు సూచించారు. అలా పని చేశారు కాబట్టే శ్రీకాంత్ ప్రజల మనస్సులో చిరస్థాయిగా... మనకు స్ఫూర్తిదాయకంగా నిలిచారన్నారు. దేశానికి ట్రంప్ ప్రమాదందేశానికి అమెరికా అధ్యక్షుడు ట్రంప్ తో ప్రమాదం పొంచి ఉందని రాఘవులు హెచ్చరించారు. రైతుల ప్రయోజనాలను దెబ్బతీసేందుకు కేంద్రంపై ఒత్తిడి తెచ్చి దిగుమతి సుంకం లేకుండా పంట ఉత్పత్తులను దేశంలోకి తీసుకొచ్చేందుకు ప్రయత్నిస్తున్నారని తెలిపారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం రద్దును వ్యతిరేకిస్తూ మార్చి 24న ఢిల్లీలోని రాంలీలా మైదానంలో భారీ బహిరంగ సభ, ర్యాలీ నిర్వహించనున్నట్లు రాఘవులు తెలిపారు. సీపీఐ (ఎం) పోరాట ఫలితంగానే ఖమ్మంలోని 6,670 మంది పేదలకు ఇండ్ల పట్టాలు వచ్చాయని పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు, జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు తెలిపారు. ఈ పోరాటంలో శ్రీకాంత్ కీలకపాత్ర పోషించారని గుర్తు చేశారు. త్రీ టౌన్ పరిరక్షణ కమిటీకి నేతృత్వం వహించారని, ప్రజా ఉద్యమాల కోసం నిరంతరం తపించారని అన్నారు. భూదాన్ భూముల్లో పదేండ్లుగా పేదలు ఉంటుంటే ఏమి చేశారని? ఇప్పుడు



ఇండ్లను కూల్చడం ఏంటి అని ప్రశ్నించారు. శ్రీకాంత్ వారికున్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. పార్టీని కంటికి రెప్పలా కాపాడుకున్న నేత అని కొనియాడారు. బోసు బొమ్మ సెంటర్ భవిష్యత్తులో శ్రీకాంత్ సెంటర్ గానూ మారాలని ఆకాంక్షి ంచారు.

**- "యర్రా" కవాత్..**

శ్రీకాంత్ విగ్రహావిష్కరణ సందర్భంగా ఖమ్మం గాంధీచౌక్ నుంచి బోసు బొమ్మ సెంటర్ వరకు రెడ్ షర్ట్స్, శారీస్ ధరించి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ మనవళ్లు ప్రదర్శించిన కర్ర సాము ఆకట్టుకుంది. సెంటర్ లో ఏర్పాటుచేసిన శ్రీకాంత్ విగ్రహాన్ని బీవీ రాఘవులు ఆవిష్కరించారు. శ్రీకాంత్ ను అంతిమ గడియల నుంచి కాపాడేందుకు యజత్నించిన వారిలో ఒకరైన మధురై ఎంపీ వెంకటేష్ ఈ వైగ్రహావిష్కరణకు రావాల్సి ఉందని, మార్చి నెలలో ఆరు రాష్ట్రాల ఎన్నికల నేపథ్యంలో తమిళనాడులోనూ ఎలక్షన్స్ జరుగుతున్న దృష్ట్యా ఆయన రాలేకపోయారని వివరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ (ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు మాచర్ల భారతి, బండి రమేష్, కళ్యాణం వెంకటేశ్వరరావు, బుగ్గవీటి సరళ, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బొంతు రాంబాబు, యర్రా శ్రీనివాసరావు, బండి పద్మ, మాదినేని రమేష్, సీనియర్ నాయకులు పొన్నం వెంకటేశ్వర్లు, పి. సోమయ్య, ఎం.సుబ్బారావు, చింతలచెరువు కోటేశ్వరరావు, సత్తుపల్లి, మధిర డివిజన్ కార్యదర్శులు శీలం సత్యనారాయణ రెడ్డి, మడుపల్లి గోపాల్ రావు, కార్పొరేటర్లు యర్రా గోపి, యల్లంపల్లి వెంకట్రావు, శ్రీకాంత్ సతీమణి, సుకన్య తదితరులు పాల్గొన్నారు.




# నేడు అక్షరాలతోవ 8వ వార్షికోత్సవ మహోత్సవం

**ఖమ్మం టౌన్, ప్రభాతవార్త:**

ప్రముఖ సాహితీ సంస్థ అక్షరాల తోవ వార్షికోత్సవ మహోత్సవం ఆదివారం ఖమ్మంలోని జెడ్పీ సమావేశ మందిరంలో జరుగనుంది. ఈ సందర్భంగా అంతర్జాతీయ స్థాయిలో నిర్వహించిన కథల పోటీల విజేతలకు అక్షరాల తోవ పురస్కారాన్ని అందించనున్నారు. ఆదివారం అక్షరాభిషేకం పేరుతో నిర్వహించిన కవితల పోటీల విజేతలను సన్మానించనున్నారు. అనంతరం విజేతల కథలు, కవితలతో రూపొందించిన అక్షరాల తోవ సంకలనాన్ని ఆవిష్కరించనున్నారు. ప్రయివేట్ విద్యాసంస్థల్లో పలు అంశాలపై నిర్వహించిన వక్తృత్వ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు సన్మానం చేయనున్నారు. ఈ వార్షికోత్సవానికి ముఖ్య అతిథులుగా ప్రముఖ సాహితీ వేత్త మువ్వా శ్రీనివాసరావు, ప్రముఖ రచయిత్రి వురిమళ్ల సునంద, పరిశ సీతారత్నం ట్రస్ట్ వ్యవస్థాపకులు పరిశ పుల్లయ్య, నాయిబ్రాహ్మణ సేవా సంఘం నగర అధ్యక్షులు యలమందల జగదీష్, ప్రముఖ కథా రచయిత మంత్రిప్రగడ శ్రీనివాసరావు హాజరు కానున్నట్లు అక్షరాల తోవ సాహితీ సంస్థ నిర్వాహకులు నామా పురుషోత్తం, దాసరోజు శ్రీనివాస్, రాచమళ్ల ఉపేందర్ తెలిపారు. ఈ మేరకు ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఖమ్మంలోని కవులు, సాహితీవేత్తలు, సాహిత్యాభిమానులు ఈ వార్షికోత్సవంలో పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు.

# వెలుగుమట్ల బాధితులకు బీఆర్ఎస్ సహాయ చర్యలు

**- ఎంపీ వద్దిరాజు రవిచంద్ర ఆధ్వర్యంలో భోజనాలు పంపిణీ**

**ప్రభాతవార్త ప్రతినిధి ,ఖమ్మం :**

ఖమ్మం నగర శివారు వెలుగుమట్ల రెవిన్యూ గ్రామంలో భూధాన్ భూమిలో ప్రభుత్వం తొలగించిన గుడిసె వాసులకు బీఆర్ఎస్ పార్టీ ద్వారా సహాయ కార్యక్రమాలు ప్రతి రోజు కొనసాగుతున్నాయి. ప్రభుత్వ ఆధ్వర్యంలో కొనసాగుతున్న పునరావాస కేంద్రాలైన అంబేద్కర్ భవన్, టిటిడిసి కేంద్రాల్లో రాజ్యసభ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర ఆధ్వర్యంలో శనివారం బాధితులకు అందజేశారు. ప్రభుత్వం తమ గుడిసెలు తొలగించి, పునరావాస కేంద్రాలకు తరలించి తమకు మంచినీళ్ల భోజనాలు కూడా అందించడం లేదని బాధితులు గగ్గోలు పెడుతున్నారు. తమ సమస్యలు ఎవరికి చెప్పుకోవాలో అర్థం కాని స్థితిలో.. బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కు బాధితులే స్వయంగా మెసేజ్ లు పంపిస్తున్నారు. కేటీఆర్ ఆదేశం మేరకు ఎంపీ రవిచంద్ర ముందుకు వచ్చి తన సిబ్బంది, బీఆర్ఎస్ నగర పార్టీ ద్వారా వెలుగుమట్ల బాధితులకు భోజనాలు దగ్గరుండి వడ్డించారు. గూడు చెదిరి, దిక్కుతోచని పక్షుల్లా మిగిలి మిగిలిపోయిన తమకు కడుపునిండా భోజనం పెడుతున్న బీఆర్ఎస్ పార్టీ నాయకత్వానికి, ఎంపీ రవిచంద్ర కు వెలుగు మెట్ల బాధితులు చేతులెత్తి ధన్యవాదాలు తెలిపారు. రెండు రోజులుగా కాలకృత్యాలు తీర్చుకోడానికి నీళ్లు కూడా లేవని చెప్పడంతో బీఆర్ఎస్ నాయకులు ముందుకు వచ్చి ట్యాంకర్ల ద్వారా నీటిని కూడా సమకూర్చారు. ప్రభుత్వం వెలుగుమట్ల బాధితులకు న్యాయం చేసేంత వరకు బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని నాయకులు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నగర అధ్యక్షులు పగడాల నాగరాజు, ఎంపీ రవిచంద్ర వ్యక్తిగత సహాయకులు సయ్యద్ ఇస్మాయిల్, జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు తాజుద్దీన్, బీఆర్టియు నాయకులు ఎస్కే పాషా, నగర పార్టీ ప్రచార కార్యదర్శి షకీనా, వద్దిరాజు అభిమానులు నాన్నబల హరీష్, జగదీష్, ఎండి షారు, రాజేష్, ప్రశాంత్, గణ తదితరులు పాల్గొన్నారు.

# వైద్యులపై దాడులు అమానుషం..

**- శ్రామిస్తే కానీ మా పేర్ల ముందు డాక్టర్ వచ్చింది**
**- వైద్యులపై దాడులకు పాల్పడితే శిక్ష పడాలని డిమాండు**
**- హైదరాబాద్ ఘటనపై విలేకరుల సమావేశంలో ఐఏంఎ సభ్యులు**

**ఖమ్మం వైద్య విభాగం, ఫిబ్రవరి 28(ప్రభాతవార్త):**

వైద్యులపై దాడులు అమానుషమని, మేము ఎంతో శ్రమించి చదువుతే కానీ మాకు డాక్టరేట్ మా పేర్ల డాక్టర్ వచ్చిందని కానీ నేడు వైద్యులు వైద్యం చేయాలంటేనే భయపడాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఐ ఏం ఎ అధ్యక్ష, కార్యదర్శులు, సభ్యులు అన్నారు. శనివారం స్థానిక ఐ ఏం ఎ హాల్ లో ఫిబ్రవరీ 21 నా హైద్రాబాద్ లో ఓ ఆసుపత్రిలో చిన్న ఘటన పై విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..భాదితులు రావడమే అత్యంత ప్రాణాపాయ స్థితి లో వస్తారని ఆ సమయంలో మేము వారిని కాపాడే ప్రయత్నం తప్ప వేరే ఆలోచన ఉండదని అన్నారు. హైదరాబాద్ ఒక ఆసుపత్రి లో ఫిబ్రవరి 21న జరిగిన సంఘటన లో బాధితుని బంధువులు ఆసుపత్రి పై దాడి చేసి, నష్టం చేశారు. ఆ సమయంలో పోలీసులు ప్రేక్షక పాత్ర పోషించారని అన్నారు. మెడికల్ ప్రొటెక్షన్ యాక్ట్ ఉన్నప్పటికీ వైద్యులపై దాడులు జరుగుతూనే ఉన్నాయని అన్నారు. ఇలాంటి సమయంలో అసాంఘిక వ్యక్తులు కూడా దాడిలో పాల్గొంటున్నారని ఇలా చేయడం వలన వైద్యం కూడా చేయలేమని అన్నారు. హైదరాబాద్లో జరిగిన ఘటన పునరావృతం




కాకుండా రాష్ట్ర వ్యాప్త నిరసనలు చేయాలనీ పిలుపునిచ్చామని అన్నారు. ఖమ్మం లో కూడా గతంలో కొన్ని ఘటనలు జరిగాయని, ఉద్దేశ్య పూర్వకంగా ఎ ఒక్క వైద్యుడు ఎవరినీ చంపాలని చూడరని దయచేసి మీడియా కూడా వాస్తవాలు తెలుసుకొని రాయాలని విజ్ఞప్తి చేశారు.....వైద్యుల ఫై దాదులకు పాల్పడితే కఠిన శిక్ష పడేలా చట్టం తేవాలి....వైద్యులపై దాడులకు పాల్పడితే గతంలో ఉన్న 3 ఏళ్ళ శిక్షను 7 ఏళ్లకు పెంచాలని డిమాండ్ చేస్తున్నామని అన్నారు .గతంలో నకిలీ వైద్యుల పైనా కేసులు నమోదు అయిన సందర్భలున్నాయని, వాటిని మేము ప్రోత్సహించమని తెలిపారు . ఒకవేళ ఆయా వైద్యులపై అనుమానం ఉంటే లీగల్ గా వెళ్లి పరిష్కారం చేసుకోవచ్చునని సూచించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్ష కార్యదర్శులు డాక్టర్ రెహనా బేగం, డాక్టర్ ముక్కపాటి కోటేశ్వరరావు, ఐఎంఏ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ బుల్లికొండ శ్రీనివాసరావు, ఐ పి ఏ ప్రధాన కార్యదర్శి డాక్టర్ సాయి భార్గవ్, చిన్నపిల్లల వైద్య నిపుణులు కూరపాటి ప్రదీప్ కుమార్, ఏలూరి వెంకటేశ్వర్లు, వంశీధర్ తదితరులు పాల్గొన్నారు.

# గీతాంజలిలో ఘనంగా సైన్స్ దినోత్సవ వేడుకలు

**ఖమ్మం విద్యా విభాగం ఫిబ్రవరి 28, ప్రభాతవార్త:** ఖమ్మం పట్టణంలోని శ్రీనివాసనగర్ లోని గీతాంజలి పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. తొలుత ప్రఖ్యాత శాస్త్రవేత్త సి.వి.రామన్ చిత్రపటానికి పాఠశాల కరస్పాండెంట్ టి.



వి అప్పారావు, డైరెక్టర్లు టి. పద్మ, టి. అరుణ్ లు నివాళులర్పించారు. కరస్పాండెంట్ టి. వి అప్పారావు జాతీయ సైన్స్ దినోత్సవ ప్రాముఖ్యాన్ని వివరించారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులచే సైన్స్ ఎక్స్ ఫో ఏర్పాటు చేసారు. ఈ ప్రదర్శనలో పర్యావరణానికి, గ్లోబల్ వార్మింగ్, వాతావరణ కాలుష్యానికి సంబందించిన ప్రాజెక్ట్ లను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# మున్సిపాలిటీలో పారిశుద్ధం సమస్యను పరిష్కరించాలి

**- మున్సిపల్ కమిషనర్‌కు బీఆర్ఎస్ యూత్ నాయకుల వినతి**

**మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 28:**

మణుగూరుమున్సిపాలిటీలోని పారిశుద్ధ్య సమస్యలను పరిష్కరించాలని కోరుతూ బీ ఆర్ ఎస్ పార్టీ యూత్ ఆధ్వర్యంలో శనివారం మున్సిపల్ కమిషనర్ ప్రసాద్ కు మెమోరండం అందజేశారు. అనంతరం బీఆర్ ఎస్ పార్టీ టౌన్ యూత్ ప్రెసిడెంట్ గుర్రం సృజన్ మాట్లాడుతూ మణుగూరు మున్సిపాలిటీ పారిశుద్ధ్య సమస్యలకు నిలయంగా మారిందని,.డ్రైనేజీలు శుభ్రం చేయక దోమలు విపరీతంగా పెరిగిపోయి డెంగ్యూ, టైఫాయిడ్, మలేరియా వంటి విష జ్వరాలతో పట్టణ ప్రజలు ఇబ్బందులు పడుతున్నరని తక్షణమే దోమల నివారణ చర్యలు, బ్లీచింగ్ మరియు డ్రైనేజీ క్లీనింగ్, జనావాసాల్లోని చెత్తను తీసివేయడం వంటి చర్యలు చేపట్టి పట్టణ ప్రజలకు



మంచి ఆరోగ్యకరమైన జీవన సదుపాయం కొరకు ప్రతి వార్డులో పూర్తిస్థాయి పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహించాలని, అలాగే వేసవికాలం తాగునీటి సమస్యలు ఏర్పడకుండా ముందస్తు చర్యలు చేయాలని వినతి పత్రంలో పేర్కొన్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ యూత్ నాయకులు పద్దం శ్రీనివాస్, జక్కం రంజిత్, తురక శ్రీనివాస్, ఎడారి సాంబా తదితరులు పాల్గొన్నారు.




# మణుగూరు ఏరియాలో 74 శాతం బొగ్గు ఉత్పత్తి నమోదు

**- ప్రతి రోజు 56 వేల టన్నులు బొగ్గు ఉత్పత్తి చేయాలి**

**- మణుగూరు ఏరియా జిఎం దుర్గం రామచందర్**

**మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 28:**



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియాలో గడిచిన మాసంలో 74శాతం బొగ్గు ఉత్పత్తి నమోదైనట్లు ఏరియా జిఎం దుర్గం రామచందర్ తెలిపారు. ఆయన శనివారం మణుగూరు ఏరియా జిఎం కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. గత నెలలో ఏరియాలో బొగ్గు ఉత్పత్తి లక్ష్యం 10 లక్షల16 వేల 500 టన్నులకు గాను 7 లక్షల 50 వేల 91 టన్నుల బొగ్గు ఉత్పత్తి సాధించిన్నట్లు, ఏరియా నుంచి 9 లక్షల 39 వేల 438 టన్నుల బొగ్గును రవాణా చేసినట్లు తెలిపారు. గత నెలలో ఓవర్ బర్డెన్ డిపార్ట్ మెంటల్ గా 12 లక్షల క్యూబిక్ మీటర్లకు లక్ష్యానికి గాను 12లక్షల 63వేల క్యూబిక్ మీటర్లు తీయటం జరిగిందని 105శాతం నమోదైనట్లు తెలిపారు. ప్రతి రోజు మణుగూరు ఏరియాలో 56 వేల టన్నులు బొగ్గు ఉత్పత్తి చేయాల్సి ఉందని సమిష్టి కృషి తో సంస్థ నిర్దేశిత లక్ష్యాన్ని సాధించేందుకు శ్రమించనున్నట్లు పక్క ప్రణాళికతో పనులు నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. మణుగూరు ఓసీ విస్తరణ భూసేకరణ ప్రక్రియ వేగవంతంగా జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో ఏరియా ఎస్ ఓ టూ జీఎం బి. శ్రీనివాసచారి, ఏరియా రక్షణ అధికారి వెంకట రామారావు, పీకే ఓ సి ప్రాజెక్టు ఆఫీసర్ ఎం. రమేష్, ఏజీఎం(ఐఈడి)సిహెచ్ రాంబాబు, మణుగూరు ఓసి పీవో ఇ.శ్రీనివాస్, డీజీఎం(పర్సనల్ ) ఎస్. రమేష్, డిజిఎం(సివిల్) శివ ప్రసాద్ , డివైసిఎంఒ జ్యోతిర్మై, సీనియర్ ఎస్టేట్స్ అధికారిని కల్లేపల్లి స్వప్న పాల్గొన్నారు.

# జాతీయ సైన్స్ దినోత్సవం

**మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 28:** సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా సింగరేణి ఉన్నత పాఠశాలలో శనివారం జాతీయ సైన్స్ దినోత్సవం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. తొలుత పాఠశాల విద్యార్థులు ప్రదర్శించిన వివిధ ఎగ్జిబిట్లను, సైన్స్ రంగోలిని, పోస్టర్ మేకింగ్ ప్రదర్శించిన విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కళ్యాణి, సీనియర్ ఉపాధ్యాయులు ఎం వేణు, మస్తానయ్య వెంకన్న,దయానంద్ మమత, స్రవంతి, రజియా, బిందు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా ప్రపంచ టైలర్స్ డే వేడుకలు

**- జెండా ఆవిష్కరించిన మహిళా టైలర్లు**

**పినపాక,ప్రభాతవార్త,ఫిబ్రవరి 28:**

ప్రపంచ టైలర్స్ డే వేడుకలు మండల వ్యాప్తంగా శనివారం ఘనంగా నిర్వహించారు. ఆధునిక దుస్తుల రూపకల్పనకు పితామహుడిగా గుర్తింపు పొందిన చార్ల్స్ ఫ్రెడరిక్ వర్త్ జయంతిని పురస్కరించుకుని ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఏడూళ్ల బయ్యారం క్రాస్ రోడ్‌లో సీనియర్ టైలర్ మేడగం సామ్రాజ్యం ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో సీనియర్ టైలర్ అక్కెర వేణుగోపాల చారి జెండాను ఆవిష్కరించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం కేక్ కట్ చేసి పరస్పరం శుభాకాంక్షలు తెలుపుకున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,కుటుంబ ఆర్థిక వ్యవస్థను నిలబెట్టడంలో పురుషులతోపాటు మహిళా టైలర్లు కీలక పాత్ర పోషిస్తున్నారని పేర్కొన్నారు.స్వయం ఉపాధి తో అనేక కుటుంబాలు స్థిరపడుతున్నాయని తెలిపారు.చిన్న స్థాయి వ్యాపారంగా ప్రారంభమైన టైలరింగ్ వృత్తి,నేటి రోజుల్లో ఫ్యాషన్ రంగంలోనూ ప్రాధాన్యం సంతరించుకుందని చెప్పారు.గ్రామీణ ప్రాంతాల్లో మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పించడంలో ఈ వృత్తి ప్రధాన ఆధారంగా నిలుస్తోందని




వివరించారు.పండుగలు,వివాహాలు, పాఠశాల యూనిఫాంల తయారీలో వారి సేవలు అత్యంత ముఖ్యమని అన్నారు.తక్కువ పెట్టుబడితో ప్రారంభించగలిగే ఈ వృత్తి మహిళలకు ఆర్థిక స్వావలంబనను అందిస్తోందని పేర్కొన్నారు.ప్రభుత్వం అర్హులైన టైలర్లకు అందిస్తున్న రుణాలతోపాటు శిక్షణా కార్యక్రమాలను మరింత విస్తరించాలని కోరారు. యువతులు టైలరింగ్‌ను ఉపాధి మార్గంగా ఎంచుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అక్కెర వేణుగోపాలాచారి,మేడగం సామ్రాజ్యం,గంగిరెడ్డి సౌజన్య, గుండు అనిత,దల్లి శైలజ,గీద అమూల్య, వసంత తదితరులు, టైలర్లు పాల్గొన్నారు.

# పెళ్లి వేడుకలో పాల్గొన్న ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు

**అశ్వాపురం, ప్రభాతవార్త ఫిబ్రవరి 28;**

మల్లెలమడుగు గ్రామానికి చెందినఆవుల ధనలక్ష్మి & వెంకన్న కుమారుడు సంజయ్ కుమార్ అనిత ల పెళ్లి వేడుకలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు. ఈ సందర్భంగా వారి తల్లిదండ్రులకు, బంధువులకు శుభాకాంక్షలు తెలిపారు . ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఒరుగంటి భిక్షమయ్య, సీనియర్ నాయకులు గాదే కేశవరెడ్డి, ఒరుగంటి రమేష్ బాబు, ఊసా అనిల్ కుమార్, సర్పంచ్ లు మచ్చా నరసింహ రావు, సబ్కా పిచ్చయ్య లు మాదినేని రాంబాబు, తూము వీరరాఘవులు, కొండాబత్తుల ఉపేందర్, ఆవుల రవి నాయకులు కొడాలి వెంకటేశ్వర్రరావు,రాగం మల్లయ్య,మానాది వెంకన్న, బచ్చు వెంకటరమణ, తెల్లం వీరభద్రం, బరాజు సంపత్, గొడ్ల నాగేశ్వర రావు, దారపు శ్రీను తదితరులు పాల్గొన్నారు.



# ప్రజా సమస్యల పరిష్కరనికి కృషి చేస్తా

**- సర్పంచ్ ఇర్పా సాంబశివరావు**

**పినపాక, ప్రభాతవార్త,ఫిబ్రవరి 28:**



స్థానికంగా గ్రామంలో ఎటువంటి సమస్యలు ఉన్న తన దృష్టికి తీసుకురావాలని సంబంధిత అధికారుల గ్రామ ప్రజల, పాలకవర్గ సహకారంతో సమస్యలను పరిష్కరించడానికి కృషి చేస్తానని మల్లారం గ్రామపంచాయతీ సర్పంచ్ సాంబశివరావు అన్నారు.ఈ సందర్భంగా ఆయన గతంలో గ్రామంలో నిర్మించిన సీసీ రోడ్లకు ఇరువైపులా గ్రావెల్ నింప పోవడం వలన స్థానికులు సిసి రోడ్లపై రావడానికి ఇబ్బందులు



ఎదుర్కొన్నారు సమస్యను గుర్తించిన సర్పంచ్ సాంబశివరావు అధికారుల అనుమతితో పంచాయతీ పరిధిలోని రాజుపేట గొట్టేళ్ళ మల్లారం గ్రామాలలో ఉన్న సిసి రోడ్లకు ఇరువైపులా గ్రావెల్ ను నింపి ప్రజలకు అందుబాటులో తీసుకువచ్చారు.ఎంతోకాలంగా ఇబ్బంది పడుతున్న ప్రజలు తమ సమస్యను సర్పంచ్ పరిష్కరించడంతో సర్పంచ్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు భవిష్యత్తులో స్థానిక ప్రజలకు ఎటువంటి సమస్య ఎదురైనప్పటికీ తమ దృష్టికి తీసుకురావాలని ప్రజలను కోరారు.కార్యక్రమంలో పాలకవర్గ సభ్యులు జిమ్మిడి సుమన్,పోలిబోయిన సురేందర్,దాట్ల మోహన్ రావు,కోడిరెక్కల రమేష్,పోలిబోయిన శ్రీను,మోకాళ్ళ రాంగోపాల్,నల్లా సిల్వర్,జాడి కన్నయ్య, రమేష్, సత్యం,సాయితేజ తదితరులు పాల్గొన్నారు.

# గడ్డిగూడెంలో గ్రావెల్ రోడ్డు పనులు పూర్తి

**- సర్పంచ్ మద్దెల సమ్మయ్య**

**పినపాక, ప్రభాతవార్త, ఫిబ్రవరి 28:** మండల పరిధిలోని పోట్లపల్లి గ్రామపంచాయతీగడ్డిగూడెం గ్రామంలో గ్రామస్తుల ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న గ్రావెల్ రోడ్డు పనులను సర్పంచ్ మద్దెల సమ్మయ్య చొరవతో పూర్తయ్యాయి. వర్షాకాలంలో మట్టి బురద కారణంగా గ్రామంలో రాకపోకలు తీవ్రంగా అంతరాయం కలిగించడంతో పాటు పాఠశాలకు వెళ్లే విద్యార్థులు,రైతులు, వృద్ధులు అనేక ఇబ్బందులు పడుతున్నారు.సమస్యను గుర్తించిన సర్పంచ్ మద్దెల సమ్మయ్య గ్రామ అభివృద్ధిని దృష్టిలో ఉంచుకుని తక్షణ చర్యలు తీసుకుని గ్రావెల్ రోడ్డు వేయించారు.ఈ పనులు ఉపసర్పంచ్ కోరిపెల్లి రవీందర్, పంచాయతీ కార్యదర్శి సందీప్ పర్యవేక్షణలో పూర్తి చేసినట్లు వెల్లడించారు.రహదారి ఏర్పాటుతో గ్రామంలో అంతర్గత రాకపోకలు సులభతరమవడంతో పాటు అత్యవసర పరిస్థితుల్లో అంబులెన్స్ వంటి వాహనాలు సులభంగా చేరుకునే వీలుకల్పించబడింది.గ్రామస్తులు సర్పంచ్, ఉపసర్పంచ్, పంచాయతీ సిబ్బందికి కృతజ్ఞతలు తెలియజేశారు. భవిష్యత్తులో డ్రైనేజ్, వీధి లైట్లు వంటి మౌలిక సదుపాయాల అభివృద్ధికి సైతం చర్యలు తీసుకుంటామని పంచాయతీ సర్పంచ్ సమ్మయ్య తెలిపారు.

# అతివేగం వద్దు - అప్రమత్తతే ముద్దు

**- ఎస్పీ రోహిత్ రాజు**

**- సుదిమళ్ల ప్రమాద స్థలిని పరిశీలించి అధికారులకు కీలక ఆదేశాలు**



**ఇల్లందు, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త:**
రహదారి నిబంధనలు పాటించకపోవడం వల్ల విలువైన ప్రాణాలు గాల్లో కలిసిపోతున్నాయని, భవిష్యత్తులో ప్రమాదాలు పునరావృతం కాకుండా పటిష్ట చర్యలు చేపట్టాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు అధికారులను ఆదేశించారు. శనివారం ఇల్లందు పర్యటనలో భాగంగా, ఇటీవల సుదిమళ్ల ప్రధాన రహదారిపై జరిగినప్రమాద స్థలాన్ని ఆయన స్వయంగా సందర్శించారు. క్షేత్రస్థాయిలో పరిశీలన.. అధికారులతో సమీప్రమాదం జరిగిన తీరును, దానికి గల సాంకేతిక కారణాలను ఇల్లందు డిఎస్పీ వెంకన్న బాబును అడిగి తెలుసుకున్న ఎస్పీ, నివారణ చర్యలపై పలు సూచనలు చేశారు. నేషనల్ హైవే అధికారులతో సమన్వయంప్రమాదాలు జరిగే అవకాశం ఉన్న ప్రాంతాలను గుర్తించి, జాతీయ రహదారుల అధికారుల సహకారంతో అక్కడ హెచ్చరిక బోర్డులు, స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలి. వాహనదారులు విధిగా ట్రాఫిక్ నియమాలను పాటించేలా కఠిన చర్యలు తీసుకోవాలి. అతివేగమే శత్రువు మితిమీరిన వేగంతో వాహనాలు నడపడం వల్లే ఎక్కువ ప్రమాదాలు జరుగుతున్నాయని, వేగ నియంత్రణపై నిఘా ఉంచాలని సూచించారు. "ఒకరి అజాగ్రత్త వల్ల కుటుంబమంతా రోడ్డున పడుతుంది. వాహనదారులు తమ ఇంటి వద్ద ఎదురుచూసే కుటుంబ సభ్యులను గుర్తుంచుకుని సురక్షితంగా ప్రయాణించాలి. రోహిత్ రాజుతెలిపారుఈకార్యక్రమంలో జిల్లా ఎస్పీ వెంట ఇల్లందు డిఎస్పీ యు. వెంకన్న బాబు, సీఐ తాటిపాముల సురేష్, స్థానిక ఎస్సైలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# టీపీఎస్టీ జిల్లా కమిటీ ఎన్నిక


**టేకులపల్లి ఫిబ్రవరి 28 ప్రభాతవార్త :**
ఫోరం ఆఫ్ ఫిజికల్ సైన్స్ టీచర్స్ ( టి పి ఎస్ టి ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నూతన కమిటీ ఎన్నికయింది. శనివారం కొత్తగూడెంలోని ఆనందఖని జడ్పీహెచ్ఎస్ లో జరిగిన జిల్లా సమావేశంలో జిల్లా నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ మేరకు జిల్లా అధ్యక్షుడిగా ఎన్నికైన టేకులపల్లి జిహెచ్ఎస్ ఫిజిక్స్ ఉపాధ్యాయుడు ఎం మోహన్ రావు వివరాలు వెల్లడించారు. ఫోరం ఆఫ్ ఫిజికల్ సైన్స్ టీచర్ జిల్లా అధ్యక్షుడిగా ఎం మోహన్ రావు ( టేకులపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల ), ప్రధాన కార్యదర్శిగా ఏ శంకర్రావు ( జడ్పీహెచ్ఎస్ నెల్లిపాక బంజర ), గౌరవ అధ్యక్షులుగా ఎన్ రాజశేఖర్ ( ఏ ఎం ఓ ), గౌరవ కార్యదర్శిగా ఎస్ కే సైదులు ( సీఎంఓ ), కోశాధికారిగా ఎస్ యశోద ( పాల్వంచ), మహిళా ప్రతినిధిగా జీ అనురాధ ( కొత్తగూడెం), ఉపాధ్యక్షులుగా ప్రభు సింగ్ ( ఇల్లందు ), జె లక్ష్మి ( రుద్రంపూర్ ), బి బాసు ( భద్రాచలం), సహాయ కార్యదర్శులుగా బి బిచ్చ ( ములకలపల్లి ), ఉమాదేవి ( బూర్గంపాడు), డి రామిరెడ్డి ( పినపాక ), టెక్నికల్ కార్య దర్శులుగా టీ పాపారావు ( పాల్వంచ), సిహెచ్ శ్రీనివాస్( భద్రాచలం), డివిజనల్ ఇన్చార్జులుగా కే నాగేశ్వరరావు ( మణుగూరు), డి ఏ రామకృష్ణ ( భద్రాచలం), పి దుర్గా శైలజ ( పాల్వంచ), ఎం ఎం భాస్కరాచారి( దమ్మపేట ), బి దేవిలాల్ ( కొత్తగూడెం), ఎస్ శాంతకుమారి ( జూలూరుపాడు), ఎం రఘు ( ఇల్లందు) లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతనంగా ఎన్నికైన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎఫ్ పి ఎస్ టి కమిటీని రాష్ట్ర టి పి ఎస్ టి కమిటీ ఆమోదించినట్లు జిల్లా అధ్యక్షుడు మోహన్ రావు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్ష ,ప్రధాన కార్యదర్శులు మాట్లాడుతూ జిల్లాలోని భౌతిక శాస్త్ర ఉపాధ్యాయులకు ఏమైనా సమస్యలు ఉన్నా వెంటనే పరిష్కరిస్తామని ,అలాగే ఈ సంఘం ద్వారా ఏ కార్యక్రమాలు జరిగిన అందరూ ఉత్సాహంగా పాల్గొని విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు .ఈ కార్యక్రమంలో డీఎస్ఓ సంపత్ కుమార్ వివిధ మండలాలకు చెందిన ఫిజికల్ సైన్స్ టీచర్లు పాల్గొన్నారు.





# మార్గదర్శినిలో ఘనంగా సైన్స్ ఫెర్

**ఇల్లందు, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త:**
ఇల్లందు పట్టణంలోని మార్గదర్శిని గ్రూప్ ఆఫ్ స్కూల్స్ లో శనివారం జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని సైన్స్ ఫెర్ ను ఘనంగా నిర్వహించారు. పాఠశాల డైరెక్టర్లు మున్సిపల్ మాజీ చైర్మన్ దమ్మలపాటి వెంకటేశ్వరరావు, యాదగిరి రాంబాబు, ఆర్వపల్లి రాధాకృష్ణ సైన్స్ ఫెర్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి మనిషి జీవన విధానం సైన్స్ తోనే ముడిపడి ఉందన్నారు. ఈ సంవత్సరం జాతీయ సైన్స్ దినోత్సవం ముఖ్య ఉద్దేశ్యం"స్వదేశీ టెక్నాలజీస్ ఫర్ వికసిత్ భారత్త్ భారత దేశ సమగ్ర అభివృద్ధిలో సైన్స్ ప్రాముఖ్యతను గుర్తించడంతో పాటు, దేశీయంగా వివిధ వర్గాల పౌరులకు తమ దైనందిన జీవితంలో ఉపయోగపడేలా సైన్స్ ను, సైంటిఫిక్ రీసెర్చ్ ను ప్రోత్సహించడానికి ఈ థీమ్ కు రూపకల్పన చేశారని తెలిపారు. మానవ సంక్షేమంలో శాస్త్రవేత్తల కృషి, విజయాలను గుర్తించడం కూడా ఈ సైన్స్ దినోత్సవం లక్ష్యమని పేర్కొన్నారు. ప్రపంచవ్యాప్తంగా సైన్స్ అండ్ టెక్నాలజీ అభివృద్ధి చెందిన విధానాన్ని అర్థం చేసుకోవడం, అలాగే ఈ రంగంలో మరింత కృషి చేయాల్సిన అంశాలను అన్వేషించి ఆ దిశగా కృషి చేయాలని సూచించారు. పాఠశాల విద్యార్థుల్లో దాగిఉన్న వైజ్ఞానిక నైపుణ్యతను వెలికితీసి ప్రయోగాల ద్వారా ప్రదర్శించడం జరిగిందన్నారు. విద్యార్థుల ప్రయోగాలు ఎంతో ఆలోచింప చేశాయని తెలిపారు. అదే విధంగా విద్యార్థులకు క్విజ్, చిత్రలేఖనం తదితర పోటీ పరీక్షలను నిర్వహించి విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఒబల్లోజు వెంకన్న, గోపి, యాస్మిన్, మానస, రోజా తదితరులు పాల్గొన్నారు.




# గిరిజన విద్యాభివృద్ధికి సరికొత్త సంస్కరణలు: ఐటిడిఏ పిఓ బి. రాహుల్

- "ఉద్దీపకం"తో చిన్నారుల నైపుణ్యానికి పదును
- పదవ తరగతి విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలి
- పాత ఇల్లందు గిరిజన పాఠశాలలో ప్రాజెక్టు అధికారి ఆకస్మిక తనిఖీ

**ఇల్లందు, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త:**
గిరిజన చిన్నారుల ఉజ్వల భవిష్యత్తు కోసం ప్రభుత్వం విద్యా వ్యవస్థలో విప్లవాత్మక మార్పులు ప్రవేశపెట్టిందని, ఆ సంస్కరణలను క్షేత్రస్థాయిలో విజయవంతం చేయాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందని భద్రాచలం ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి (పిఓ) బి. రాహుల్ స్పష్టం చేశారు. శనివారం ఇల్లందు మండలంలోని పాత ఇల్లందులో గల ఏజిహెచ్ఎస్ గిరిజన సంక్షేమ శాఖ పాఠశాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. అక్షరమాలతో పరీక్ష.. అధికారుల సంతృప్తితనిఖీలో భాగంగా పిఓ నేరుగా తరగతి గదుల్లోకి వెళ్లి విద్యార్థుల అభ్యసన సామర్థ్యాన్ని పరిశీలించారు. "ఉద్దీపకం వర్క్ బుక్‌లోని అంశాలపై పిల్లలను బోర్డుపై అక్షరమాల, అధికారుల పేర్లు రాయించి పరీక్షించారు. విద్యార్థులు చురుగ్గా సమాధానాలు చెప్పడం, తప్పుల్లేకుండా రాయడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. ప్రతిరోజూ ఉద్దీపకం వర్క్ బుక్ ద్వారా విద్యార్థులతో చదవడం, రాయడం ప్రాక్టీస్ చేయించాలని ఉపాధ్యాయులను ఆదేశించారు. టెన్త్ విద్యార్థులకు దిశానిర్దేశంపదవ తరగతి పరీక్షలు సమీపిస్తున్న తరుణంలో విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం నింపే ప్రయత్నం చేశారు "పరీక్షలంటే భయం వద్దు.. పట్టుదలతో చదివి అత్యుత్తమ మార్కులు సాధించాలి" అని విద్యార్థులకు సూచించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. ఉదయం, సాయంత్రం వేళల్లో తప్పనిసరిగా స్టడీ అవర్స్ నిర్వహించాలి. చదువులో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక ఫోకస్ పెట్టాలి. ఒక్క విద్యార్థి కూడా బడి బయట ఉండకూడదు. పరీక్షలు ముగిసే వరకు విద్యార్థులను ఎట్టి పరిస్థితుల్లో ఇంటికి పంపరాదు. పాఠశాలలో సందడి.. చిన్నారికి పుట్టినరోజు శుభాకాంక్షలువిధుల నిర్వహణలో కఠినంగా ఉంటూనే, పిఓ తనలోని మానవత్వాన్ని చాటుకున్నారు. జిపిఎస్ పాఠశాలలో ఐదవ తరగతి చదువుతున్న ఒక బాలిక పుట్టినరోజు అని తెలుసుకున్న ఆయన, స్వయంగా ఆ చిన్నారికి ఆశీస్సులు అందించి చాక్లెట్లు పంపిణీ చేశారు. ఈ ఆకస్మిక తనిఖీలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.








**ఇల్లెందు, గుండాల, టేకులపల్లి**

# కేఓసిలో దుమ్ము నివారణ చర్యలు శూన్యం

**- కనిపించని ఓబీ నీటి ట్యాంకర్లు**

**- నెలవారీగా బిల్లులు చేసుకుంటున్న వైనం**

**- బిల్లులు కావడంలో కేఓసీ పీఓ హస్తం..?**

**టేకులపల్లి ఫిబ్రవరి 28 ప్రభాతవార్త :**
కోయగూడెం ఓసిలో దుమ్ము నివారణ చర్యలు చేపట్టడంలో కెఓసి ప్రాజెక్ట్ అధికారి విఫలమయ్యారు. కోయగూడెం ఓసి లోనీ అంతర్గత వీధుల్లో ట్యాంకర్ల ద్వారా నీళ్లు చల్లించకపోవడంతో కె ఓ సి మొత్తం దుమ్ముమయంగా మారింది. కేవలం సింగరేణి ట్యాంకర్ ద్వారా మాత్రమే నీళ్లు చలిస్తున్నారుటెండర్ నిబంధనల మేరకు ఓబీ యాజమాన్యం ఆధ్వర్యంలో మూడు నీటి ట్యాంకర్ల ద్వారా కూడా నీళ్లు చల్లించాల్సి ఉంటుంది. కానీ మూడు ట్యాంకర్లను నిర్వహించకపోవడం గమనార్హం.

**- కేఓసి అంతా దుమ్ముమయం..**

నిత్యం ఓబి యాజమాన్యం ఆధ్వర్యం లో 3 ట్యాంకర్లు , ఒక సింగరేణి ట్యాంకర్ ద్వారా నిత్యం నీళ్లు చల్లించాల్సి ఉంటుంది. కానీ కేవలం సింగరేణి ట్యాంకర్ ద్వారా తు తూ మంత్రంగా మాత్రమే నీళ్లు చల్లిస్తున్నారు. ఓబి యాజమాన్యం ఏర్పాటు చేయాల్సిన మూడు ట్యాంకర్లను ఇక్కడ ఏర్పాటు చేయలేదు. దీంతో ఓసి లోని అంతర్గత వీధులు, చెక్ పోస్ట్,కోల్ యార్డ్ ప్రాంతాలలో విపరీతమైన దుమ్ము ఎగిసిపడుతూ ఉంది. సింగరేణి, ఆఫ్ లోడింగ్ కార్మికులు విధులు నిర్వహించలేకపోతున్నారు.

**- బిల్లులు చేయడంలో కేఓసి పిఓ హస్తం..?**

నిబంధనల మేరకు మూడు ట్యాంకర్లు ఏర్పాటు చేయాల్సి ఉన్నప్పటికీ ఇక్కడ ఒక్క ట్యాంకర్ కూడా ఓబి యాజమాన్యం ఏర్పాటు చేయలేదు. కానీ ప్రతి నెల మూడు ట్యాంకర్ల ద్వారా నీళ్లు చల్లుతున్నట్లుగా బిల్లులు మాత్రం చేసుకుంటున్నట్లు విశ్వసనీయ సమాచారం. కోయగూడెం ప్రాజెక్టు అధికారి కనుసనల్లోనే నీటి ట్యాంకులకు సంబంధించిన బిల్స్ అవుతున్నాయని తెలిసింది. ఇలా లక్షలాది రూపాయల సింగరేణి సొమ్మును గంపగుత్తాగా కోయగూడెం ప్రాజెక్టు అధికారి ధారాధత్తం చేయడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

**- అనారోగ్యం బారిన పడిన కార్మికులు..**

కేఓసిలో దుమ్ము నివారణ చర్యలు చేపట్టకపోవడంతో పలువురు కార్మికులు అనారోగ్యం బారిన పడ్డారు. ఓ మెకానికల్ ఫోర్ మెన్, క్వాలిటీ విభాగంలోని ఓ కార్మికుడు అనారోగ్యం బారిన పడ్డారు. ఇదే విషయాన్ని పలుమార్లు కోయగూడెం ఓసి పీవో దృష్టికి సేఫ్టీ , మైనింగ్ కమిటీ సభ్యులు తీసుకువెళ్లినప్పటికీ కె ఓ సి పి ఓ పెడచెవిన పెట్టడం శోచనీయం అని కార్మిక సంఘాలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

## కల్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ



**దమ్మపేట, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త:**

దమ్మపేట మండలం గండుగలపల్లి క్యాంపు కార్యాలయంలో ప్రభుత్వం నుండి లబ్ధిదారులకు మంజూరి కాబడిన షాదీముబారక్, కల్యాణలక్ష్మి చెక్కులను అశ్వారావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే జారె ఆదినారాయణ చేతుల మీదుగా పంపిణీ చేశారు. శనివారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో మొత్తం 88 మంది లబ్ధిదారులకు రూ. 88,10,208 విలువైన చెక్కులను అందజేస్తూ ఎమ్మెల్యే మాట్లాడుతూ పేద కుటుంబాల్లో ఆడపిల్లల వివాహానికి ప్రభుత్వం ఆర్థిక భారం తగ్గించేలా తోడ్పాటు అందిస్తోందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మహిళల అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రణాళికలు అమలు చేస్తోందని, స్వయం సహాయక సంఘాలద్వారా రుణాలు, ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నదని తెలిపారు. మహిళలు ఆర్థికంగా బలపడితే కుటుంబంతో పాటు సమాజం కూడా అభివృద్ధి చెందుతుందని చెప్పారు. బాల్యవివాహాలపై స్పందిస్తూ, 18 సంవత్సరాల వయస్సు పూర్తయ్యాకే వివాహాలు నిర్వహించాలని సూచించారు. చిన్న వయసులో వివాహాలు చేయడం వల్ల బాలికల ఆరోగ్యం, భవిష్యత్తు ప్రమాదంలో పడుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల అధికారులు, కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ మెరిట్ స్కాలర్‌షిప్‌కు విద్యార్థులు ఎంపిక

**అశ్వారావుపేట అర్బన్, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త:**



కేంద్ర ప్రభుత్వం అందించే అత్యంత ప్రతిష్టాత్మకమైన జాతీయ స్థాయి నేషనల్‌మీన్స్ కం మెరిట్ స్కాలర్షిప్ కు స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన ఇద్దరు విద్యార్థులు ఎంపిక అయ్యారు. పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న ఎ వీరేష్, బి మణిచందనరాజులు ఎంపిక కాగా ఈ విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పి హరిత అభినందించారు. ఎనఎంఎంఎస్ స్కాలర్షిప్ ద్వారా ఎంపికైన విద్యార్థికి పీజీ స్థాయి వరకు సంవత్సరానికి రూ.12వేల చొప్పున కేంద్ర ప్రభుత్వం అందిస్తుంది.

## టైలర్స్ డే వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే జారె

**అశ్వారావుపేట రూరల్, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త:**



అశ్వారావుపేటలో నిర్వహించిన ప్రపంచ టైలర్స్ డే వేడుకల్లో ఎమ్మెల్యే జారె ఆదినారాయణ హాజరయ్యారు. శనివారం టైలర్స్ యూనియన్ ఆధ్వర్యంలో టైలర్‌లను సన్మానించి వారి సేవలను కొనియాడారు. సమాజంలో ప్రతి వృత్తికి గౌరవం ఉందని ముఖ్యంగా టైలర్‌లు కుటుంబాల అవసరాలకు అనుగుణంగా దుస్తులుతయారు చేస్తూ ఆర్థిక వ్యవస్థలో తమ వంతు పాత్ర పోషిస్తున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వం స్వయం ఉపాధి వృత్తిదారులకు పలు రకాల ఆర్థిక సహాయ పథకాలు అమలు చేస్తోందని, అర్హులైన వారు వాటిని వినియోగించుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా పేద కుటుంబాలకు ఉపాధి అవకాశాలు కల్పించాలనే ఉద్దేశంతో నల్లబోతుల వరలక్ష్మి, ఊడ ఉమాదేవి అనే ఇద్దరు మహిళలకు ఎమ్మెల్యే తన సొంత నిధులతో రెండు కుట్టు మిషన్‌లను ఉచితంగా అందజేశారు. మహిళలు ఇంటి వద్దే ఉపాధి పొందుతూ ఆర్థికంగా స్వావలంబన సాధించాలని ఆకాంక్షించారు. అదేవిధంగా మినుగుల సుశీల కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధపడుతున్న విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే ఆమె నివాసానికి వెళ్లి పరామర్శించారు. వైద్య చికిత్సకు కావాల్సిన సహాయం అందించేందుకు అన్ని విధాలుగా అండగా ఉంటానని హామీ ఇచ్చారు. తదనంతరం ఎర్రంశెట్టి రంగనాథ్ నూతన ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా ప్రతి పేద కుటుంబానికి సొంత ఇల్లు కల్పించడమే తమ సంకల్పమని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో సుంకవల్లి వీరభద్రరావు, తుమ్మా రాంబాబు, జూపల్లి ప్రమోద్, కోల లక్ష్మీనారాయణ, బుసి పాండు, పాల్గొన్నారు.

## హైస్కూల్‌లో జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు

**అశ్వారావుపేట రూరల్, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త:**



స్థానిక జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలనుశనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సైన్స్ ఉపాధ్యాయులు లక్ష్మయ్య, మధు, చలపతిరావు, మధుబాబు, సువార్తమ్మ పర్వీన్ ల ఆధ్వర్యంలో విద్యార్థులకు క్విజ్, వ్యాసరచన, డ్రాయింగ్ పోటీలను నిర్వహించారు. విద్యార్థులు స్వయంగా తయారుచేసిన సైన్స్ మోడల్స్ ను ప్రదర్శించారు. 50కి పైగా ప్రదర్శనలను విద్యార్థులు తయారుచేసి ప్రదర్శించారు. అనంతరం ప్రధానోపాధ్యాయురాలు పరుచూరి హరిత అధ్యక్షతన నిర్వహించిన బహుమతి ప్రదానోత్సవ సభలో అన్ని పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతలును అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మానవ మనుగడలో శాస్త్రీయత మూలమని శాస్త్ర సాంకేతిక రంగాలలోవిద్యార్థులు కృషి చేయాలని మంచి కోసం కృత్రిమ మేధస్సు ను వినియోగించాలనిఉన్నత అవకాశాలను అందిపుచ్చుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎనఎసఎస్ వలెంటీర్‌ల స్వచ్ఛత కార్యక్రమం



**అశ్వారావుపేట అర్బన్, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త:**

జాతీయ సేవా పథకం ప్రత్యేక శిబిరం మూడవ రోజులో భాగంగా వ్యవసాయ కళాశాల అశ్వారావుపేట అసోసియేట్ డీన్ జె హేమంత కుమార్ ఆధ్వర్యంలో మల్లాయిగూడెంలో ఎనఎసఎస్ వాలంటీర్లు స్వచ్ఛత కార్యక్రమం శనివారం నిర్వహించారు. అందులో భాగంగా ప్లాస్టిక్ కలెక్షన్ పాయింట్లని గ్రామంలో ఏర్పాటు చేశారు. అనంతరం వారు గ్రామీణ మహిళలకు విలువ ఆధారిత ఉత్పత్తుల పైన శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. సొరకాయతో అప్పాలు, పాయసం, పుట్టగొడుగులతో పకోడీ తయారు చేయడం జరిగింది. గ్రామంలో మహిళలు జీవ ప్రాజెక్ట్ లో ప్రకృతి వ్యవసాయం ద్వారా పండించిన చిరుధాన్యాలతో పకోడీ, పాయసం, కిచిడి వంటి విలువ ఆధారిత ఉత్పత్తులను తయారు చేసారు. తదుపరి ఈ గ్రామంలో వారు నాటక ప్రదర్శన మరియు నృత్య ప్రదర్శనలు చేసి గ్రామాల్లో రైతులకు చేరువ అయ్యారు. ఈకార్యక్రమంలోఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు స్రవంతి, ఝాన్సీ రాణి, శ్రీజన్, గ్రామస్థులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫర నిలిపివేత

**అశ్వారావుపేట రూరల్, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త:**

రోడ్డు విస్తరణ పనుల్లో భాగంగా నేడు అనగా ఆదివారం అశ్వారావుపేట పట్టణంలో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని విద్యుత్‌శాఖ అధికారులు ఓ ప్రకటనలో తెలిపారు. కొత్త కరెంట్ టవర్స్‌పై 33కెవి, 11కెవి, ఎల్‌టి వైర్స్ వేయడం,పాత పోల్స్ తొలగించడం జరుగుతుందని కావున పట్టణంలో ఉదయం 9గంటల నుండి మధ్యాహ్నం 3గంటల వరకూ విద్యుత్ అంతరాయం ఉంటుందని కావున విద్యుత్ వినియోగదారులు గమనించి సహకరించాలని కోరారు.

## శ్రీ సాయిబాబా ఆలయంలో అన్నదానం

**తల్లాడ, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త**





మండల పరిధిలోని అన్నారుగూడెం గ్రామంలో శ్రీ షిరిడి సాయిబాబా 18వ వార్షికోత్సవం ముగింపు కార్యక్రమం అత్యంత వైభవోపేతంగా జరిగింది. మూడవ రోజు పూజా కార్యక్రమాల అనంతరం అన్నదాన కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. గత మూడు రోజుల నుంచి పూజా కార్యక్రమాలు జరుగుతుండగా మహిళలు కార్యక్రమంలో పాల్గొని పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ జిల్లా నాయకులు మట్టా దయానంద్ అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించి, పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో దుండేటి వీరారెడ్డి, ఆలయ కమిటి నిర్వాహకులు తుమ్మలపల్లి రమేష్, దుగ్గినేని గోపయ్య, పూనాటి సత్యం, నున్నా సాందీపులు, మారెళ్ళ వెంకటయ్య, ఆపద రామారావు, గోగుల వెంకటేశ్వర్లు, కోసూరి వెంకటేశ్వర్లు, గణేశుల రవి, మూకర ప్రసాద్, పగిడాల లచ్చిరెడ్డి, గోవిందు శ్రీను, నున్నా తిరుమలరావు పాల్గొన్నారు.




## ఘనంగా టైలర్స్ డే వేడుకలు

**దమ్మపేట రూరల్ ఫిబ్రవరి 28 ప్రభాతవార్త**



:ఫిబ్రవరి 28 టైలర్స్ డే వేడుకలను స్థానిక పంచాయతీ కార్యాలయం ప్రక్కన గట్ల సర్వేశ్వరరావు ఇంటి వద్ద మేర (దర్జీ) సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా అధ్యక్షులు మేడిది గవరయ్య జెండా ఎగరవేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ చేతివృత్తిని జీవనాధారంగా చేసుకొని జీవనం సాగిస్తున్న మేర (దర్జీ) కులస్తులకు కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని తద్వారా కుట్టు మిషన్లు, ఆర్థిక చేయూతను ప్రభుత్వం అందించాలని కోరారు. కార్యక్రమంలో గట్ల సర్వేశ్వరరావు, రావెల్లి అజయ్ కుమార్, వాన రాశి కోటేశ్వరరావు, నిమ్మల వెంకటేశ్వరరావు, మేడిది వెంకటరత్నం, రాంబాబు, శ్రీను,గట్ల వెంకన్న, నాగరాజు, వానరాశి రాఘవులు, వెంకన్న, రాజారావు,రెబ్బ సాయి, రాంబాబు రమేష్ లు పాల్గొన్నారు.

## గీతాంజలి హై స్కూల్లో సైన్స్ వేడుకలు

**దమ్మపేట రూరల్ ఫిబ్రవరి 28 ప్రభాతవార్త**



:స్థానిక ఇంగ్లీష్ మీడియం గీతాంజలి స్కూల్లో జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎస్ఐ బాలస్వామి, వైస్ ఎంపీపీ దారా మల్లికార్జునరావు, గాయత్రి ఆశ్రమం గురూజీ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పిల్లలు తయారు చేసినటువంటి సైన్స్ ప్రాజెక్టులను వీరు పరిశీలించారు. పిల్లలు తాము తయారుచేసిన ప్రాజెక్టులను అతిథులకు వివరించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ సైన్స్ మన జీవితంలో ఎంతో అనుబంధాన్ని కలిగి ఉందని విద్యార్థిని, విద్యార్థులు సైన్స్ ప్రాజెక్టులలో మంచి ప్రతిభ కనబరిచారని అన్నారు. ప్రిన్సిపల్ మేడిది వెంకటరత్నం విద్యాబుద్ధులతో పాటు అన్ని రంగాలలో పిల్లలను తీర్చిదిద్దుతున్న వైనం అభినందనీయమన్నారు. ప్రిన్సిపల్ మేడిది వెంకటరత్నం మాట్లాడుతూ ఫిబ్రవరి 28వ తేదీ ప్రపంచ సైన్స్ దినోత్సవం గా జరుపుకోవడం విశిష్టతను వివరించారు. సర్ సివి రామన్ రామన్ ఎఫెక్ట్స్ కనుగొన్నదగిన దాని దీని వలన సైన్స్ ఎంతో పురోగతి సాధించిందని అందువల్లనే ప్రతి ఫిబ్రవరి 28 తేదీన సైన్స్ దినోత్సవం జరుపుకుంటామని తెలిపారు. కార్యక్రమంలో విద్యార్థి విద్యార్థులు తల్లిదండ్రు లు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీలకు కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలి




**దమ్మపేట, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త:**

అంగన్‌వాడీలకు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని సీఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పిట్టల అర్జున్ డిమాండ్ చేశారు. శనివారం జరిగిన సమావేశంలో అర్జున్ మాట్లాడుతూ అంగన్వాడీల కేంద్రాల పర్యవేక్షణ బాధ్యతలు స్థానిక సర్పంచుల చేతులలో పెట్టడం అంటే అంగన్వాడీలను ఐసిడిఎస్ ఉద్యోగులన అవమానపరచడమేనని అన్నారు. గ్రామ పంచాయతీల పెత్తనం కిందికి వెళితే రాజకీయ వత్తిడి, తమకు నచ్చని వారి పై కక్ష సాధింపు చర్యలు పాల్పడే అవకాశం ఉందని అన్నారు. అంగన్వాడీలు తమ సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వం ముందు తమ సమస్యలను పెడితే వాటిని పట్టించుకోకుండా నూతన విద్యా విధానం ముందుకు తెస్తూ ఆన్లైన్ క్లాసులు పెడతామని అంటుందని మారుమూల గ్రామాలలో నెట్ సౌకర్యం అంగన్వాడీల దగ్గర సరైన ఫోన్ సౌకర్యాలు లేనప్పుడు క్లాసులు ఎలా విని అర్థం చేసుకుంటారని అన్నారు. అంగన్‌వాడీ టీచర్‌ల, ఆయాల న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కవిత, ఝాన్సీ, సోమమ్మ, సిఐటియు నాయకులు రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.




## వైరా మండల సర్పంచుల సంఘం

# అధ్యక్షులు గా శీలం చంద్రశేఖర్ రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నుకున్న

### వైరా మండల

### గ్రామపంచాయతీల సర్పంచులు

వైరా రూరల్ ఫిబ్రవరి 28 ప్రభాతవార్త

వైరా శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ సమక్షంలో గ్రామపంచాయతీ సర్పంచుల అభిప్రాయాన్ని తెలిజేసి ఏకగ్రీవంగా నారపునేనిపల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ శీలం చంద్రశేఖర్ రెడ్డి ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగినది ఈ సందర్భంగా గా శాసనసభ్యులు శ్రీ మాలోత్ రాందాస్ నాయక్ శాలువాతో శీలం



చంద్రశేఖర్ రెడ్డి వారితో పాటు గ్రామపంచాయతీ సర్పంచుల.. ఘనంగా సన్మానించారు సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు..ఎన్నిక కాబడిన సర్పంచుల సంఘం కార్యవర్గం అధ్యక్షులు శీలం చంద్రశేఖర్ రెడ్డి, ఉపాధ్యక్షులు జెర్రిపోతుల వినోద్ కుమార్, ఉపాధ్యక్షులు జవ్వాజి అశ్వినీ, కార్యదర్శి బానోత్ బాలాజీ లను ఎన్నుకున్నారు.. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు శీలం వెంకట నర్సి రెడ్డి, సర్పంచులు మేడూరి రామారావు, మన్నెం హనుమంతరావు, తడికమళ్ళ నాగార్జున, నూతి వెంకటేశ్వరరావు, మరియు లక్కిరెడ్డి ప్రభాకర్, జవ్వాజి నాగరాజు, ఉప సర్పంచ్ షేక్ ఇస్మాయిల్ తదితర పాల్గొన్నారు.

## నెమలి జాతర సందర్భంగా ప్రత్యేక బస్సులు

వైరా టౌన్ ఫిబ్రవరి 28 (ప్రభాతవార్త)

నెమలి శ్రీ వేణుగోపాల స్వామి కళ్యాణం (జాతర )సందర్భంగా మార్చి 2వ తేదీన వైరా బస్టాండ్ నుండి గంపలగూడెం మండలం నెమలి గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ వేణుగోపాల స్వామి వారి కళ్యాణానికి (నెమలి జాతరకు) ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేసినట్లు ఆర్టీసీ మధిర డిపో మేనేజర్ ఆర్. రామయ్య ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ప్రత్యేక బస్సులు 2వ తేదీ(సోమవారం )తెల్లవారుజామున ఉదయం 5:00 గంటల నుండి వైరా బస్టాండ్ నుంచి ప్రతి 30 నిమిషాలకు ఒక బస్సు అందుబాటులో ఉంటుందని. అదేవిధంగా ఆరోజు రాత్రి స్వామి వారి కళ్యాణం అయిపోయేంత వరకు కూడా నెమలి నుంచి వైరాకు ప్రత్యేక బస్సులు అందుబాటులో ఉంటాయని వారు తెలిపారు. ఈ సదవకాశాన్ని వైరా మరియు పరిసర ప్రాంతాల భక్తులు, ప్రయాణికులు సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. వైరా నుండి నెమలిచార్జీ వివరములుపెద్దలకు:60/పిల్లలకు :30/తెలంగాణ ఆధార్ కార్డు కలిగి ఉన్న మహిళలకు ఫ్రీ బస్ సౌకర్యం కలదు. భక్తులు రద్దీని అనుగుణంగా అదనపు బస్సులు ఏర్పాటు చేస్తామని వారు తెలిపారు.

## ప్రతి ఉద్యోగి పదవి విరమణ చరిత్రలో మైలురాయిగా నిలిచిపోతుంది

### నాగేశ్వరరావు ఉద్యోగ పదవి విరమణ సన్మాన మహోత్సవం

ఏన్కూరు,ఫిబ్రవరి 28, ప్రభాతవార్త :

ప్రతి ఉద్యోగికి పదవి విరమణ చరిత్రలో మైలురాయిగా నిలిచిపోతుందని పి. ఆర్.టి.యు మాజీ రాష్ట్ర అసోసియేటెడ్ అధ్యక్షులు కూరాకుల సైదయ్య అ న్నారు.మండల కేంద్రమైన ఏనుకూరులోని ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయు డిగా పనిచేస్తూ ఎంతో మంది విద్యార్థులను ఉన్నత ఉద్యోగులుగా తీర్చిదిద్ది న యం.నాగేశ్వరరావు పదవి విరమణ కార్యక్రమం..తోటి ఉద్యోగులు..విద్యా ర్థుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.సన్మాన కార్యక్రమంలో ఉపాధ్యా యుడు యం.నాగేశ్వరరావు..పుణ్య దంపతులకు పూలమాలలు వేసి ఘనం గా సన్మాన మహోత్స వం నిర్వహించారు.ఈసందర్భంగా పి.ఆర్.టి.యు..మా జీ రాష్ట్ర అసోసియేటెడ్ అధ్యక్షులు కూరాకుల సైదయ్య..తోటి ఉపాధ్యాయు లు మాట్లాడుతూ..నాగేశ్వరరావు ఉపాధ్యాయ ఉద్యోగం విషయములో ఎక్క డ రాజీ పడకుండా తమ పదవి విరమణ వరకు ఎంతోమంది విద్యార్థులను ఉన్నతులుగా తీర్చిదిద్దారని వారు కొనియాడారు.ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి పద వి విరమణ తప్పదని..ఉద్యోగ నిర్వహణలో ఆయన చేసిన సేవలు చిరస్మర ణీయం మనీ వారు కొనియాడారు.ఈ పదవి విరమణ కార్యక్రమంలో ఏన్కూ రు పి.ఆర్.టి.యు మండల అధ్యక్షుడు భానోత్ గోపి,ప్రధాన కార్యదర్శి బత్తు ల వెంకటేశ్వర్లు,జిల్లా కార్యదర్శి సురేష్,మండల అసోసియేటెడ్ అధ్యక్షులు కిరణ్,సీనియర్ నాయకులు మోతిలాల్,శ్యామల,కార్యవర్గ సభ్యులు,ఉపా ధ్యాయులు,తదితరులు పాల్గొన్నారు.




## ఎన్నికల వరకే రాజకీయాలు

### అందరం ఒక కుటుంబంలో కలిసి పని చేద్దాం

### వైరా మున్సిపాలిటీని మోడల్

### మున్సిపాలిటీగా తీర్చిదిద్దే బాధ్యత నాది

### ఎమ్మెల్యే రాందాస్ నాయక్

వైరా టౌన్ ఫిబ్రవరి 28 (ప్రభాతవార్త)



వైరా మున్సిపాలిటీ సాధారణ సమావేశానికి నూతనంగా ఎన్నికైన మున్సిపల్ చైర్ పర్సన్ కాపా చంద్రకళ అధ్యక్షతన నిర్వహించిన సభలో వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ముందుగా కౌన్సిల్ సమావేశానికి వైరా మున్సిపాలిటీ పరిధిలోని 20 వార్డులకు చెందిన కౌన్సిలర్ సభ్యులు హాజరయ్యారు. కౌన్సిల్ సమావేశంలో 13 అంశాలతో కూడిన వివిధ రకాల పనులకు కౌన్సిల్ సభ్యుల ఆమోదం కోసం సభలో ప్రస్తావించారు. అనంతరం ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే రాందాస్ నాయక్ మాట్లాడుతూ ఎన్నికల వరకే రాజకీయాలని ఎన్నికలు ముగిసిన తర్వాత అందరం ఒక కుటుంబ సభ్యుల కలిసిమెలిసి పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. 20 వార్డులలో గెలుపొందిన అభ్యర్థులు తనకు సమానమని అందరికీ ఒకేలా సమన్యాయం చేస్తానని తరతమ భేదం లేకుండా తన బాధ్యత నిర్వర్తిస్తానని ఆయన హామీ ఇచ్చారు. నూతనంగా ఎన్నికైన కౌన్సిలర్లు తమ వార్డు అభివృద్ధి కోసం ఇచ్చిన వాగ్దానాలు నెరవేర్చే బాధ్యత నాది అని ఆయన అన్నారు. వైరా మున్సిపాలిటీ అభివృద్ధి కోసం ఇప్పటికే సుమారు 15 కోట్ల రూపాయల నిధులు మంజూరు చేయించానని అందుకు సంబంధించిన పనులు వచ్చే నెల నుండి ప్రారంభం కాబోతున్నాయని వైరా మున్సిపాలిటీ అభివృద్ధి కోసం ఇంకా ఎన్ని నిధులైన తేవడానికి సిద్ధంగా ఉన్నానని అభివృద్ధి చేసే విషయంలో రాజీ పడే ప్రసక్తే లేదని ఆయన అన్నారు. మున్సిపల్ చైర్మన్ డాక్టర్ కాపా చంద్రకళ, మున్సిపల్ వైస్ చైర్మన్ కట్ల సంతోష్, మున్సిపల్ కమిషనర్ గురులింగం, వార్డు కౌన్సిలర్లు. మున్సిపల్ కార్యాలయ సిబ్బంది వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపాలిటీ నూతన పాలకవర్గాన్ని సన్మానించిన రిటైర్డ్ ఉద్యోగులు

వైరా టౌన్ ఫిబ్రవరి 28 (ప్రభాతవార్త)



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం వైరా మండల యూనిట్ అధ్యక్షులు చల్లా కృష్ణారావు సారధ్యంలో రిటైర్డ్ ఉద్యోగుల సంఘం సభ్యులు వైరా మున్సిపల్ చైర్మన్ శ్రీమతి చంద్రకళ ని, వైస్ చైర్మన్ శ్రీ కట్ల సంతోష్ ని, మునిసిపల్ కమిషనర్ శ్రీ గురలింగం ని ఘనంగా సత్కరించారు. రిటైర్డ్ ఉద్యోగులు పైడిపల్లి సత్యనారాయణ, టివి కృష్ణయ్య సూరి, పైడిపల్లి శరత్ బాబు, సామినేని వెంకటేశ్వరరావు, షేక్ వలిజాన్, సిహెచ్ యస్ వి ప్రసాద్, ఎన్ పెంటయ్య, జగన్నాధ రావు, సరస్వతి. శారద, జీవి కృష్ణారావు, సూతకాని ప్రసాద్, మిట్టపల్లి పుల్లారావు, కొదమూరు రవి తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలకు మైక్ సెట్ వితరణ

కారేపల్లి ఫిబ్రవరి 28 ప్రభాతవార్త



సింగరేణి మండలం, గోవిందు తండా గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో విద్యాభివృద్ధికి తోడ్పడే విధంగా గ్రామానికి చెందిన బర్మావత్ కోటి మైక్మొత్ స్పీకర్‌ను పాఠశాలకు వితరణగా అందజేశారు.పాఠశాల ప్రాంగణంలో శనివారం జరిగిన సమావేశంలో ప్రధానోపాధ్యాయులు కే రవి మాట్లాడుతూపాఠశాల కార్యక్రమాలు, ప్రార్థన సమయాలు, ప్రత్యేక దినోత్సవాలు సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణకు ఈ మైక్ సిస్టమ్ ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. విద్యార్థుల ప్రతిభాభివృద్ధికి గ్రామస్థుల సహకారం అభినందనీయమని పేర్కొన్నారు. గ్రామానికి చెందిన దాతబర్మావత్ కోటి మాట్లాడుతూ, గ్రామంలోని పిల్లలకు మెరుగైన విద్యా వాతావరణం కల్పించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, భవిష్యత్తులో కూడా పాఠశాల అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలదేవిక గ్రామ పెద్దలు పాలిత్య వీరన్న, పులి బుజ్జి జానయ్య, బర్మావత్ లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రశ్నించడం పరిశోధించడం ఆలోచించడం నేర్చుకోవాలి

### కరస్పాండెంట్ మల్లెల నాగేశ్వర్‌రావు

కారేపల్లి ఫిబ్రవరి 28 ప్రభాతవార్త

విద్యార్థులు ప్రధానంగా ప్రశ్నించడం పరిశోధించడం ఆలోచించడం నేర్చుకోవాలని బ్రిలియంట్ పాఠశాల కరస్పాండెంట్ మల్లెల నాగేశ్వరరావు అన్నారుజాతీయ సైన్స్ డే సందర్భంగా బ్రిలియంట్ స్కూల్‌లో విద్యార్థుల సృజనాత్మకతకు వేదికగా సైన్స్ ఎగ్జిబిషన్ శనివారం ఘనంగా నిర్వహించారు. ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 28న సివి రామన్‌గుర్తుగా జాతీయ సైన్స్ డే జరుపుకుంటారు.పాఠశాలలో 1వ తరగతి నుండి 6వ తరగతి వరకు విద్యార్థులు వివిధ సైన్స్ ప్రాజెక్టులతో పాల్గొన్నారు. ముఖ్యంగా అగ్నిపర్వత విస్ఫోటనం మోడల్, వర్షపు నీటి సంరక్షణ, సోలార్ ఎనర్జీ వినియోగం, మాగ్నెటిజం, వాయు కాలుష్యం నివారణ వంటి అంశాలపై విద్యార్థులు రూపొందించిన ప్రాజెక్టులు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగాపాఠశాల కరస్పాండెంట్ మల్లెల నాగేశ్వరరావు...మాట్లాడుతూ, "సైన్స్ మన దైనందిన జీవితంలో ఒక భాగం. విద్యార్థులు ప్రశ్నించడం, పరిశోధించడం, ఆలోచించడం నేర్చుకోవాలి" అని తెలిపారు. ఉపాధ్యాయులు విద్యార్థులను ప్రోత్సహిస్తూ, శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమానికి తల్లిదండ్రులు, గ్రామ ప్రజలు హాజరై విద్యార్థుల ప్రతిభను అభినందించారు. ఉత్తమ ప్రాజెక్టులకు బహుమతులు ప్రదానం చేశారు.బ్రిలియంట్ స్కూల్ నిర్వహించిన ఈ సైన్స్ ఎగ్జిబిషన్ విద్యార్థులలో శాస్త్రీయ చైతన్యాన్ని పెంపొందించడంలో ముఖ్యపాత్ర పోషించింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విజిమోన్, షైనీ, ఇందిర, సరోజ, మోనిక, ముంతాజ్, ఉమా రాణి, జ్యోతి పాల్గొన్నారు...



# జెవిఆర్ ప్రభుత్వ కళాశాలలో ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం...

**సత్తుపల్లి ఫిబ్రవరి 28 ప్రభాతవార్త:**

జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని సత్తుపల్లి జెవిఆర్ ప్రభుత్వ కళాశాల నందు సైన్స్ విభాగంలో వివిధ పోటీ కార్యక్రమాలు శనివారం నిర్వహించారు. కళాశాలలోని అన్ని సైన్స్ విభాగాలు సంయుక్తంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించగా, విద్యార్థుల కోసం క్విజ్ , ఉపన్యాస పోటీలు, నిర్వహించారు.విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్. గోపి హాజరై మాట్లాడుతూ, భారత ప్రముఖ శాస్త్రవేత్త సి వి రామన్ జీవితాన్ని విద్యార్థులు ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. సైన్స్ పై అవగాహన పెంపొందించుకోవడం, ఆసక్తిని అభివృద్ధి చేసుకోవడం, సమాజంలో శాస్త్ర విజ్ఞానం యొక్క ఉపయోగాలను తెలుసుకోవడం అవసరమని విద్యార్థులకుపిలుపునిచ్చారు.వైస్ ప్రిన్సిపాల్ షేక్ పీర్ సాహెబ్ మాట్లాడుతూ, విద్యార్థులు తమ చుట్టూ ఉన్న పరిసరాలను పరిశీలిస్తూ శాస్త్రీయ దృక్పథాన్నిపెంపొందించుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో రసాయన శాస్త్ర విభాగాధిపతి వై. మహేష్ బోటనీ విభాగాధిపతి డాక్టర్ ఎస్. బాబు మ్యాథమెటిక్స్ విభాగాధిపతి బి. వెంకటేశ్వర్లు రసాయన శాస్త్ర



అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ ఎం. బాలకృష్ణ ఫిజిక్స్ విభాగానికి చెందిన బి. రాజ్యలక్ష్మి ్మ కంప్యూటర్ సైన్స్ అధ్యాపకుడు ఎం. శ్రీనివాసరావు కామర్స్ విభాగాధిపతి ఓ. చెన్నారావు పాల్గొన్నారు.పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్. గోపి వైస్ ప్రిన్సిపాల్ షేక్ పీర్ సాహెబ్ చేతుల మీదుగా బహుమతులు ప్రదానం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో అధ్యాపకులు విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.




# ఆర్టీసీ కార్గో ద్వారా ఇంటి వద్దకే సీతారాముల కళ్యాణ తలంబ్రాలు...

**- రూ.151 లతో భక్తుల చెంతకు తలంబ్రాలు...**

**- పోస్టర్ ఆవిష్కరించిన డిఎం లక్ష్మీనారాయణ...**

**సత్తుపల్లి ఫిబ్రవరి 28 ప్రభాతవార్త:**



శ్రీరామనవమి సందర్భంగా భద్రాచలంలో జరగబోయే శ్రీ సీతారామ చంద్రుల కళ్యాణోత్సవ ముత్యాల తలంబ్రాలను భక్తుల ఇంటి వద్దకు కేవలం రూ151 రూపాయలతో అందజేయనున్నట్లు సత్తుపల్లి డిపో మేనేజర్ గురిజాల లక్ష్మీ ్మనారాయణ తెలిపారు.శనివారం వారి కార్యాలయం నందు తలంబ్రాల పోస్టర్ను ఆవిష్కరించిన అనంతరం ఆయన మాట్లాడుతూ సుదూర ప్రాంతాల నుండి భద్రాచలం వెళ్ళలేని భక్తుల సౌకర్యార్థం టీజీఎస్ఆర్టిసి లాజిస్టిక్స్ ద్వారా ముత్యాల తలంబ్రాలను భక్తుల ఇంటి వద్దకు చేరవేస్తున్నట్లు డిపో మేనేజర్ తెలిపారు. సత్తుపల్లి డిపో పరిధిలో ముత్యాల తలంబ్రాలు కావలసినవారు ఆన్లైన్ ద్వారా డబ్ల్యూ డబ్ల్యూ డబ్ల్యూ. టి జి ఎస్ ఆర్ టి సి లాజిస్టిక్ గవర్నమెంట్. ఇన్ బుకింగ్ చేసుకోవచ్చునని అన్నారు. అదేవిధంగా ఆర్టీసీ లాజిస్టిక్స్ కౌంటర్ లలో కూడా సంప్రదించవచ్చునని అన్నారు. మరిన్ని వివరాలకు సత్తుపల్లి 9154298585 7981790551, అశ్వరావుపేట 7337072844, విఎం బంజర 8185851075, కల్లూరు 8688972823, అన్నపురెడ్డిపల్లి 9701573644 నంబర్లకు ఫోన్ చేసి కూడా బుకింగ్ చేసుకోవచ్చని అన్నారు. సత్తుపల్లి డిపో పరిధిలోని భక్తులందరూ ఈ సదా అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా డి ఎం కోరారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మెకానికల్ ఇంజనీర్ చిలువేరు సాహితి, ఏడీసీలు ఇజ్రాయిల్, అప్పారావు, ఆఫీస్ సిబ్బంది బాబురావు, కోటేశ్వరరావు, వి బి ఓ ఆనందరావు, కార్గో డిపో మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ ఎస్కె. మునీర్ పాషా తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలల్లో జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు

**- బాలమేళాలో విద్యార్థుల సాంకేతిక ప్రదర్శనలు**

**జూలూరుపాడు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 28:**

మండల పరిధిలోని జూలూరుపాడు, పాపకొల్లు, కాకర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలతో పాటు సాయి ఎక్సలెంట్ ప్రైవేట్ పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బాలమేళాలో ఆయా పాఠశాలల విద్యార్థినీ, విద్యార్థులు శాస్త్ర సాంకేతిక ప్రదర్శనలు ఇచ్చారు. జూలూరుపాడు ఉన్నత పాఠశాల కేంద్రంగా జరిగిన మండల స్థాయి బాలమేళా కార్యక్రమంలో వివిధ కాంప్లెక్స్ నుంచి విజేతలైన విద్యార్థులకు తెలుగు, ఇంగ్లీషు, గణితం సబ్జెక్టులలో పోటీలు నిర్వహించారు. ఉత్తమ ప్రతిభను కనబరిచిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ప్రతిభను కనుగపరచిన విద్యార్థులను జిల్లా స్థాయి పోటీలకు ఎంపిక చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ జుంకీలాల్, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు లక్ష్మీ ్మనరసయ్య, మీరా సాహెబ్ పాల్గొన్నారు. కాకర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన బాలమేళాలో విద్యార్థినీ, విద్యార్థులు ప్రదర్శించిన సైన్స్ ప్రాజెక్ట్స్ అందర్నీ ఆకట్టుకున్నాయి. భవిష్యత్తులో బాగా చదివి దేశానికి ఉపయోగపడే సాంకేతికతలో విద్యార్థులు భాగస్వాములు కావాలని సీనియర్ శాస్త్ర ఉపాధ్యాయులు సంపత్ కుమార్ ఆకాంక్షి ంచారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు మద్దిశెట్టి శ్రీనివాసరావు, బోధన, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు. మండల కేంద్రంలోని సాయి ఎక్సలెంట్ పాఠశాలలో మెగా సైన్స్ ఫెయిర్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు, జిల్లా కబడ్డీ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ లేళ్ళ వెంకటరెడ్డి, పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ బాదావత్ రవి, ప్రభుత్వ వైద్యాధికారి డాక్టర్ వెంకటేశ్వర్లు, జెఎస్టియూ, జేఏసీ చైర్మన్ రంజిత్ హాజరై రిబ్బన్ కట్ చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. విద్యార్థుల శాస్త్ర సాంకేతిక ప్రదర్శనలను తిలకించి అభినందించారు. ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులని, విద్యార్థులు ప్రాథమిక విద్యనుంచే శాస్త్ర ప్రయోగాలపై దృష్టి సారించి భవిష్యత్తులో తమ వంతు





బాధ్యత వహించాలని అన్నారు. సైన్స్ ఫెయిర్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి విద్యార్థుల్లో దాగి ఉన్న పరిశోధనాత్మక ప్రతిభను వెలికి తీస్తున్నందుకు పాఠశాల యాజమాన్యాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఛైర్మన్ హుస్సేన్, కరస్పాండెంట్ కృష్ణ ప్రసాద్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మంగీలాల్ నాయక్, వెంగన్నపాలెం మాజీ ఎంపీటీసీ దుద్దుకూరి మధుసూదన్ రావు, బేతాళపాడు సర్పంచ్ మహేష్, నాయకులు వల్లోజి రమేష్, కిషన్, భవిష్య కళాశాల కరస్పాండెంట్ రాంరెడ్డి, ప్రైవేటు విద్యాసంస్థల జిల్లా సెక్రటరీ, సెయింట్ పీటర్స్ మోడల్ స్కూల్ కరెస్పాండెంట్ జోహార్ జో, పాఠశాల డైరెక్టర్లు ఆరెబోయిన నాగలక్ష్మి ్మ, జక్కుల శివకుమారి, ఉపాధ్యాయులు నాగరాజు, అనిత, అశోక్, నబీన, దుర్గ భవాని, సత్యవతి, రమేష్, ఉదయభాను, పావని, కళ్యాణి, ప్రశాంతి, భార్గవి, నందిని, అరుణ, స్వాతి, త్రివేణి, శిరీష, రిచిత, అరుణ, రమాదేవి, సౌజన్య, హైమావతి, శాంతమ్మ, భాస్కర్, తల్లిదండ్రులు పాల్గొన్నారు.




# సింగరేణిలో పదవీవిరమణ పొందిన ఉద్యోగినీ సన్మానించిన ఎఐటియుసి నాయకులు....

**సత్తుపల్లి ఫిబ్రవరి 28 ప్రభాతవార్త:**

సత్తుపల్లి జలగం వెంగళరావు ఓపెన్ కాస్ట్ లో ఈ పి ఆపరేటర్ కం మెకానిక్ గా విధులు నిర్వహిస్తూ శనివారంపదవీవిరమణ పొందిన తన్నీరు సత్యనారాయణ( ఈ.పి ఆపరేటర్ కామ్ మెకానిక్), కార్మికుడిని గుర్తింపు సంఘం ఎఐటియుసి సత్తుపల్లి బ్రాంచ్ కమిటీ ఆధ్వర్యంలో శాలువ కప్పిఘనంగాసన్మానించుకున్నారు,. అనంతరం ఆ సంఘంసత్తుపల్లి కార్యదర్శి సుధాకర్ మాట్లాడుతూ సింగరేణి సంస్థకు వారు చేసిన సేవలను గుర్తుచేశారు, సర్వీస్ లో ఎటువంటి రిమార్క్ లేకుండా ఎంతో అంకితభావంతో విధులు నిర్వహించారని ఈ సందర్భంగా సత్యనారాయణ ను కొనియాడారు. పదవీవిరమణ పొందిన తన్నీరు సత్యనారాయణ భవిష్యత్తు శేషజీవితం,ఆయురు ఆరోగ్యాలతో,అష్ట అయిశ్వరాలతో, కుటుంబంతో పిల్లలతో,సుఖసంతోషాలతో ఉండాలని కోరారు.ఈ పదవీవిరమణ వేడుకలో ఎఐటియుసినాయకులు,నరసింహారావు, దార భీమయ్య,సూర్యప్రకాష్,తదితరులు పాల్గొన్నారు.



# ఎస్బిఐ అవుట్సోర్సింగ్ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలి

**- ఏజెన్సీలను రద్దుచేసి ఎస్బిఐ నేరుగా వేతనాలు చెల్లించాలి**

**- సిఐటియు రాష్ట్ర కార్యదర్శి పాలడుగు భాస్కర్ జనరల్ సెక్రెటరీ మధు**

**చంద్రుగొండ ప్రభాతవార్త:** ఎస్బిఐ బ్యాంకులో అవుట్సోర్సింగ్ ఉద్యోగులుగా పని చేస్తున్న వారిని వెంటనే పర్మినెంట్ చేయాలని సిఐటియు రాష్ట్ర కార్యదర్శి పాలడుగు భాస్కర్ జనరల్ సెక్రెటరీ మధు డిమాండ్ చేశారు. శనివారం హైదరాబాదులోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఎస్బిఐ ఔట్సోర్సింగ్ ఉద్యోగుల రాష్ట్ర సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు రాష్ట్ర కార్యదర్శి పాలడుగు భాస్కర్ జనరల్ సెక్రెటరీ మధు పాల్గొని మాట్లాడారు... ఎస్బిఐలో, టెంపరరీ, క్యాజువల్, ఔట్సోర్సింగ్ రకరకాల పేర్లతో గత 25 సంవత్సరాలకుపైగా అనేకమంది ఉద్యోగులు పని చేస్తున్నారన్నారు. బ్యాంకులలో అనేక రకాల పనులను నిర్వహిస్తూ బ్యాంకుల నిర్వహణలో, బ్యాంకులు లాభాలు ఆర్జించడంలో కీలక పాత్ర పోషిస్తున్నారు. అతితక్కువ వేతనాలు ఇస్తున్న కూడా, ఏ రోజుకైనా పర్మినెంట్ కాకపోతామా అనే చిన్న ఆశతో పని చేస్తున్నారని. గతంలో ఎస్బిహెచ్, ఎస్బిఐలో అలాగే ఇతర అనేక బ్యాంకులలో కూడా క్యాజువల్, టెంపరరీ ఉద్యోగులను పర్మినెంట్ చేశారన్నారు. నేడు ఔట్సోర్సింగ్ ఉద్యోగులుగా పిలవబడుతున్న వారు కూడా గతంలో ఎస్బిహెచ్, ఎస్బిఐలలో టెంపరరీ, క్యాజువల్ ఎంప్లాయిస్ గా పని చేసిన వారేనని. ఓచర్ పేమెంట్, మేనేజర్ల ద్వారా వేతనాలు పొందిన వారే. వీరంతా ఏనాడో పర్మినెంట్ కావలసినవారు. ఇటీవల ఎస్బిఐ స్పాన్సరింగ్ బ్యాంక్ అయిన టి.జి.వి.బి, ఎ.పి.జి.వి.బి.లలో కూడా సుమారు 500 మందిని పర్మినెంట్ చేశారు. ప్రభుత్వ విధానాల పేరుతో ఎస్.బి.ఐ.లో కూడా ఇటీవల ఔట్సోర్సింగ్




ఏజెన్సీలను తీసుకొచ్చి ఉన్న హక్కులను కూడా తీసివేసే ప్రయత్నం చేస్తున్నారన్నారు. కాంట్రాక్ట్ లేబర్ చట్టం సెక్షన్25(వి), సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం వీరందరికీ పర్మినెంట్ ఉద్యోగులకు ఇచ్చే వేతనాలు (సమాన పనికి సమాన వేతనం) చెల్లించాలన్నారు. ఏ రకంగా చూసినా వీరంతా చట్ట ప్రకారం పర్మినెంట్కు అర్హులే. వీరందరినీ పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. డిమాండ్లు ఔట్సోర్సింగ్, క్యాజువల్, టెంపరరీ ఉద్యోగులందరినీ పర్మినెంట్ చేయాలి. ఏజెన్సీలను రద్దు చేసి ఎస్బిఐ నేరుగా వేతనాలు చెల్లించాలి, దీని వలన ప్రతి ఎంప్లాయి మీద రూ.3 వేల నుండి 5 వేల వరకు నెలకు ఎస్.బి.ఐ.కి ఆదా అవుతాయి, నెలకు రూ 26,000 వేల వేతనం చెల్లించాలి, ఎనిమిది గంటల పనిదినం అమలు చేయాలి, గ్రాట్యుటీ అమలు చేయాలి, ఎస్బిఐ చెల్లిస్తున్న వేతనాలు మొత్తం ఎంప్లాయిస్కి చెల్లించాలి, పి.ఎఫ్, ఈ.ఎస్.ఐ సక్రమంగా జమ చేయాలి, వేతనాలు చెల్లించని, పిఎఫ్, ఈఎస్ఐ జమ చేయని ఏజెన్సీలను బ్లాక్ లిస్టో పెట్టాలి, ఆర్బిఓ కేంద్రంగా బిల్లులు చెల్లించాలి, ఎంప్లాయీస్ కి చెల్లిస్తున్న వేతనాలు, పిఎఫ్, ఈఎస్ఐలను ఎస్బిఐ అధికారులు చెక్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు ఏపీజీవీబీ రవికాంత్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్బిఐ అవుట్సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు క్రాంతి కుమార్, రామారావు, బ్యాంకు సిబ్బంది, పాల్గొన్నారు.

# పిచ్చి కుక్క స్వైరవిహారం..

## 8 మంది పై దాడి, తీవ్ర గాయాలు

నేలకొండపల్లి, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త:

ఒ పిచ్చి కుక్క శనివారం సైర్వ విహారం చేసి 8 మందిని గాయపరిచింది. స్థానికుల కథనం ప్రకారం వివరాలు ఈ విధంగా ఉన్నాయి. ముజ్జుగూడెం గ్రామం లో శనివారం పిచ్చి కుక్క సైర్వ విహారం చేయటంతో ప్రజలు పరుగులు తీశారు. గ్రామంలో రహదారి వెంట ఉన్న బీ.వెంకటేశ్వర్లు (65), అక్బర్ (16), బుర్రయ్య (65), అక్షయకుమార్ (19), జాహిద్ (9). ఎస్.కె.రెహాన్(12), వీరయ్య (70) లపై దాడి చేసి విచక్షణారహితంగా ఖిగాయపరిచింది. రోడ్ల వెంట వెళ్లే వారి పై పిచ్చి కుక్క దాడి చేసేందుకు దూసుకొస్తుండటంతో ప్రజలు పరుగులు తీశారు. గ్రామస్తులు వెంటపడటంతో ఆచార్లగూడెం వైపు పరుగులు తీసింది. అదే సమయంలో ఆచార్లగూడెంకు చెందిన యాదయ్య (45) వాకింగ్ కు వస్తుండటంతో వెంటపడి తీవ్రంగా గాయపరిచింది. స్థానిక యువత పిచ్చి కుక్క వెంట పడి హతమార్చటంతో ప్రజలు ఊపిరిపీల్చుకున్నారు. బాధితులను స్థానిక ప్రభుత్వ హాస్పిటల్ లో చేర్పించి వైద్యం అందిస్తున్నారు. కాగా వీరయ్య అనే వ్యక్తి కి తీవ్ర గాయాలు కావటంతో ప్రథమ చికిత్స చేయించి ఖమ్మం ప్రభుత్వ హాస్పిటల్ కు తరలించారు. విషయం తెలుసుకున్న జిల్లా కలెక్టర్ అనుదీఫ్ దురిశెట్టి జిల్లా అధికారులను అప్రమతం చేశారు. వెంటనే జిల్లా వైద్యా ఆరోగ్య శాఖాధికారి డాక్టర్.రామారావు, జిల్లా ఆసుపత్రుల సమన్వ అధికారి డాక్టర్.కె.రాజశేఖర్, జిల్లా పంచాయతీ అధికారి రాంబాబు, డివిజనల్ పంచాయతీ అధికారి విజయలక్ష్మి లు బాధితులను పరామర్శించారు. బాధితులకు అందిస్తున్న వైద్య సేవలు గురించి అడిగి తెలుసుకున్నారు. అవసరమైన ఇంజక్షన్లు, మందులను సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు. అనంతరం, ముజ్జుగూడెం గ్రామాన్ని సందర్శించి వివరాలు సేకరించారు. కుక్కల నివారణకు తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. వీధి కుక్కలను



పట్టించి సుదూర ప్రాంతాలకు తరలించాలని ఆదేశించారు. అన్ని శాఖల అధికారులు అప్రమతంగా ఉండాలని ఆదేశించారు. పంచాయతీ సర్పంచ్ కు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి ఎంపీడీఓ యం.యర్రయ్య, వైద్యాధికారి డాక్టర్.మంగళ, ఆయా గ్రామ పంచాయతీ సర్పంచ్ లు శీలం వెంకటలక్ష్మి, కొలికపొంగు ఉప్పలమ్మ, బొడ్డు వసంత, గ్రామపంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.




## ఇందిరమ్మ రాజ్యంలో ఇండ్లు కూల్చేపిస్తున్న మంత్రులు.




తిరుమలాయపాలెం, ఫిబ్రవరి 28(ప్రభాత వార్త)

ఖమ్మం పట్టణంలో వెలుగుమట్ల ప్రాంతంలో భూదాన భూమిలో అనేకమంది నిర్వాసితులు గూడును ఏర్పాటు చేసుకొని నివాసం ఉంటున్న వాసులకు ఎలాంటి ముందస్తు హెచ్చరికలు,నోటీసులు ఇవ్వకుండా గత నెల 24వ తేదీన తెల్లవారుజామున బుల్డోజర్లు,జెసిపిలతో ప్రభుత్వం, పేదల ఇండ్లను కూల్చేయడాన్ని నిరసిస్తూ న్యూడెమోక్రసీ పార్టీ కార్యదర్శి గొర్రెపాటి రమేష్ ఆధ్వర్యంలో శనివారం ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఖమ్మంలో ఉన్న ముగ్గురు మంత్రులు భూదాన్ భూములపై కన్నేశారని ఎటువంటి నోటీసులు ఇవ్వకుండా పేదల ఇండ్లను కూల్చేశారని ఈ చర్యను న్యూ డెమోక్రసీ ఖండిస్తుందని అన్నారు. అధికార అహంకారంతో పోలీసులను అడ్డుపెట్టుకొని కనీసం ఇంట్లో వారి సామాన్లు తీసుకోవడానికి వెళ్లిన పేద ప్రజలను తోసేయడం దుర్మార్గమన్నారు. తక్షణమే పేద ప్రజలకు తక్షణ సహాయం కింద లక్ష రూపాయలు అందించి, ఇళ్లను కోల్పోయిన నిరుపేదలను గుర్తించి అదే స్థలంలో డబుల్ బెడ్ రూమ్ ఇల్లు కట్టించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పోలేపొంగు నాగయ్య,వీరాస్వామి, నగేష్, బింగి శ్రీను,సుధా, శ్రీరాములు, పాల్గొన్నారు.

## సొంత నిధులతో వాటర్ ప్లాంట్

నేలకొండపల్లి, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త :

గ్రామ ప్రజల దాహార్తిని తీర్చేందుకు సొంత నిధులతో వాటర్ ప్లాంట్ ను ఏర్పాటు చేస్తున్నట్లు అమ్మగూడెం గ్రామ పంచాయతీ సర్పంచ్ పొట్ట లక్ష్మి చంద్రశేఖర్ వెల్లడించారు. శనివారం అమ్మగూడెం గ్రామ పంచాయతీ నందు మాజీ సర్పంచ్ పొట్ట రామారావు జ్ఞాపకార్ధం రూ.5 లక్షలతో వెంకటేశ్వర గార్డెన్ ఎండీ పొట్ట చంద్రశేఖర్ తన అన్న పేరుతో సొంతంగా ఏర్పాటు చేసిన వాటర్ ప్లాంట్ ను గ్రామ సర్పంచ్ పొట్ట లక్ష్మి చంద్రశేఖర్ చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ పొట్ట లక్ష్మీ చంద్రశేఖర్ మాట్లాడుతూ ప్రజల దాహర్తి ని తీర్చేందుకు తమ కుటుంబం సొంత నిధులతో వాటర్ ప్లాంట్ ద్వారా మంచినీటి ని అందించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అమ్మగూడెం గ్రామ పంచాయతీ ఉప సర్పంచ్ వేణు,.వార్డు సభ్యులు భవాని, కళ్యాణి, కె.వెంకటేశ్వర్లు. నరసయ్య, చంద్రశేఖర్, అడపాల రవీందర్, రామారావు. నాగేశ్వరరావు, కె.సత్యం. వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్ధం పట్ల అప్రమతంగా ఉండాలి

నేలకొండపల్లి, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త:

గ్రామాలలో పారిశుద్ధం పట్ల అధికారులు అప్రమతంగా ఉండాలని జిల్లా పంచాయతీ అధికారి రాంబాబు వెల్లడించారు. శనివారం నేలకొండపల్లి మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులతో జూమ్ మీటింగ్ ను నిర్వహించారు. ఈ సందర్భంగా డిపిఓ రాంబాబు మాట్లాడుతూ పారిశుద్ధం పై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. సీజనల్ వ్యాధులు రాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పారు. ప్రభుత్వం నుంచి వచ్చిన నిధులలో మాజీ సర్పంచ్ లు చేసిన పనులకు సంబంధించిన బిల్లులను నిబంధనల మేరకు ఇవ్వాల్సిందేనని చెప్పారు. వ్యక్తిగత, ఇతరత్రా ఖికారణాలతో బిల్లులు ఇవ్వకుండా నిర్లక్ష్యం చేస్తే శాఖ పరమైన చర్యలు ఉంటాయని అన్నారు. ఇటీవల జరిగిన సర్పంచ్ ల శిక్షణ తరగతులలో వాటికి సంబంధించిన వివరాలను తెలియజేశామని అన్నారు. నిబంధనల మేరకు పెండింగ్ బిల్లులు ఇవ్వాలని ఆయా ఎంపీడీవో లకు ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. మార్చి నాటికి నూరు శాతం పన్నులు వసూలు చేయాలని కార్యదర్శులను ఆదేశించారు. వీధి కుక్కల పట్ల కార్యదర్శులు అప్రమతంగా ఉండాలన్నారు. వారంలో జిల్లా వ్యాప్తంగా వీధి కుక్కలను పట్టించి సూదూర ప్రాంతాల లో వదిలేయాలని సూచించారు. తాగునీటి ఇబ్బందులు రాకుండా ముందస్తుగా యాక్షన్ ప్లాన్ చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం డివిజనల్ పంచాయతీ అధికారి విజయలక్ష్మి, నేలకొండపల్లి ఎంపీడీఓ. యం.యర్రయ్య పాల్గొన్నారు.

## బోడ తండా లో ఘనంగా సామూహిక అక్షరాభ్యాసం.

తిరుమలాయపాలెం, ఫిబ్రవరి 28(ప్రభాత వార్త)

మహ్మదాపురం గ్రామపంచాయతీ అంగన్వాడి కేంద్రంలో శనివారం సామూహిక సీమంతాలు, అక్షరాభ్యాసాలు నిర్వహించారు. గ్రామ సర్పంచ్ బోడ మంజు రవి, సీడీపీవో కవిత , అక్షరాభ్యాసాలు, గర్భిణీలకు ఒడి నింపి స్వీట్లు, పులిహోర పంపిణీ చేశారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారులు, గర్భిణులు, బాలింతలకు అందించే పౌష్టికాహారాన్ని తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ లక్ష్మి, ప్రాథమిక పాఠశాల హెచ్ఎం భారతి, గ్రామ పంచాయితీ కార్యదర్శి ప్రేమ్ నాయక్, శ్రీలక్ష్మి ఏఎన్ఎం రేఖ, ఇందిరా ఏ డబ్ల్యు టి శ్వేత, సారిక, జయమ్మ, ఆశ,పూలమ్మ, అంగన్వాడి టీచర్లు, గర్భిణీ స్త్రీలు పాల్గొన్నారు.

## సైనిక్ స్కూల్ ఫలితాల్లో ఆజాద్ద్ ప్రభంజనం.

కూసుమంచి, ఫిబ్రవరి 28 (ప్రభాతవార్త ) :



ఆల్ ఇండియా సైనిక్ స్కూల్ ఫలితాల్లో కూసుమంచి కేంద్రంలో నిర్వహించబడుతున్న ఆజాద్ కోచింగ్ సెంటర్ విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబర్చినట్లు కోచింగ్ సెంటర్ మేనేజింగ్ డైరెక్టర్ అండ్ అకడమిక్ డీన్ అజహారుద్దీన్ మహ్మద్ తెలిపారు. శుక్రవారం రాత్రి విడుదలైన ఫలితాలలో తమ కోచింగ్ సెంటర్ నందు కోచింగ్ పొందిన 50మంది విద్యార్థులలో 45మంది అర్హత సాధించారని తెలిపారు. గత సంవత్సరం రాష్ట్రస్థాయిలో మూడవర్యాంక్ సాధించి ప్రభంజనం సృష్టించిన ఆజాద్ విద్యార్థులు ఆ ఆనందం మరువకముందే మళ్లీ తామేంటో నిరూపించి అత్యధికమంది క్వాలిఫై కావడం ఎంతో సంతోషంగా ఉందని ఆయన తెలిపారు. మిన్నంటిన సంబరాలు..తమ కోచింగ్ సెంటర్ నందు శిక్షణ పొందిన విద్యార్థులు 45మంది అర్హత సాధించడంతో పాఠశాల ఆవరణంలో మిఠాయిలు పంచుకుని, పటాకులు కాల్చి తల్లిదండ్రులు, కోచింగ్ సెంటర్ యాజమాన్యం, ఉపాధ్యాయినీ,ఉపాధ్యాయులు సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా డీన్ అజహారుద్దీన్ మాట్లాడుతూ గత సంవత్సర ఫలితాల్లో కూడా అద్భుతమైన ప్రదర్శనతో నవోదయ 30 సీట్లు, ఏకలవ్య 14 సీట్లు, రాష్ట్రస్థాయిలో స్టేట్ సైనిక్ మూడో ర్యాంకు, వందలోపు 14 ర్యాంకులు బ్యాక్ లాగ్ వేకెన్సీ లో 36 సీట్లు సాధించిన ఏకైక సంస్థగా జిల్లాలో ఆజాద్ కోచింగ్ సెంటర్ మాత్రమేనని ఆయన పునరుద్ఘాటించారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ జానిమియా మాట్లాడుతూ గత సంవత్సరం ఫలితాలతో పోలిస్తే, రానున్న ఫలితాలలో ఈ సంవత్సరం ఇంకా మెరుగైన విజయం సాధిస్తామనే విశ్వాసం వ్యక్తపరిచారు. అందుకు నిదర్శనమే ఈ ఫలితాలు అన్నారు. అంతేకాదు మమ్మల్ని నమ్మి మమ్మల్ని ఈ స్థాయికి తీసుకొచ్చిన విద్యార్థి తల్లిదండ్రుల రుణం ఏమిచ్చినా తీర్చుకోలేమని తెలిపారు. ఈ గెలుపునకు కారణమైన విద్యార్థులకు, శ్రమించిన ఉపాధ్యాయ బృందానికి, సహకరించిన తల్లిదండ్రులకు ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలియజేశారు. అనంతరం పాఠశాలలో ఉపాధ్యాయులకు సన్మానం చేసి, బాణాసంచా కాల్చారు. ఈ కార్యక్రమంలో డీన్ అజహారుద్దీన్ మహమ్మద్, డైరెక్టర్లు ఆజాద్, సబిహా, సయ్యద్ మియా, తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## భారత రాజ్యాంగం పట్ల అవగాహన అవసరం

కూసుమంచి, ఫిబ్రవరి 28 (ప్రభాతవార్త) :

జక్కేపల్లి ఎస్సీ కాలలో శనివారం భారత రాజ్యాంగం పట్ల అవగాహన కార్యక్రమం సర్పంచ్ తంగెళ్ల లక్ష్మయ్య, ఆర్ఐ రాము, ఏఎస్ఐల వారి ఆధ్వర్యంలో నిర్వహించారు. భారత రాజ్యాంగం కల్పించిన హక్కులు, విధులు, చట్టాల పట్ల పూర్తి అవగాహన కల్పించారు. దళిత బహుజనులు రాజ్యాంగ ఫలితాలను సమృద్ధిగా ఉపయోగించుకోవాలని, వాటి అమలు తీరు పట్ల చైతన్యంగా ఉండాలని సర్పంచ్ తెలిపారు. అంధవిశ్వాసాలను వదిలి, అక్షరజ్ఞానం సాధించి అన్ని రంగాల్లో రాణించాలని పిలుపునిచ్చారు.

## రేపటి నుంచి పాలేరు స్థాయి క్రికెట్ పోటీలు



ఖమ్మం రూరల్ ప్రభాత వార్త :

ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని కరుణగిరిలో నేటి నుంచి పాలేరు నియోజకవర్గ స్థాయి క్రికెట్ పోటీలు ప్రారంభం కానున్నాయి. కరుణగిరి యూత్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న ఈ టోర్నీ వాల్‌పోస్టర్‌ను మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి క్యాంప్ కార్యాలయ ఇన్‌ఛార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి శనివారం ఆవిష్కరించారు. 8 ఓవర్ల ఫార్మాట్‌లో సాగే ఈ పోటీల్లో విజేతలకు ప్రథమ బహుమతిగా ..25,000, ద్వితీయ ..15,000, తృతీయ ..10,000 నగదు అందజేయనున్నారు. ఆసక్తి గల జట్లు ..799 ఎంట్రీ ఫీజుతో పేర్లు నమోదు చేసుకోవాలని నిర్వాహకులు కోరారు. వివరాలకు 99121 89317 నంబర్‌ను సంప్రదించవచ్చు. ఈ కార్యక్రమంలో ఏనుగు మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా టైలర్స్ డే వేడుకలు

నేలకొండపల్లి, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త

: టైలర్స్ డే ను పురస్కరించుకొని శనివారం నేలకొండపల్లి నందు నవభారత్ టైలరింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం మండలాధ్యక్షుడు వెగ్గళం విశ్వానాథం మాట్లాడుతూ రెడీమేడ్ వస్త్రాల రంగంతో గ్రామీణ ప్రాంతాలలో ఉన్న టైలర్స్ వృత్తి పూర్తిగా దెబ్బతిందని పేర్కొన్నారు. టైలర్స్ కు ప్రత్యేక రాయితీలు అందించాలని డిమాండ్ చేశారు. ఇందిరమ్మ ఇళ్ల ను మంజూరు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం ప్రతినిధులు మహేశ్వర అప్పారావు. తుమ్మా వెంకట్రావ్, యాకోబ్, వాసు, హరి, విశ్వేషరరావు. సుబ్బారావు, సత్యానారాయణ, ఎల్లేష్, గౌస్, శ్రీను, రమేష్, భాసిం, రఫీ, జనార్ధన్, మల్సూర్ తదితరులు పాల్గొన్నారు.

# వెలుగుమట్ల బాధితులకు న్యాయం చేయాలి!

**కూల్చిన చోటే ఇళ్లు నిర్మించి ఇవ్వాలి**

**సిపిఎం పొలిట్ బ్యూరో సభ్యులు బీవీ రాఘవులు**

**ఖమ్మం టౌన్,ప్రభాతవార్త:** వెలుగు మట్ల భూ బాధితులకు వెంటనే న్యాయం చేయాలని కూల్చిన చోటే ప్రభుత్వం బాధితులకు ఇళ్ళు నిర్మించి ఇవ్వాలని బివి రాఘవులు డిమాండ్ చేశారు. ప్రభుత్వం పేదల ఇళ్లను కూల్చిన వెలుగుమట్ల ప్రాంతాన్ని ఆయన సందర్శించి బాధితులను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 10 సంవత్సరాలకు పైగా వెలుగుమట్లలో ఇళ్లను నిర్మించుకొని 650 మంది పైగా పేద కుటుంబాలు నివసిస్తున్నారని, వారిని 2000 మంది పైగా



పోలీసులు మోహరించి ఖాళీ చేయడం దుర్మార్గమని విమర్శించారు. యుద్ధ వాతావరణ న్ని సృష్టించి కోట్ల రూపాయల ఆస్తిని నష్టం చేసి,ఇంతటి విధ్వంసాన్ని ఏ ప్రభుత్వం చేయలేదని తీవ్రంగా ఖండించారు. ఈ చర్య వెనక ఎవరి ప్రయోజనాలు ఉన్నాయో ప్రభుత్వం జిల్లాలోని ముగ్గురు మంత్రులు తెలియజేయాల్సిన అవసరం ఉందనితెలిపారు. ఈ ప్రాంతంలో భూదాన్ 62 ఎకరాలు ఉందని అనేక సందర్భాల్లో అధికారులు, మీడియా సంస్థలు, ప్రకటిస్తూ వచ్చాయని ప్రస్తుత సమస్య 31ఎకరాలలోనిది అని, మిగతా 31 ఎకరాల భూమి సంగతి ఏమిటని ఆయన ప్రశ్నించారు? కేవలం ఆసరా లేని పేదల పైన ప్రభుత్వం ప్రతాపం చూపుతూ, రియల్ ఎస్టేట్, వ్యాపారులకు, సంస్థలకు, ప్రయోజనం చేసేలా వ్యవహరించడం దారుణమని ఆయన విమర్శించారు. వారం రోజుల్లో బాధితుల సమస్యను సక్రమంగా పరిష్కరించకపోతే పెద్ద ఎత్తున పోరాటం చేస్తామని హెచ్చరించారు. సమస్యను ముఖ్యమంత్రి దృష్టికి కూడా తీసుకెళ్తామని, అప్పుడు కూడా పరిష్కారం కాకపోతే ఇండియా బ్లాక్ పార్టీ ల దృష్టికి కూడా తీసుకువెళ్లి జాతీయ స్థాయిలో చర్చ చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పి. సుదర్శన్ రావు జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు నాయకులు వై. విక్రమ్ బండి రమేష్ , బుగ్గవీటి సరళ మాచర్ల భారతి,ఎర్ర శ్రీనివాసరావు మెరుగు సత్యనారాయణ, బొంతు రాంబాబు కళ్యాణ వెంకటేశ్వరరావు, బండి పద్మ, పొన్నం వెంకటేశ్వర్లు బందారు రమేష్ దొంగల తిరుపతిరావు తదితరులు పాల్గొన్నారు.

### పేదల ఇల్లు కూల్చడం అన్యాయం...!! అరుణోదయ సాంస్కృతిక అధ్యక్షురాలు విమలక్క

వెలుగుమట్ల భూదాన భూముల్లో పేదల ఇండ్ల ను కూల్చడం దుర్మార్గమైన చర్య అని అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య విమలక్క అన్నారు. శనివారం సాయంత్రం భూదాన భూముల్లో కూలగొట్టిన ప్రాంతాన్ని పరిశీలించి అనంతరం అక్కడే ఉన్న బాధితులతో మాట్లాడారు. అక్కడ ఉన్న పేదలు విమలక్కను చూసి కంటతడి పెట్టుకుని, వారి గోడు వెళ్ళబోసుకున్నారు. ఎన్నో ఏళ్లుగా ఇక్కడ తాత్కాలిక నివాసం ఏర్పాటు చేసుకుని ఉంటున్నామని, రెక్కాడితే కానీ డొక్కాడని మేమంతా అప్పో సప్పో చేసుకొని ఇల్లు కట్టుకున్నామన్నారు. ఇప్పుడు ఇళ్లను కూలిస్తే మాకు దిక్కు ఎవరని బోరున విలపిస్తూ తెలిపారు. భాదితులతో మాట్లాడి సంఘటన పూర్వపరాలు తెలుసుకున్నారు. ఆమె మాట్లాడుతూ... పేదలపై ప్రభుత్వం ఇలా చేయడం సరికాదన్నారు. భూదాన్ భూముల్లో పేదల ఇల్లు కట్టుకుంటే వారికి పట్టాలు ఇవ్వాల్సిన ప్రభుత్వం దగ్గరుండి కూల్చడం ఎంతవరకు సబబు అన్నారు. పాలకులు ఎవరైనా



పేదలకు ఒరిగేది ఏమీ లేదని, పేదల పట్ల పాలకులకు చిన్నచూపు ఉంటూ వస్తుందన్నారు. అక్కడే ఇల్లు కట్టించేంతవరకు అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య తరపున మేమంతా అండగా ఉంటామని ఆమె హామీ ఇచ్చారు. పేదల ఇళ్ళ స్థలాల కోసం ఎంతటి పోరాటానికైనా సిద్ధమేనని, ఆమె పేదలకు భరోసానిచ్చారు. అనంతరం అంబేద్కర్ భవన్లో ఉన్న బాధితులను పరామర్శించి కన్నీళ్లు పెట్టుకుంటున్న మహిళలను ఓదార్చి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఆమె వెంట స్వర్ణ భాస్కర్, ప్రముఖ అడ్వకేట్ మేకల సుగుణ రావు, అరుణోదయ మల్సూర్, కొమ్ము రమేష్ తదితరులు పాల్గొన్నారు

# శ్రీరామనవమికి పక్కా ప్రణాళికతో ఏర్పాట్లు పూర్తి చేయాలి

### జిల్లా కలెక్టర్ అంకిత్ సూచనలు

**కొత్తగూడెం, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త:**

వచ్చేనెల 27, 28 తేదీలలో జరగనున్న శ్రీరామనవమి కళ్యాణ మహోత్సవం, మహ పట్టాభిషేక ఉత్సవాలకు సంబంధించి అన్ని శాఖల అధికారులు ముందస్తుగా అప్రమత్తమై, పక్కా ప్రణాళికతో ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అంకిత్ ఆదేశించారు. భక్తులకు అవసరమైన అన్ని సౌకర్యాలను సిద్ధం చేయాలని శనివారం సంబంధిత అధికారులతో నిర్వహించిన టెలి కాన్ఫరెన్స్ సమీక్షా సమావేశంలో ఆయన దిశానిర్దేశం చేశారు. రేపు రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి భద్రాచలంలో పర్యటించి ఏర్పాట్లపై సమీక్షించనున్న నేపథ్యంలో, క్షేత్రస్థాయిలో చేపట్టాల్సిన పనులపై భద్రాచలం సబ్ కలెక్టర్ మృనాల్ శ్రేష్టకు పలు సూచనలు చేశారు. ముఖ్యంగా భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని ఆలయ పరిసరాలు, క్యూలైన్లు మరియు కళ్యాణ వేదిక



వద్ద పారిశుద్ధ్య నిర్వహణకు పకడ్బందీ ప్రణాళికను సిద్ధం చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. భక్తుల దాహార్తిని తీర్చేందుకు తాగునీటి కుళాయిలు, వాటర్ ప్యాకెట్ల సేకరణ వంటి పనులను ముందస్తుగానే పూర్తి చేయాలని, ఆలయ ఈవో దామోదర్ రావు పర్యవేక్షణలో విద్యుదీకరణ, ఆలయ సుందరీ కరణ పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు. భక్తుల ఆరోగ్య భద్రత కోసం వైద్య ఆరోగ్య శాఖ క్యూలైన్ల వద్ద వైద్య శిబిరాలను, అవసరమైన మందులు మరియు సిబ్బందిని సిద్ధం చేసుకోవాలని, ఏరియా ఆసుపత్రిలో అత్యవసర విభాగాలను అందుబాటులో ఉంచాలని సూచించారు. అగ్నిమాపక శాఖ వారు అవసరమైన ఫైర్ సేఫ్టీ పరికరాలతో సిద్ధంగా ఉండాలని, పోలీస్ మరియు ట్రాఫిక్ విభాగాలు సమన్వయం చేసుకొని వాహనాల పార్కింగ్ కోసం ప్రత్యేక సెక్టార్లను ఇప్పుడే ఖరారు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. భక్తుల వసతి కోసం ఆన్లైన్ బుకింగ్, టికెట్ విక్రయాల ప్రక్రియను నిశితంగా పర్యవేక్షించాలని, ఉత్సవ విధుల్లో పాల్గొనే సిబ్బందికి ప్రత్యేక గుర్తింపు కార్డులు జారీ చేయాలని తెలిపారు. ఏర్పాట్లలో ఏవైనా సమస్యలు ఉంటే వెంటనే తన దృష్టికి తీసుకురావాలని, ఎక్కడా ఎటువంటి లోటుపాట్లకు తావు లేకుండా భక్తులకు భక్తి పరిపూర్ణమైన అనుభూతిని అందించేలా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.

# సింగరేణిలో క్రీడలకు అత్యంత ప్రాధాన్యత : జీఎం కిరణ్ కుమార్

### ఘనంగా కార్పొరేట్ 19 వ వార్షిక క్రీడా, సాంస్కృతిక వార్షికోత్సవం

**కొత్తగూడెం, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త:**



సింగరేణి కార్పోరేట్ ఏరియా ఆధ్వర్యంలో 202526 సంవత్సరంలో నిర్వహించినటువంటి వర్క్ పీపుల్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ అసోసియేషన్ 19 వ క్రీడా వార్షికోత్సవం ను ఘనంగా కొత్తగూడెం సిఈఆర్ క్లబ్ లో శుక్రవారం రాత్రి నిర్వహించారు. ఈ కార్యక్రమములో 202526 సంవత్సరములో గేమ్స్, సాంస్కృతిక పోటీలలో గెలుపొందిన వారికి బహుమతి ప్రధానోత్సవం చేశారు. ఈ కార్యక్రమానికి జీఎం(పర్స నల్) వెల్ఫేర్ !! సిఎస్ఆర్, డబల్యూపిఎస్ అండ్ జిఏ కార్పొరేట్ ప్రెసిడెంట్ జి.వి.కిరణ్ కుమార్ ముఖ్య అతిధిగా హాజరై ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... సింగరేణి యాజమాన్యం క్రీడాకారులను ప్రోత్స హించడానికి ప్రత్యేక బడ్జెట్ ను కేటాయించి, క్రీడాకారుల కోసం సుశిక్షి తులైన కోచ్ లతో కోచింగ్ క్యాంప్ లను నిర్వహిస్తూ క్రీడలను ఎంతగానో ప్రోత్స హిస్తుందని, ఇందులో మంచి క్రీడా ప్రతిభతో స్నేహభావంతో క్రీడలలో రాణించాలని క్రీడలు అనేవి శారీరక దృఢత్వానికి, ఆరోగ్యానికి ఎంతగానో ఉపయోగపడతాయని తెలిపారు. ఉద్యోగులు తమ తమ పనులను నిర్వహిస్తూనే క్రీడలలో ఆసక్తి చూపడం చాలా సంతోషకరమైన విషయమని అన్నారు. తదుపరి వివిధ క్రీడల్లో గెలుపొందిన ఉద్యోగులకు అభినందనలు తెలిపి, బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో డిజిఎం(పర్స నల్) కేసా నారాయణ రావు , డిజిఎం (పర్స నల్) బి.శివ కేశవ రావు, గుర్తింపు సంఘం( ఏఐటియుసి) బ్రాంచ్ సెక్రటరీ ఎస్.వి.రమణ మూర్తి, ప్రాతినిధ్య సంఘం( ఐఎన్టియుసి ) కార్పొరేట్ వైస్ ప్రెసిడెంట్ ఎస్.పితాంబర రావు, సిఎంఒఏఐ కార్పొరేట్ వైస్ ప్రెసిడెంట్ కేశవ రావు , డివై.పిఎం!! కార్పొరేట్ ఏరియా హానరరి సెక్రటరీ కే.సునీల్ కుమార్,సీనియర్ పిఓ ఎం.శ్రీనివాస్, కమ్యూనికేషన్ ఆఫీసర్ ఎన్.సుజ్ఞాన్, స్పోర్ట్స్ సూపర్వైజర్ ఎంసి.పోస్నెట్, కార్పొరేట్ ఏరియా స్పోర్ట్స్ కోఆర్డినేటర్ పి.నితిన్ కుమార్ పాల్గొన్నారు.

# శేష జీవితాన్ని కుటుంబ సభ్యులతో సంతోషంగా గడపాలి : ఎస్పీ

### పదవీ విరమణ పొందిన ఎస్సై ఎస్పికి సన్మానం...

**కొత్తగూడెం క్రైమ్, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో పోలీస్ శాఖలో విధులు నిర్వర్తిస్తూ శనివారంతో పదవీ విరమణ పొందిన సూర్యనారాయణ ని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఎస్పీ కార్యాలయంలో ఘనంగా సత్కరించారు. స్పెషల్ బ్రాంచ్ నందు ఎస్సైగా పనిచేస్తూ పదవీ విరమణ పొందారు. 37 సంవత్సరాల పాటు పోలీస్ శాఖలో



సేవలందించిన సూర్యనారాయణ సేవలు ప్రశంసనీయం అని అన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... పోలీస్ శాఖలో విధులు నిర్వర్తించి పదవీ విరమణ పొందిన అధికారులు, సిబ్బంది తమ శేష జీవితాన్ని కుటుంబ సభ్యులతో కలిసి ఆనందంగా గడపాలని అన్నారు. గత 37 సంవత్సరాలుగా ప్రజలకు సేవలు అందిస్తూ తాము సాధించిన అనుభవాన్ని పదవీ విరమణ పొందిన సూర్యనారాయణ ఎస్సైకి వివరించి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిసిఆర్బి డీఎస్పీ మల్లయ్య స్వామి, ఏఓ మంజ్యా నాయక్, వెల్ఫేర్ ఆర్ఐ కృష్ణారావు, ఎస్బి ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, అడ్మిన్ ఆర్ఐ లాల్ బాబు, పోలీస్ ఆఫీసర్స్ అసోసియేషన్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.